తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

గుంటూరు

22-9-2023 శుక్రవారం సంపుటి : 29
సంచిక : 233, పేజీలు : 12 వెల : 6.50

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA,TADEPALLIGUDEM,SRIKAKULAM




# మహిళకు పట్టం

# 'పెద్దలు' ఓకే

## చరిత్రాత్మక 33% మహిళా రిజర్వేషన్ బిల్లుకు కొత్త పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం



రాజ్యసభలో బిల్లుకు అనుకూలం-215; వ్యతిరేకం - 0

మూడు దశాబ్దాలుగా సాగిన నిరీక్షణకు తెర

'నారీశక్తి వందన్ అధినియమ్' పేరుతో చట్టరూపం దాల్చనున్న బిల్లు

బిల్లుకు మద్దతు ఇచ్చిన సభ్యులందరికి ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. చరిత్రాత్మకంగా నిలిచిన ఈ బిల్లు ఇపుడు చట్టరూపంలోకి వస్తోంది. 'నారీశక్తి వందన్ అధినియమ్' పేరుతో కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్ ఈ బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశ పెట్టగా సుదీర్ఘంగాచర్చించారు. అనంతరం ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్‌ప్రక్రియ నిర్వహించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ బిల్లుకు అనుకూలంగా 215 మంది ఓటువేసారు. ≫2

# మొదటి రోజునే

# దద్దరిల్లిన అసెంబ్లీ

● సభా సంప్రదాయాలు విస్మరిస్తే తీవ్ర చర్యలంటూ స్పీకర్ హెచ్చరిక ● తొడగొట్టి, మీసం తిప్పిన బాలకృష్ణకు ఫస్ట్ వార్నింగ్ ఇచ్చిన స్పీకర్ ● సమావేశాలు ముగిసేదాకా కోటంరెడ్డి, పయ్యావుల, అనగాని సస్పెన్షన్ ● మరో 13 మంది టిడిపి సభ్యులు, వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి రోజంతా సస్పెన్షన్ ● నేటికి సమావేశాలు వాయిదా



టిడిపి, వైఎస్సార్సీ రెబల్ ఎంఎల్ఏను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటిస్తున్న స్పీకరు తమ్మినేని

**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు గురువారం ఆరంభం నుంచే తీవ్ర ఉద్రిక్తత నడుమ ఆరంభమయ్యాయి. సభలో మీసాలు తిప్పడాలు,తొడలు కొట్టడాలు,రా చూసుకుందామంటూ సవాళ్లు చోటు చేసుకు న్నాయి. గత కొన్ని సమావేశాల్లో అనురిస్తున్న రోటిన్ విధానం,శాసనసభా స్పీకరును అవమానిం చడం అనే వ్యూహాన్ని అమలు పరిచి,ఒక రోజు సస్పెన్షన్‌కు గురయ్యారు.వారిఆందోళనలో పాల్గొన్న అధికార పార్టీ రెబల్ అభ్యర్థులు జతకలిసారు.సభ ప్రారంభంలోనే చంద్రబాబుపై స్కిల్‌స్కామ్ వ్యవహా రంలో అక్రమ అరెస్ట్‌పై వాయిదా తీర్మానాన్ని కోరారు టిడిపి శాసనసభ్యులు.అందుకు స్పీకరు తమ్మినేని సీతారామ్ అంగీకరించలేదు.దీంతో టిడిపి సభ్యులు లేచి నినాదాలు చేస్తుండటంతో శాసన సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ ఈ విషయంలో టిడిపి సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరంలేదని. కచ్చితంగా చంద్రబాబు వ్యవహా రాలపై సభలో చర్చ ఉంటుందన్నారు. అయిన ప్పటికి అధికార పార్టీ రెబల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పీకరు పోడియం వద్దకు దూసుకుని వెళ్లారు.వాయిదా తీర్మానంపై చర్చ జరగాలంటూ స్పీకరుపై కాగితాలు చింపివేసారు.స్పీకర్ టేబుల్‌పై ఉన్న మైక్, ఇతర వస్తువులన్నింటిని ధ్వంసం చేసారు.స్పీకరు మౌనంగానే ఆయన చేష్టలు గమ నించారు. టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్‌లు సభాస్థానంపైకి చేరి స్పీకరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసారు.ఇది సరైన చర్చ కాదని,చంద్రబాబు బాగోతంపై చర్చపెడాతామంటే



స్పీకరు పోడియం వద్ద గందరగోళం సృష్టిస్తున్న టిడిపి ఎంఎల్ఎలు

గొడవ ఏంటని మరోసారి మంత్రి బుగ్గన వ్యాఖ్యా నించారు.మంత్రి జోగిరమేష్ లేచి కోటంరెడ్డిపై తీవ్ర పదజాలంతో విరుచుకుని పడ్డారు.
తల్లిపాలు తాగి రొమ్ములు గుద్దే నీచుడు కొటంరెడ్డి అని వ్యాఖ్యానించారు.సభలో స్పీకరు పట్ల గౌరవ భావం లేకుండా టిడిపి వ్యవహరిస్తోందన్నారు. ఆయన బిసి కావడం వలనే ఇలా వ్యవహరి స్తోంద న్నారు. టిడిపి నాయకుడు నేరం చేసాడు,చర్చ జరిగితే ఆయన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడు తుందన్నారు.నిజాలు ప్రజలకు తెలుస్తాయి,అందుకే సభను టిడిపి అడ్డుకుంటుందన్నారు.
జరుగుతున్న తంతుపట్ల స్పీకరు తీవ్ర ≫2

## రాజమండ్రి సెంట్రల్ జైలులో

# రిమాండ్ ఖైదీ మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెం బరు 21, ప్రభాతవార్త:** రాజమండ్రి రూరల్ మండలంలోని ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ (19) దోపిడీ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఇటీవల టైఫాయిడ్, రక్తపు వాంతులు కావడంతో చికిత్స పొందుతూ డెంగ్యూ రావడంతో తీవ్ర అస్వస్థతకు గుర య్యాడు. దీంతో అతడిని ఈనెల 19వతేదీ అర్ధరాత్రి కాకినాడ జిజిహెచ్‌కు చేర్చారు. ఈ మేరకు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ విషయం జైళ్ల శాఖ డిఐజి రవి కిరణ్ మాట్లాడుతూ ప్లేట్లెట్స్ పడిపోవడంతో 7వతేదీన రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తర లించామని అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కాకినాడకు తరలించగా మృతి చెందాడని చెప్పారు. జైలులో దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



అసెంబ్లీకి ప్రదర్శనగా వస్తున్న టిడిపి ఎంఎల్ఎలు

## అసెంబ్లీలో చలనచిత్ర పరిశ్రమను

# కించపరిచారు..

### మీసం తిప్పలేదు, తొడకొట్టలేదు: బాలకృష్ణ

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో తెలుగు సినిమా కళాకారులను వైఎ స్సార్సీ శాసనసభ్యులు ఘోరంగా అవమానించా రని హిందుపురం ఎమ్మెల్యే చలనచిత్ర కథానా యకుడు నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. చలనచిత్ర రంగంనుంచే తన తండ్రి తారక రామా రావు అసెంబ్లీకి వెళ్లి ఎందరికో రాజకీయ భిక్ష పెట్టారని ఆయన గుర్తు చేసారన్నారు.అటువంటి మహానటుని,రాజకీయవేత్త కుమారుడినైన తనకు జరిగిన ఈఅవమానం తనకే కాదని,మొత్తం తెలుగు పరిశ్రమని అధికార పార్టీ నేతలు కించపరిచారని ఆరోపించారు. శాసన ≫2

## ● చంద్రబాబుపై ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసు


# హైకోర్టు విచారణ 26కు వాయిదా



**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ ఈ నెల 26కు వాయిదా పడింది. రాజధాని నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్ రింగ్ రోడ్డు,ఆ దారిని అనుసంధానించే రహదారులు అలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి 2022 ఎప్రిల్ 27న ఫిర్యాదు చేసారు. ఆ ఫిర్యాదు ఆధారంగా అదే ఏడాది మే 9న సిఐడి పలువురిపై కేసు నమోదు చేసింది.
చంద్రబాబును ఈ కేసులో మొదటి నిందితుడిగా సిఐడి పేర్కొంది.ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో చంద్రబాబు హైకోర్టుల పిటిషన్ వేసారు. ఈ కేసులోని ఇతర నిందితులకు బెయిల్ వచ్చిందని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు.ఈ కేసులో చంద్రబాబు కీలక నిందితుడైనందున ఆయనకు బెయిల్ మంజూరు చేయడం వలన కేసు విచారణకు ఇబ్బందులు కలిగిస్తారని ప్రభుత్వ తరపు న్యాయవాదులు తమ వాదనలు విన్పించారు.ఇరువురి వాదనలు విన్న న్యాయస్దానం తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

**సిఐడి కస్టడీపై తీర్పు నేటికి వాయిదా**

స్కిల్ స్కామ్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును తమ కస్టడీకి అయిదు రోజుల పాటు అప్పగించాలంటూ సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టులో గురువారం తీర్పు వెలువడలేదు. ఈ తీర్పును శుక్రవారం ఉదయం 10:30గంటలకు వెలవరించాలని నిర్ణయించుకున్నట్లు విజయవాడ ఎసిబి కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు.
ఈ కేసులో వాదనలు బుధవారం ముగిసాయి.చంద్రబాబు తరపు న్యాయ వాదులు సిద్ధార్ధ లూథ్రా,సిద్ధార్ధ అగర్వాల్‌లు వాదనలు విన్పించారు.ఆయనను ఏ కారణాలతో కస్టడీకి అనుమతించకూడదో న్యాయస్థానంలో వివరించారు.కేసు పరిధిలో ఇంకా పలు అంశాలు తెలియాలని అందు వలన ఆయనను తమ కస్టడీకి అప్పగించాలని సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి న్యాయస్థానం దృష్టికి తీసుకుని వచ్చారు.
చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టులో ఉన్న దృష్ట్యా తీర్పును ఈ రోజు కాకుండా రేపు వెలువరిస్తామని తెలిపారు.శుక్రవారం హైకోర్టులో క్వాష్ పిటిషన్ లిస్ట్ అయితే తీర్పు వాయిదా వేస్తానని న్యాయమూర్తి స్పష్టం చేసారు.లిస్ట్ గాని పక్షంలో శుక్రవారం తీర్పు వెలువరిస్తామని వెల్లడించారు. ఇన్నర్‌రింగ్ అవినీతి వ్యవహారంలో కస్టడీని కోరుతూ ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్ వేసినట్లు సమాచారం.



## ల్యాండర్, రోవర్‌లపై ఉత్కంఠ

# అందరిదృష్టి చంద్రయాన్-3పైనే

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు 21 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ప్రపంచ రికార్డు సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలు జాబిల్లి దక్షిణ ధ్రువంపై నిద్రాణ స్థితిలో ఉన్న విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను మేల్కొలపడానికి కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. శుక్రవారం ఈ రెండు పరికరాలు మరోసారి రీఛార్జ్ అయి చంద్రునిపై పరిశోధనలు ప్రారంభిస్తే ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తల నూతన పరిశోధనలకు సరికొత్త ఆయుధం దక్కనుంది.
గత నెల 23న చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగిన భారత మూడవ చంద్రయాన్ అనుకున్న విధంగా లక్ష్యాన్ని సాధించింది. సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో పాటు 14 రోజుల పరిశోధనలో చంద్రునిపై ఉన్న కీలక రహస్యాలను ఇస్రో శాస్త్రవేత్తలకు చేరవేసింది. అక్కడ ఆక్సిజన్, హీలియం వంటి వాటిని గుర్తించింది. పరిశోధనలలో చంద్రయాన్-3 ఎంతో ప్రజ్ఞ ప్రదర్శించింది. అయితే శాస్త్ర వేత్తలు మరింత పరిశోధన కోసం చంద్రునిపై మళ్లీ సూర్యోదయం వస్తే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు పనిచేసే విధంగా కొంత సాంకేతిక పరికరాలను అమ ≫2

## ఓటర్ నమోదుకు

# ఆధార్ ఐచ్ఛికమే

### స్పష్టం చేసిన ఇసి, సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్ సమర్పించిన కేంద్ర ఎన్నికల సంఘం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 21:** ఓటరు నమోదు కార్యక్రమానికి ఆధార్ కార్డు తప్పనిసరికాదని, ఇది ఐచ్ఛికమని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు ఫారమ్ 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని సర్వో న్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుకు తెలిపింది. ఓ రిట్ పిటీషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టుకు అండర్ టేకింగ్‌ను సమర్పించింది. ఇప్పటికే 66 కోట్లకు పైగా ఆధార్‌కార్డులను ఓటర్ కార్డులతో జత చేసినట్లు తెలిపింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రోరల్స్ సవరణ రూల్స్ 2022 కింద ఆధార్ తప్పనిసరి కాదని పేర్కొంది. ఎన్నికల గుర్తింపుకార్డుతో ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసేందుకు వీలుగా



కేంద్రం గత ఏడాది జూన్‌లో ఓటర్ల నమోదు (సవరణ) రూల్స్ 2022ని నోటిఫై చేసింది. తెలంగాణ కాంగ్రెస్ నేత నిరంజన్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా,జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం అండర్ టేకింగ్‌ను సమ ర్పించింది. అండర్ టేకింగ్‌లో ఫారం 6,ఫారం 6బీలో అవసరమైన మార్పులు చేస్తామని తెలి పింది. ఓటర్ల నమోదు(సవరణ) రూల్స్ 2022 లోని రూల్ 26బీప్రకారం ఆధార్ నెంబర్ సమర్పణ తప్పనిసరి కాదని తెలిపింది.

**ఫారం 6లో మార్పులు చేపట్టాలి, కేంద్ర ఈసీకి కాంగ్రెస్ నేత నిరంజన్ లేఖ**

ఓటరు నమోదు ఫారంలో స్పష్టమైన మార్పులు చేపట్టాలని సుప్రీమ్ కోర్టు ఆదేశించడంపై తెలంగాణకాంగ్రెస్ హర్షం వ్యక్తం చేసింది. ≫2

## అసెంబ్లీ సమావేశాలు

# జరిగేది 5 రోజులే

2లో



గురువారం నిరసన ర్యాలీలో పాల్గొన్న మహిళలు

# నిరసనల హోరు

## చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న టిడిపి శ్రేణులు

### రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళనలు

**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు చేశామని జగన్‌రెడ్డి చంకలు గుద్దుకోవటం తప్ప సాధించేది ఏమీ లేదని, నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు మచ్చలేని చంద్రుడిలా బతికారని టిడిపి శ్రేణులు నినదించారు. బాబు అరెస్టును వ్యతిరేకిస్తూ అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 9వ రోజు 'బాబుతో నేను' దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ మైనారిటీ అనుబంధ విభా గాల ఆధ్వర్యంలో రిలేనిరాహారదీక్షలు జరిపారు.. చంద్రబాబును అరెస్టు చేస్తే జగన్‌రెడ్డికి జ్వరం పట్టుకుందని ఎద్దేవా చేశారు.. చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏంటో దేశంలోని నలు మూలలా నుంచి ప్రజలు రోడెక్కి చెబుతున్నారని అన్నారు.. ప్రపంచ స్థాయిలో చంద్రబాబుకారణంగా ప్రయోజనం పొందిన విద్యార్థులు మద్దతుగా ర్యాలీలు చేపడుతు న్నారని చెప్పారు.. కొండనుతవ్వి ఎలుక తోకను కూడ పట్టుకోలేని చందంగా, నాలుగున్నరేళ్లుగా చంద్రబాబును ఇరికించాలని నానా ప్రయత్నాలు చేసి చివరికి ఏమీలేని కేసులో ఏదో జరిగిపోయిం దంటూ నానాయాగీ చేస్తున్నారని తెలిపారు.
చంద్రబాబుకు జైలులో కనీస సదుపాయాలు కూడ కల్పించకుండా చిత్రహింసలు పెట్టి జగన్ రెడ్డి పైశా చిక ఆనందం పొందుతున్నారని అన్నారు. చంద్ర బాబు అరెస్టుసమయంలో సిఐడి అధికా రులు కాల్ రికార్డులు బయటపెట్టాలని ≫2



మధ్యప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో గురువారం ప్రారంభమైన 108 అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహం

# మహిళకు పట్టం

≫ పార్లమెంటు ఉభయసభల్లోనూ ఈ చరిత్రాత్మక బిల్లు ఆమోదం పొందడంతో దాదాపు మూడు దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. జనాభా గణన, పునర్విభజన తర్వాత ఈబిల్లు చట్టరూపంలో అమలులోకి వస్తుంది. అంటే 2029 నాటికి మొత్తం పూర్తిస్థాయిలో 33శాతం మహిళలకు రిజర్వేషన్ అమలవుతుందని రూఢి అయింది. ఈబిల్లుపై పార్లమెంటులో చేపట్టిన చర్చల్లో ఉభయసభలనుంచి వివిధ పార్టీలకు చెందిన 132 మంది సభ్యులు భాగస్వాములయ్యారని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈ చర్చలోని ప్రతిపదం రాబోయేప్రయాణంలో అందరికీ ఉపయోగకరమని ప్రతి విషయానికి దాని సొంతప్రాముఖ్యత విలువ ఉంటాయన్నారు. బిల్లుకు మద్దతు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు. ఐదురోజులపాటు నిర్వహించేప్రత్యేక సమావేశాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు బిల్లు వస్తుందని, ఉమ్మడిపౌరస్మృతి సవరణ బిల్లు ప్రవేశపెట్టవచ్చని, ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లు కూడా రావచ్చని అందరూ ఊహించారు. అటిందులో కూడాఈ అంశాన్ని చేర్చలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ 75 ఏళ్లప్రస్థానంపై చర్చించేందుకే ఈ ప్రత్యేక సమావేశాలు అంటూ ఉభయసభల సెక్రటరీజనరల్ల ఆధ్వర్యంలో ఎజెండా బులిటెన్లు విడుదలచేసారు. అంతేకాకుండా సభ్యులందరికీ గడచిన సమావేశాల్లోని పెండింగ్ బిల్లులు కూడాప్రవేశపెట్టవచ్చని భావించారు. బహుశా మరిగిపోయేప్రమాదం ఉన్నందువల్లనే ఈ బిల్లును ఆమోదింప చేసుకునేందుకు ఈ ప్రత్యేక సమావేశాలని భావించారు. అన్నింటికంటేముఖ్యంగా వన్ ఇండియా వన్ ఎలక్షన్ బిల్లుపైనే ఇండియా బ్లాక్ కూటమితోపాటు అన్ని పార్టీలు అంచనాలు వేసాయి. అయితే అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లును ఒక్కసారిగా ప్రవేశపెట్టారు. ఎగువసభ కంటే దిగువసభలోనే ఈ బిల్లుపై అత్యంత తారస్థాయిలో చర్చలుజరిగాయి. ప్రత్యేకించి విపక్షాలకు చెందిన ఎంపిలు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీతోపాటుఎన్సీపీ ఎంపి సుప్రియా సూలే, డిఎంకె మహిళా ఎంపి కనిమొళితోపాటు బెంగాల్‌కు చెందిన టిఎంసి ఎంపి కాకోలిఘోష్ దస్తిదార్‌లు బిల్లు ప్రయోజనాలు అధికారపార్టీకి ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ఆపార్టీప్రయోజనాలకోసమే బిల్లునుప్రవేశపెట్టారని, 2014నుంచి ఉన్న ఎన్డీయే కూటమి ఇపుడు హడావిడిగా ఈ బిల్లునుప్రవేశపెట్టడంలో అంతర్యం ఏమిటంటూ నిలదీసాయి. వీరందరికి కూడా లోక్‌సభలు కేంద్ర జౌళి స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరాని ఘాటుగా సమాధానం ఇచ్చారు.ఎవరు బిల్లు ప్రవేశపెట్టినా మాదే ఈ బిల్లు అని చెప్పుకోవడం అతిపెద్ద పార్టీకి అలవాటని పరోక్షంగా సోనియాపై ఛెళుకులు కూడా విసిరారు. మొత్తంగా ఐదురోజుల పార్లమెంటు సమావేశాల గడువుకు ఒకరోజు ముందే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపచేసుకోవడంలో అధికార బిజెపి సఫలీకృతం అయిందనే చెప్పాలి.

# దద్దరిల్లిన అసెంబ్లీ

≫ అవమానం ప్రకటించారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు దుర్మార్గం బయటపడుతుందనే శాసనసభా సమావేశాలు జరుగనివ్వడం లేదని మండిపడ్డారు. సిఎం జగన్ ఆదేశాలపై స్పందించిన సభ వ్యవహారాల మంత్రి బుగ్గన స్పీకరుపై అనుచితంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్పీకరును కోరారు. ఈ పరిణామాల నడుమ వారి ముగ్గురిని శాసనసభా సమావేశాలు పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.ఆ క్రమంలో టిడిపి శాసనసభ్యులు,వైకాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవి స్పీకరు పోడియం చేరి నానా గందరగోళం సృష్టించారు.చంద్రబాబుపై కేసు ఎత్తివేయాలని, ఆయనకు సభాముఖం క్షమాపణలు చెప్పాలని కోరారు.ఈ దశలో అధికార పార్టీ శాసనసభ్యులు సుధాకర్‌బాబు,బియ్యపు మధుసూదన్‌రెడ్డి టిడిపి సభ్యులవైపు దూసుకుని వచ్చారు.స్పీకరు పోడియం దగ్గర పరిస్థితులు అదుపు తప్పే దశలో వైకాంగ్రెస్ పార్టీ సభ్యులను స్పీకరు తమ్మినేని సీతారాం వారించారు.సమన్వయం పాటించాలని ఉభయ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేసారు.ఈ క్రమంలో పోడియం దగ్గర ఉన్న బల్లలపై టిడిపి సభ్యులు బిగ్గర చరుస్తూ శబ్దం చేస్తుండగా మంత్రి అంబటి రాంబాబు లేచి నిలబడి అవినీతి బురదు చంద్రబాబు విషయంలపై కోర్టుల్లో బల్లలు బాదుకోవాలని ఇక్కడ కాదన్నారు.చంద్రబాబు అవినీతిపై దమ్ముంటే చర్చకు దిగాలని, గందరగోళం చేస్తే సరిపోతుందా? గొడవ చేయదలుచుకుంటే కోర్టులో చేసుకోండని వ్యాఖ్యానించారు.టిడిపి సభ్యులు సభలో రౌడీయిజం చేస్తున్నారని,వారి ప్రవర్తన వలన అవాంఛనీయ పరిస్థితులు పోటుచేసుకుని అవకాశం ఉందని అంబటి వ్యాఖ్యానించారు టిడిపి సభ్యుల ప్రవర్తన ఇలా ఉంటే తమ సభ్యులను నియంత్రించలేమని వ్యాఖ్యానించారు.ఈ దశలో టిడిపి ఎంఎల్ఏ బాలకృష్ణ ఆవేశంతో రెచ్చిపోతూ సవాల్ అంటూ తొడగొట్టి మీసం తిప్పారు.దాంతో ఆగ్రహించిన అంబటి మీసాలు సినిమాలో తిప్పుకో, ఇక్కడ ఎవ్వరు చేతులు ముడుచుకోలేదు. అంత మొగుడైతే రా అంటూ ప్రతిసవాల్ చేసారు.ఆయనతో పాటు మంత్రి మెరుగు నాగార్జున ముందుకు దూసుకుని వచ్చారు. వైఎస్సార్సీపీ మహిళా ఎంఎల్ఏలు సైతం టిడిపి సభ్యులపై విమర్శలు దిగారు.ఉభయ పక్షాల శాసనసభ్యులు వాగ్యుద్దానికి దిగడంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.దీంతో సభను స్పీకరు కొద్ది సేపు వాయిదా వేసారు.తిరిగి సభ ప్రారంభమైన తరువాత సభలో పరిస్థితుల్లో మార్పు కన్పించలేదు. టిడిపి సభ్యులు పోడియం వద్ద తిరిగి ఆందోళన కొనసాగించారు. వారికి చేతులు ఎత్తిరంచేస్తి వారి,వారి సీట్లులోకి వెళ్లిపోవాలని స్పీకరు వారిని కోరారు.అయినా వారెక్కడే ఉన్నారు.ఈ దశలో స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ సభలో సంప్రదాయాలకు విరుద్దంగా మర్యాద లేకుండా టిడిపి సభ్యులు వ్యవహరిస్తున్నారు.ఇది సరికాదన్నారు. సభా సంప్రదాయాలను పాటించకుంటే తీవ్ర చర్యలుంటాయని హెచ్చరించారు.బాలకృష్ణ సభలో వ్యవహరించిన తీరు ఆక్షేపణీయంగా ఉందన్నారు.సభలో మీసాలు తిప్పడం.తొడ గొట్టడం సరికాదని విధానం మార్చుకోవాలని సూచించారు.శాసనసభ నియమాలను అనుసరించి చర్యలు తీసుకోవాలని, అయితే మొదటి తప్పుకింద వదిలేస్తున్నామన్నారు.తరువాత సభా వ్యవహారాల మంత్రి బుగ్గన సిఫార్సును అనుసరించి కింజరపు అచ్చెన్నాయుడు,నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్, ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, గణబాబు, గద్దె రామ్మోహన్,నిమ్మలరామానాయుడు, మంతెన రామరాజు, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి. వైకాంగ్రెస్ రెబల్ అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవి ఒక రోజుపాటు సభనుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.సభలో టిడిపి సభ్యుల ప్రవర్తనపై అధికార పార్టీ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు,శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడారు.బీసీ వర్గానికి చెందిన స్పీకరును అవమానపరుస్తారా ? అని ప్రశ్నించారు.ఈ రోజు ఉదయం శాసనసభా సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో భారీగా పోలీసు బందోబస్తును నిర్వహించారు.సిఎం జగన్ సభాసమావేశాల్లో పాల్గొన్నారు.బిఏసీ సమావేశం తరువాత సభ తిరిగి ప్రారంభమైంది.తరువాత టిడిపి సభ్యుల సస్పెన్షన్ అనంతరం కొద్ది సేపటికే సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.

**శాసనమండలి సమావేశాలు నేటి వాయిదా**

ఏపి శాసనమండలి సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి.నేటి ఉదయం శాసనమండలి సమావేశాలు ప్రారంభంకాగానే చంద్రబాబు అరెస్టుపై వాయిదా తీర్మానాన్ని కోరుతూ టిడిపి ఎంఎల్సీలు పంచుమర్తి అనురాధ తదితర ఎంఎల్సీలు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.సీఐడీ రద్దు తీర్మానాన్ని ఆయన తిరస్కరించారు.ఈ నేపథ్యంలో టిడిపి పక్ష సభ్యులు అనురాధ సభలో వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడాన్ని నిరసిస్తూ నినాదాలు చేసారు.ఆమెకు మద్దతుగా టిడిపి ఇతర సభ్యులు నినాదాలు చేసారు.మండలి ఛైర్మన్ ఈ పరిస్థితుల్లో సమావేశాన్ని కొద్ది సేపు వాయిదా వేసారు.మండలి సమావేశం తిరిగి ప్రారంభంకాగానే విద్యామంత్రి బొత్స సత్యనారాయణ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌పై చర్చణు నిర్వహిస్తామని ప్రకటించారు.అయితే మండలిలో గందరగోళం పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో మండలి సమావేశాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.సమావేశం ఆరంభంలో ఈ సమావేశానికి నలుగురు ప్యానెల్ కమిటీ డిప్యూటీ ఛైర్మన్లను ఛైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.



ఢిల్లీలోని ఆనంద్ విహార్ స్టేషన్‌లో గురువారం కొద్దిసేపు కూలీగా కనిపించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# అసెంబ్లీ సమావేశాలు జరిగేది 5 రోజులే

విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి: అసెంబ్లీ సమావేశాలు ఐదు రోజుల పాటు నిర్వహించాలని బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఏసి) సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.స్పీకరు తమ్మినేని సీతారామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఎం జగన్, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రభుత్వవిప్ ప్రసాదరాజు ఈ సమావేశానికి హాజరయ్యారు.సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు టిడిపి శాసనసభా ఉపపక్షనాయకుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ సమావేశంలో సిఎం జగన్ కీలకంగా మాట్లాడుతూ విపక్షనేత చంద్రబాబు నిజస్వరూపాన్ని బహిర్గతం చేసే స్కిల్‌స్కామ్‌లో సభ సభలో కూలంకషంగా చర్చ జరగాలన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియ కూడదనే ఒక వ్యూహంగా టిడిపి సమావేశాలకు వస్తుందన్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.ఐదురు రోజుల పాటు జరిగే బిఏసి సమావేశాలు ఈ నెల 27తో ముగుస్తాయి. అయితే ఇన్,ఆదివారాలు శాసనసభకు సెలవు ఉంటుందని బిఏసిలో ప్రకటించారు.ఈ నెల 22న శాసనసభలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసుపై చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు.రోజుకు రెండు చొప్పున 8 అంశాలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని నిర్ణయించారు.

# ఆధార్ ఐచ్ఛికమే

≫ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆధ్వర్యంలో జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఈతీర్పు ఇవ్వడం అభినందనీయమని ఆ దిశగా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి. నిరంజన్ భారత ఎన్నికల ముఖ్య ఎన్నికల కమీషనర్‌కు రాజీవ్ కుమార్‌కు లేఖ రాశారు. ఓటరు నమోదులో ఆధార్ తప్పనిసరికాదని ఎన్నికలకమీషన్ సుప్రీమ్ కోర్టుకు తెలిపినప్పుడు ఫారం 6 లోనెందుకు మార్పులు చేయడంలేదని ప్రశ్నించారు. ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు ముందుగానే సవరించిన ఫారం 6 విడుదల చేయాలని ఆయనకోరారు. దేశంలో ఇప్పటి వరకు 66,23,00,000 మంది ఆధార్‌తో అనుసంధానం చేసుకున్నారని తెలిపారు. 2022 రూల్ 26బి ప్రకారం ఆధార్ తప్పనిసరికాదని కోర్టు చెప్పిన మాటలు నిరంజన్ వివరించారు.

# కించపరిచారు..

≫ సభలో సస్పెండ్ అయిన అనంతరం మల్కాపురం గ్రామంలో తెలుగుదేశం శాసనసభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు.బాలకృష్ణ మాట్లాడుతూ ఇందుకు కారణం మూల్యం సిఎం జగన్ ప్రభుత్వం చెల్లించుకోవాల్సివస్తుందన్నారు. అసెంబ్లీలో మీసం మెలేసి,తొడ కొట్టింది వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలేనన్నారు.తాను చేయని పనిని చేసినట్లు అసత్యాలు సృష్టించారన్నారు.స్పీకరు చేత అబద్ధాలు చెప్పించారన్నారు. టిడిపి నేతలు అచ్చెన్నాయుడు, పయ్యావుల, నిమ్మల రామానాయుడు ఈ సమావేశంలో మాట్లాడారు.అసెంబ్లీ సమావేశాలకు టిడిపి ఎంఎల్ఏలు ప్రదర్శనగా తరలివచ్చారు. వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి వారంతా నివాళులర్పించారు.చంద్రబాబు అక్రమ అరెస్టుపై తాము ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చ చేపట్టాకే వేరే అంశాలపై చర్చించాలని వారు వ్యాఖ్యానించారు. అన్నట్లుగా అసెంబ్లీలో వాయిదా తీర్మానాన్ని వారు ప్రవేశపెట్టారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:21/09/23

DAY - SINGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 429924
2nd Prize Rs.7000/- 02918
3rd Prize Rs.3500/-
15042 20745 31523 43726 67232
68352 70142 75463 81413 99613
4th Prize Rs.200/-
0031 0201 0687 1251 2182 2785 3209
3509 8019 9850
5th Prize Rs.100/-
1830 1923 1996 3046 5700 7474 8061
8920 9628 9773
6th Prize Rs.50/-
0257 1937 2734 4333 5555 7704 8868
0407 2082 2806 4416 5563 7727 9140
0421 2131 2988 4447 5767 7798 9387
0518 2308 3279 4475 6265 7816 9409
0787 2433 3428 4789 6463 8091 9426
0940 2442 3521 4804 6576 8201 9678
1415 2449 3557 4809 6667 8205 9798
1455 2453 3563 4969 6749 8227 9819
1557 2462 3647 5039 6800 8250 9889
1603 2490 3898 5094 6912 8277 9921
1676 2511 4066 5282 7024 8453
1706 2554 4146 5288 7187 8466
1852 2572 4151 5380 7314 8489
1864 2669 4232 5449 7357 8531
1904 2711 4298 5497 7508 8719

DAY - KUIL SERIES Dr No:205
1st Prize Rs.100000/- 613400
2nd Prize Rs.7000/- 77250
3rd Prize Rs.3500/-
02456 10637 12897 15607 26013
45048 64183 79999 89788 94106
4th Prize Rs.200/-
1231 1442 1972 2207 2639 4449 5779
6212 7140 9041
5th Prize Rs.100/-
0565 1437 1745 3901 3906 4405 4884
5028 5519 8512
6th Prize Rs.50/-
0039 1416 3419 4701 6692 8135 9143
0309 1427 3423 5099 6731 8194 9420
0379 1514 3525 5274 6744 8316 9544
0435 1557 3570 5407 6799 8345 9623
0437 1749 3635 5490 6992 8387 9659
0494 1810 3719 5798 7189 8400 9721
0712 1819 3778 5930 7251 8404 9762
0769 2042 3800 6206 7494 8463 9811
0770 2139 3822 6431 7530 8585 9837
1077 2195 4202 6552 7745 8758 9868
1101 2241 4299 6600 7751 8803
1117 2341 4312 6613 7899 8865
1118 2713 4330 6630 7923 8941
1193 2871 4546 6632 8012 8957
1317 2952 4641 6664 8030 9131

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:21/09/23

DAY - ROSA SERIES Dr No:205
1st Prize Rs.100000/- 831512
2nd Prize Rs.7000/- 67438
3rd Prize Rs.3500/-
09314 22639 53041 64143 73275
84713 87936 93420 93980 99680
4th Prize Rs.200/-
1380 1508 3699 3828 4655 5440 6297
6342 7096 8062
5th Prize Rs.100/-
0750 1361 2864 3052 3861 5409 6686
7222 7952 8954
6th Prize Rs.50/-
0072 1674 2568 3657 4949 6940 8831
0105 1695 2586 3685 5284 6985 8894
0110 1858 2610 3965 5614 7020 9001
0163 1887 2641 4035 5646 7267 9018
0417 1897 2809 4056 5749 7273 9264
0419 1914 2832 4068 5902 7354 9538
0760 1939 2843 4150 5912 7502 9643
0857 2047 2904 4210 5921 7534 9719
0973 2078 2990 4252 5989 7631 9725
1072 2079 3162 4284 6104 7795 9758
1119 2118 3219 4447 6124 7865
1137 2271 3273 4646 6346 8165
1418 2355 3607 4708 6551 8199
1611 2363 3621 4757 6655 8426
1643 2389 3632 4830 6672 8772

DAY - DEAR SERIES Dr No:205
1st Prize Rs.100000/- 248308
2nd Prize Rs.7000/- 03394
3rd Prize Rs.3500/-
19978 21944 48642 60371 61865
83241 86060 89490 92698 95727
4th Prize Rs.200/-
0210 0214 0370 1665 1818 3257 4182
8156 8648 9320
5th Prize Rs.100/-
0495 1106 1419 1557 4508 4613 6372
7446 9392 9916
6th Prize Rs.50/-
0037 1383 2745 4669 5754 7238 8834
0055 1458 2821 4703 5898 7241 8919
0116 1714 3102 4780 5931 7292 8932
0181 1716 3365 4788 5934 7413 8974
0269 1761 3428 4844 5997 7452 9261
0349 1836 3475 4847 6341 7592 9278
0774 1875 3490 5091 6349 7667 9448
0785 1996 3498 5105 6364 7811 9514
0885 2023 3556 5175 6616 7838 9523
0890 2036 3889 5343 6689 8043 9951
0904 2256 4092 5365 6762 8249
0937 2342 4102 5390 6979 8283
0940 2454 4310 5466 7036 8565
0976 2629 4378 5483 7121 8735
0992 2687 4485 5519 7193 8820

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:21/09/23

DAY - THANGAM SERIES Dr No:205
1st Prize Rs.100000/- 513103
2nd Prize Rs.7000/- 97749
3rd Prize Rs.3500/-
00606 18124 25444 27033 31684
47587 49591 91269 95557 99672
4th Prize Rs.200/-
0784 2468 3213 3458 3826 3860 4350
5359 8242 8735
5th Prize Rs.100/-
2089 2145 2692 3282 3714 4072 4458
6300 9329 9355
6th Prize Rs.50/-
0052 1956 3378 4213 5664 6981 9136
0343 2151 3410 4232 5740 7027 9224
0356 2161 3462 4302 5920 7036 9427
0538 2223 3578 4358 6180 7211 9431
0744 2265 3672 4425 6364 7219 9487
0760 2349 3836 4543 6422 7282 9524
0893 2512 3857 4598 6485 7316 9613
1103 2566 3879 4678 6503 7608 9692
1187 2596 3881 4716 6568 7887 9771
1258 2606 3911 4926 6696 7915 9915
1291 2936 3988 5096 6717 8100
1330 3169 4071 5187 6731 8329
1575 3252 4146 5454 6760 8679
1759 3328 4184 5534 6765 8790
1813 3366 4188 5609 6951 9135

DAY - VAIRAM SERIES Dr No:64
1st Prize Rs.50000/- 728967
2nd Prize Rs.7000/- 06544
3rd Prize Rs.3500/-
00905 02883 16298 17224 34020
54249 75365 90452 91447 91921
4th Prize Rs.200/-
0748 1422 5159 5553 6051 6366 6693
7888 9665 9714
5th Prize Rs.100/-
0856 1066 1515 3341 3507 4095 4252
6533 9118 9996
6th Prize Rs.50/-
0087 1463 2521 4685 5784 6838 8576
0203 1465 2756 4813 5824 7140 8955
0274 1511 2789 4834 6002 7169 9222
0318 1810 2813 4835 6038 7191 9263
0384 1848 3259 4883 6043 7219 9409
0401 1985 3647 5014 6150 7274 9459
0464 1991 3655 5198 6152 7315 9593
0545 2040 3791 5236 6236 7385 9596
0648 2052 3905 5329 6305 7427 9863
0812 2079 4196 5403 6373 7468 9994
0857 2134 4313 5506 6423 7474
0925 2135 4317 5720 6549 7633
0946 2315 4358 5727 6556 7640
1132 2442 4599 5731 6593 7777
1209 2462 4628 5733 6819 8007

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:21/09/23

DAY - NALLANERAM SERIES Dr No:205
1st Prize Rs.50000/- 716344
2nd Prize Rs.7000/- 11631
3rd Prize Rs.3500/-
19696 27082 27268 29860 42993
80114 80152 84035 85409 97238
4th Prize Rs.200/-
1143 2521 2796 3191 5604 6791 8664
8974 9144 9703
5th Prize Rs.100/-
0098 3872 4721 5104 5608 5619 6855
8164 8441 9419
6th Prize Rs.50/-
0544 1997 4019 4903 6623 8182 9590
0966 2024 4095 5170 6640 8264 9633
0973 2372 4225 5211 6748 8312 9723
1070 2401 4228 5243 6786 8343 9725
1114 2511 4296 5331 6823 8443 9783
1258 2833 4339 5518 6879 8501 9829
1286 2888 4447 5601 6931 8723 9863
1355 2896 4572 5715 7203 8739 9868
1364 2927 4601 5867 7451 8934 9919
1502 2937 4624 5935 7543 8998 9996
1549 3001 4674 6008 7571 9031
1637 3040 4696 6012 7728 9087
1727 3306 4823 6214 7853 9107
1804 3729 4859 6463 7890 9448
1992 3748 4884 6551 8034 9458

DAY - MANI SERIES Dr No:64
1st Prize Rs.50000/- 139906
2nd Prize Rs.7000/- 04825
3rd Prize Rs.3500/-
14730 26763 28394 31277 44424
70373 74909 80501 81606 84578
4th Prize Rs.200/-
0300 2410 2942 3053 3738 4117 6617
8801 9373 9996
5th Prize Rs.100/-
2993 3248 3250 3309 3847 4022 4120
4685 7130 7407
6th Prize Rs.50/-
0073 1153 2757 4767 6037 7781 8954
0096 1448 2802 4829 6116 7803 9031
0100 1470 2833 4832 6327 7858 9045
0241 1739 2885 4920 6460 8175 9054
0290 1764 2986 5072 6477 8238 9125
0371 1812 3047 5165 6524 8266 9170
0381 1849 3201 5185 6663 8268 9206
0386 1852 3237 5257 6680 8364 9360
0414 2119 3553 5389 6878 8411 9367
0494 2148 3586 5537 7210 8522 9831
0596 2168 4402 5550 7256 8564
0756 2234 4406 5715 7374 8693
0757 2277 4518 5756 7471 8744
0824 2679 4543 5837 7560 8781
0937 2739 4750 5920 7609 8930

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:21/09/23

DAY - KUMARAN SERIES Dr No:205
1st Prize Rs.50000/- 685125
2nd Prize Rs.7000/- 83447
3rd Prize Rs.3500/-
11143 41332 50419 55178 71680
72741 85124 90149 97133 97759
4th Prize Rs.200/-
2408 2678 2936 3660 5210 5382 5705
6173 6409 9905
5th Prize Rs.100/-
3375 4206 4750 4751 4834 7091 7736
8138 8992 9497
6th Prize Rs.50/-
0119 2162 3739 4804 6221 7427 8792
0324 2259 3874 4844 6261 7732 8828
0399 2324 4078 4919 6388 7737 8885
0748 2489 4093 4942 6441 7847 9018
0880 2535 4113 4993 6583 8013 9096
1051 2581 4185 5144 6601 8018 9180
1112 2602 4238 5622 6635 8020 9241
1252 2654 4316 5660 6722 8038 9450
1298 2677 4471 5674 6794 8243 9555
1595 2877 4510 5737 6862 8274 9765
1641 2972 4514 5808 6904 8360
1704 3063 4520 5857 7039 8399
1732 3268 4554 5959 7067 8560
1853 3269 4691 6025 7335 8597
1899 3428 4753 6068 7411 8778

DAY - VISHNU SERIES Dr No:205
1st Prize Rs.50000/- 172716
2nd Prize Rs.7000/- 65231
3rd Prize Rs.3500/-
04821 47656 49702 50384 54488
81178 85898 88575 90734 94499
4th Prize Rs.200/-
0693 0836 1272 1308 1668 3975 8153
8206 8271 9800
5th Prize Rs.100/-
0732 1333 2341 3308 3414 3665 7745
8262 9058 9089
6th Prize Rs.50/-
0057 1799 3126 4765 6117 7422 8737
0073 1816 3213 4768 6280 7434 9050
0112 1817 3395 4869 6447 7517 9114
0390 1938 3431 4902 6485 7526 9159
0535 2070 3548 4907 6506 7628 9172
0593 2186 3600 4990 6535 7649 9174
0768 2258 3671 5030 6636 7665 9333
0858 2304 3759 5144 6677 7696 9461
0860 2350 3888 5163 6969 7743 9530
0907 2492 4278 5219 7066 7851 9669
1031 2559 4326 5368 7133 7884
1037 2630 4554 5517 7143 8090
1375 2705 4598 5592 7185 8331
1526 2826 4612 5594 7205 8541
1588 3010 4666 6017 7353 8648

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:21/09/23

SWARNALAXMI SERIES Dr No:205
1st Prize Rs.50000/- 218733
2nd Prize Rs.7000/- 53743
3rd Prize Rs.3500/-
18423 29219 31327 42729 53117
64201 64619 75300 86465 97508
4th Prize Rs.200/-
0054 0232 1891 2286 5179 5264 7268
8355 8876 9565
5th Prize Rs.100/-
1346 2446 4006 4210 5403 5514 5565
7595 8489 9582
6th Prize Rs.50/-
0045 1005 2259 3928 5231 7286 8823
0048 1088 2308 3957 5295 7399 8891
0069 1101 2592 3964 5373 7431 8905
0079 1102 2806 4249 5405 7667 8920
0167 1273 3019 4308 5624 7696 9022
0382 1491 3164 4435 5640 7715 9136
0454 1534 3185 4452 5674 7813 9231
0476 1554 3319 4457 5744 7987 9573
0505 1569 3362 4555 5866 8021 9580
0536 1613 3371 4947 6101 8136 9927
0558 1911 3411 4999 6500 8361
0583 1945 3434 5032 6961 8472
0813 1977 3437 5034 6978 8700
0817 2010 3721 5153 7249 8702
0976 2186 3827 5228 7264 8814

DAY - LION SERIES Dr No:64
1st Prize Rs.50000/- 241123
2nd Prize Rs.7000/- 74657
3rd Prize Rs.3500/-
17369 17552 28544 39642 41919
52926 63220 63883 85671 96371
4th Prize Rs.200/-
0124 0166 1853 2620 3311 6090 6333
8280 9465 9960
5th Prize Rs.100/-
0577 0700 3616 5779 6759 7273 8556
8658 8758 8978
6th Prize Rs.50/-
0020 1115 2840 4073 5712 7406 8876
0082 1212 3001 4171 5774 7694 8882
0085 1248 3078 4198 5869 7745 9001
0123 1352 3147 4221 5987 7773 9006
0352 1393 3342 4280 6062 7823 9230
0408 1573 3349 4292 6064 7824 9258
0739 1794 3381 4361 6092 7963 9419
0775 1902 3395 4616 6106 8017 9732
0893 1918 3408 4633 6245 8032 9942
0900 2092 3514 4755 6584 8121 9985
0943 2116 3660 4813 6616 8418
0966 2350 3813 4852 6654 8688
0984 2357 3835 4904 6798 8763
1020 2528 3910 4919 7190 8798
1097 2733 3975 5592 7257 8821

# నిరసనల హోరు

≫ అడిగితే ఎందుకు సమాధానం చెప్పటం లేదని నిలదీశారు.. ఎందుకు బయటపెట్టడంలేదో సమాధానం చెప్పాలని టిడిపి నేతలు ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరులో తెలుగు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన రిలేదీక్షలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. మహిళలతో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు.. చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని, సుధారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు తొండవాడ నుంచి చంద్రగిరి బైపాస్ వరకు వేలాది మందితో ర్యాలీ చేపట్టారు.. కెనడాలోని సెంట్రల్ బొరంటో నగరంలో 500 మంది యువకులు నిరసన తెలిపారు.. బనగానపల్లెలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరుకు టిడిపి ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో (బంజారా, సుగాలి) రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు రిలేనిరాహార దీక్షల్లో కూర్చున్నారు. చంద్రబాబును అక్రమంగా కేసులో అరెస్టు చేయటాన్ని తప్పుబడుతూ ఉరితాళ్లకు వేలాడుతూ నిరసన తెలిపారు.. అనంతరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గం కశింకోటలో పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాతో మాజీ సైనికులు నిరసన తెలిపారు. బాబుతోనే మేం అంటూ సంఘీభావం వ్యక్తం చేశారు.. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి జగన్‌రెడ్డి తూట్లు పొడుస్తున్నారని జగన్ సైకో మనస్థత్వంతో పరిశ్రమలు తరలిపోయాయని దుయ్యబట్టారు.. పెట్టుబడులు పారిపోతున్నాయని అన్నారు.. ఉద్యోగాలు లేకుండా పోయాయని విమర్శించారు. నెల్లిమర్ల దీక్షా శిబిరంలో గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా నివాళి అర్పించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగు యువత నేతలు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం తొస్సిపూడి సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తొస్సిపూడి, పందలపాక తెలుగు దేశం పార్టీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఆలూరు నియోజకవర్గం సిరుగుప్ప పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.. మాడుగుల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పిజివిఆర్ రాజు ఆధ్వర్యంలో 'బాబుతో నేను' కార్య క్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు.

కార్యక్రమలో అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొన్నారు.. ఒంటికాలుపై నిలబడి సూర్య నమస్కారం చేస్తూ నిరసన తెలిపారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసి ఆర్కే ఫంక్షన్ హాలు వద్ద మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాపట్ల నియోజకవర్గం పాండురంగాపురం సముద్రతీరంలో బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ, టిడిపి రాష్ట్ర కార్యదర ఇశ చింతకాలయ విజయ్ ఆధ్వర్యంలోచంద్రబాబు సైకత శిల్పానిన ఏర్పాటు చేసి బాబుకు సంఘీభావం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం నాటినిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరోసభ్యుల చింతకాయల అయ్యన్నపాత్రుడు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్ఎండి ఫరూక్, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షుడు గుమ్మిడి సంధ్యారాణి,.కూన రవి కుమార, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, బి.నాగ జగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జివి ఆంజనేయులు, నూకసాని బాలాజీ,బికె పార్ధసారధి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర,మండల నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# అందరిదృష్టి చంద్రయాన్-3పైనే

≫ ర్చారు. ఆ దిశలో ఇప్పుడు 14 రోజుల చీకటి తర్వాత శుక్రవారం వెలుగు రానుంది. చంద్రునిపై సూర్యోదయం జరుగుతున్న వేళ మళ్లీ విక్రమ్, ప్రజ్ఞాన్‌లు రెక్కలు విప్పుకొని పనిచేస్తాయని నమ్ముతున్నారు. అంటే సౌర పలకాల పనితీరు మెరుగ్గా ఉంటే ల్యాండర్, రోవర్‌లలోని బ్యాటరీలు సక్రమంగా పనిచేస్తే ఇంకో 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై పరిశోధనలు కొనసాగుతాయి. ఇప్పటికే చంద్రయాన్-3 నుంచి విడిపోయిన విక్రమ్ ల్యాండర్, అందులో నుంచి దిగిన ప్రజ్ఞాన్ రోవర్‌లు ఆశించిన ప్రకారం పరిశోధన చేశాయి. సుమారు 100 మీటర్ల దూరం రోవర్ జాబిల్లిపై తిరిగి విలువైన సమాచారం అందజేసింది.

**ఛార్జింగ్ మొదలైందా**

భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు గురువారం చంద్ర పరిశోధనల కోసం మరోసారి ఛార్జింగ్ నింపే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ప్రజ్ఞాన్ రోవర్‌లో ఛార్జింగ్ ఎంతమాత్రం ఉన్నది తెలుసుకున్నారు. గతంలోనే చీకటి రాకముందు ఈ రెండు పరికరాలకు ఛార్జింగ్ పెట్టినప్పటికీ మైనస్ 150 డిగ్రీల ఉష్ణోగ్రత కారణంగా అది డ్రై అయిపోయిందేమో అని ఒక అనుమానం. వాస్తవానికి మన పరిశోధన 14 రోజులే. శుక్రవారం అలా కాకుండా ఇస్రో శాస్త్రవేత్తల ఆపరేషన్ విజయవంతమైతే ఛార్జింగ్ పూర్తి చేసుకొని సోలార్ ప్యానళ్లు మళ్లీ పనిచేస్తే ఈ పరిశోధన ముందుకు సాగే అవకాశం ఉంటుందని నమ్ముతున్నారు. ఇందులో సాధ్యాసాధ్యాలు 50:50 శాతం మాత్రమేనని పలువురు శాస్త్రవేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలావుంటే జాబిల్లి దక్షిణ ధ్రువంపై పరిశోధనల కోసం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి చంద్రయాన్-3ని ప్రయోగించారు. 42 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జాబిల్లి దక్షిణ ధ్రువంపై ఇది సాఫ్ట్ ల్యాండింగ్ కావడం దేశంలో ఇప్పటికీ చంద్రయాన్-3 విజయం ప్రజల్లో ఆనందాన్ని తీసుకురావడం.. ఈ చారిత్రక క్షణాలు భారత జాతి ఔన్నత్యాన్ని పెంచడం తెలిసిందే.

## వారం - వర్జ్యం

22-9-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
సప్తమి మ.1.35; జ్యేష్ఠ మ.3.34
వర్జ్యం లేదు
దుర్ముహూర్తం: ఉ.8.22-9.10
మరల మ.12.24-1.12
శుభ సమయం: ఉ.6.00-7.10
రాహుకాలం: ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వ్యూహ రచనలు చేస్తారు. పరపతిని ఉపయోగించి పనులు సానుకూలపరచుకుంటారు.

**వృషభం:** మొండివాళ్లను ఒప్పించాల్సిన బాధ్యత మీపై పడుతుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** పారిశ్రామికవేత్తలకు అనుకూలం. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది.

**కర్కాటకం:** వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. ప్రైవేటు ఉద్యోగులకు అనుకూలం.

**సింహం:** శ్రమ అధికంగా ఉన్నప్పటికీ ఫలితాలు మెరుగ్గా ఉంటాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** బాధ్యతలు పెరుగుతాయి. చేపట్టిన కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తారు. బాకీలు వసూలవుతాయి.

**తుల:** మీ స్థాయి, గౌరవం పెంపొందుతాయి. కీలక వ్యవహారాల్లో సొంత నిర్ణయాలు తీసుకోవడం మంచిది.

**వృశ్చికం:** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఆదాయ మార్గాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణాలకు అనుకూలమైన కాలం. పరిచయాలు, స్నేహాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:** చిన్నపాటి ఒడుదుడుకులు ఎదురైనా పనులు పూర్తవుతాయి. దురభ్యాసాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** స్పర్ధలు తొలగుతాయి. విద్యార్థులకు శ్రమాధికం మీద ఫలితాలు చేతికందుతాయి.

**మీనం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. ప్రశాంతంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమైన అఖిల ప్రియ



నిరాహారదీక్షకు కూర్చున్న భూమా అఖిల ప్రియ, జగత్‌విఖ్యాత్‌రెడ్డి, తాతిరెడ్డి తులసిరెడ్డి

## చంద్రబాబును అరెస్టు చేసిన ప్రాంతంలోనే దీక్షకు సిద్ధం, నంద్యాల్లో హైటెన్షన్

**నంద్యాల, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమయ్యారు. ప్రాణాలు పోయినా ఇక్కడే ఆమరణ నిరాహారదీక్షకు కూర్చొని ప్రాణత్యాగం చేసినా చంద్రబాబును కాపాడుకుంటామని మాజీ మంత్రి అఖిలప్రియ పేర్కొన్నారు. గురువారం మాజీ మంత్రి అఖిలప్రియ యువనాయకుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి, టిడిపి నాయకుడు ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డిలు అధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలు వెంటరాగ, ఆర్కే ఫంక్షన్‌హాల్ వద్ద నిరాహారదీక్షకు కూర్చున్నారు. పోలీసులు, వైఎస్సార్సీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినప్పటికి దీక్షను కొనసాగిస్తానని ఆమె తెలిపారు. పోలీసులు అడ్డుకుంటే ఎస్పీ కార్యాలయం వద్ద దీక్షలు చేపడతామని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ తెలిపారు. దీంతో నంద్యాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.

ఆర్‌కే ఫంక్షన్‌హాల్ వద్దకు భారీగా పోలీసులు చేరుకున్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుంచి దేశంలోను ఇతర రాష్ట్రాల్లో, ప్రపంచంలోని వివిధ దేశాల్లో కూడ చంద్రబాబునాయుడుకు వస్తున్న మద్దతును చూసి వైఎస్సార్సీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టిస్తుందన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు వాస్తవాలు మాట్లాడితే వైఎస్సార్సీ నాయకులకు ఈరోజు అసెంబ్లీలో జరిగిన సన్నివేశం చుస్తే వైఎస్సార్సీ నాయకుల్లో గుబులు రేగుతుందన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాలో ఒక ప్రత్యేక వర్గాన్ని కూడగట్టుకున్న మాజీ మంత్రి అఖిల ప్రియ దీక్షకు దిగడంతో ఉద్రిక్తతవాతావరణం నెలకొంది. ఆర్‌కే ఫంక్షన్‌హాల్ వద్ద పోలీసులు అధిక సంఖ్యలో గుమికూడియున్నారు. ఏ క్షణం ఏమి జరుగుతుందోనని ఉత్కంఠతో అందోళన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో హిట్లర్ పాలన కొనసాగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబుకు వస్తున్నమద్దతును చూసి అక్రమంగా అరెస్టు చేసినపాపం వైఎస్సార్సీకి చుట్టుకుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి పార్టీ 175కు 175 సీట్లు గెలుచుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

నిరాహారదీక్షకు టిడిపి నాయకుల మద్దతు కూడ లభించింది. ఎన్నికలు జరిగే సమయంలో చంద్రబాబును అన్యాయంగా అక్రమంగా ఇరికించారని ఆరోపించారు. చంద్రబాబును రాజ మండ్రి సెంట్రల్ జైల్‌లో ఏదో ముప్పు సంభవించే అవకాశం ఉందని లోకేష్‌బాబు ప్రస్తావించడం అందోళన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా అమరణ నిరాహారదీక్ష చేసుకోవడానికి మాను అనుమతి కావాలా అంటూ పోలీసులను ప్రశ్నించారు. భూమా అభిమానులు, టిడిపి కార్యకర్తలు వేలాదిగా తరలి రావడం పోలీసులకు కష్టభారంగా మారింది. కార్యక్రమంలో నంద్యాల భూమా అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## పుంగనూరు, అంగళ్లు కేసుల్లో టిడిపి కార్యకర్తలకు బెయిల్

**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లా పుంగనూరు,అంగుళ్లు కేసుల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,స్థానిక నాయకులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. చిత్తూరు, మదనపల్లె.కడప జైళ్ళలో ఉన్న 79 మంది నేతలకు హైకోర్టు షరతులతో కూడిన జామీను మంజూరు చేసింది.బెయిల్‌పై విడుదలైనవారు ప్రతి మంగళ వారం పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. తెలుగుదేశం పార్టీ శాసనమండలి సభ్యుడు రాంభూపాల్‌రెడ్డిని తదుపరి విచారణ వకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు తన ఉత్తర్వుల్లో ఆదేశించింది.ఇవే కేసుల్లో ముందస్తు బెయిల్‌కోసం మరో 30 మంది టిడిపి నేతలు బెయిల్‌పిటిషన్ దాఖలు చేయగా వారం దరిని తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయొద్దని ఉన్నత న్యాయస్ధానం ఆదేశించింది.

# కల్తీమద్యంపై పురందేశ్వరి సీరియస్



నరసాపురంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

**నరసాపురం సెప్టెంబరు 21 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంటే ఇవాళ ఓ మాఫియా రాష్ట్రంగా మారిందని మద్యం మాఫియా మట్టి మాఫియా, మైనింగ్ మాఫియా, గంజాయి మాఫియాగా మారిందని ఎలాంటి అభివృద్ధి లేకపోయినా ఇవిమాత్రం బాగా అభివృద్ధి జరిగాయని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధానాల వల్ల రాష్ట్రం అధోగతి పాలయిందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. నరసాపురంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మద్యం వల్ల పేద ప్రజల ఇంటిదీపం ఆరిపోతోందని ఆందోళన వ్యక్తంచేసారు. దశలవారీగా మద్య నిషేదాన్నిఅమలు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మద్యం బాండ్‌లపై రూ.10 వేలకోట్లు తీసుకుని ఏ షరతులతో బాండ్‌లు ఇచ్చారో వెల్లడించాలని డిమాండ్‌చేసారు. రాష్ట్రంలో రోడ్లు లేవని కేంద్ర ప్రభుత్వం రూ.6 లక్షల కోట్లతో జాతీయ రహదారులను నిర్మిస్తే గ్రామీణ ప్రాంత రహదారులు ఎంత అధ్వాన్నంగావున్నాయో తెలియనిదికాదన్నారు. రోడ్లను గాలికి వదిలేసారన్నారు.

రాష్ట్రంలో అరాచకత్వం పేట్రేగిపోతుందన్నారు. 14,15 ఆర్థిక సంస్థల నిధులు గ్రామాలకు అందలేదని సర్పంచ్‌లు పెట్టుబడి పెట్టి గ్రామాల్లో పనులు చేయించి బిల్లులు రాక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేసారు. చివరకు టిటిడి బోర్డులో కూడా అన్యమతస్థులను డైరెక్టర్లుగా వేసారన్నారు. రాష్ట్రంపై రూ.10.77 లక్షల కోట్లు రుణాన్ని మిగిల్చారన్నారు. చివరకు ప్రభుత్వ ఆస్థులను తాకట్టుపెట్టారని ఎద్దేవాచేసారు. జగన్‌పాలన ఓట్లు దండుకోవడం నోట్లు నింపుకోవడంగా మారిందని ప్రజలు జగన్‌ను క్షమించరన్నారు. జిల్లా అధ్యక్షులు నారిన తాతాజి అధ్యక్షత వహించారు. రాష్ట్ర నాయకులు శ్రీనివాస వర్మ, షేక్ బాజీ, మధుకర్, పోడూరి లక్ష్మీనారాయణ, వై.మాలకొండయ్య, ఉన్నమట్ల కబర్ధీ, పులపర్తి వెంకటేశ్వరరావు, శ్రీదేవి తదితరులు మాట్లాడారు. సభానంతరం పురందేశ్వరి నరసాపురం మెయిన్ మార్కెట్‌లోని మద్యం షాపును ఆకసిక్మకంగా తనిఖీచేసారు. ఉదయం నుంచి లక్ష రూపాయలు అమ్మి కేవలం రూ.700లకు బిల్లు కొట్టారని ఆమె విమర్శించారు. అనంతరం మార్కెట్ సెంటర్లో కల్తీమద్యం విక్రయాలను ఆపాలని సీసాలను రోడ్డుకు కొట్టి పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసవర్మ, శ్రీదేవి, మహిళా నాయకురాండ్రు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టొరాంటోలో నిరసనలు

**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో టిడిపి శ్రేణులు, పార్టీ అభిమానులు, పలువురు ఎన్నారైలు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. తాజాగా కెనడాలోని సెంట్రల్ టొరంటో నగరంలో 500 మందికిపైగా తెలుగువారు చంద్రబాబు అరెస్టును ఖండించారు.. అందుకు నిరసనగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు అభిమానులు నాయకులు వివిధ రకాలుగా నిరసను తెలియజేశారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.

# చంద్రబాబుకు జైలులోనే హాని తలపెట్టేలా కుట్ర

## -నారా లోకేష్ ట్వీట్



**అమరావతి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం సంచలన వ్యాఖ్యలతో ట్వీట్ చేశారు.. సైకో జగన్ తమ అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించి, జైలులోనే అంతం చేసేందుకే..అనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు.. ఆధారాలు లేని కేసులో అరెస్టు చేసి బెయిల్ రాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలులోనే చంపేందుకు ప్లాన్ చేస్తున్నారని పేర్కొన్నారు.. జడ్‌ప్లస్ భద్రతలో ఉన్న ప్రతిపక్ష నేతకు జైలులో హానితలపెట్టేలా సర్కారుకుట్ర సాగుతోందన్నారు.. చంద్రబాబుకు జైలులో భద్రత లేదని, విపరీతమైన దోమలు కుడుతున్నాయని చెప్పినా జైలు అధికారులు పట్టించుకోవటం లేదనిఅన్నారు. జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ధవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకట సత్యనారాయణ డెంగ్యూ బారిన పడి మరణించాడని, తమఅధినేత బాబును ఇలాగే చేయాలని సైకో కుతంత్రాలు అమలుచేస్తున్నారని విమర్శించారు..తన తండ్రి చంద్రబాబుకు ఏంజరిగినా సైకో జగన్‌దే బాధ్యత ..అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

## అయ్యంకిలో భార్యభర్త భర్తల దారుణ హత్య

**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకే రోజు భార్యభర్తలు పగవారి చేతుల్లో హతమైన ఘటన ఉమ్మడి కృష్ణాజిల్లాలో సంచలనంగా మారింది. కృష్ణాజిల్లామొవ్వమండలం అయ్యంకిలో ఈ ఘాతుకం చోటు చేసుకుంది.వీరంకి వీరకృష్ణ, అతని భార్య వరలక్ష్మిలను వేర్వేరు ప్రదేశాల్లో గతంలో ఉన్న తగువులతో కక్ష పెంచుకుని వారి ప్రత్యర్ధులు హత్యచేసి చంపారని కూచిపూడి పోలీసులు గురువారం తెలిపారు.ఈ ఇద్దరు దంపతులతో కొంత కాలం నుంచి అయినవాళ్లలోనే వైరం ఉంది.అవి ఇటీవల మరింత ముదిరాయి.అయ్యంకి పంచాయతీ కార్యాలయం వద్ద వీరంకి వీరకృష్ణ ఉండగా ఆకస్మికంగా పాత కక్షలతో ప్రత్యర్ధులు మరణాయుధాలతో కిరాతకంగా నరికి చంపారు. అక్కడి సమీపంలోనే నడిరోడ్డుపైకి వరలక్ష్మినిపైకి లాక్కొనివచ్చిచంపారు. ఈ జంటహత్యలకు సంబంధించి సమగ్రసమాచారం తెలియవలసి ఉంది. ప్రాథమిక ఆధారాలను అనుసరించి వీరిపై ఎంతో కాలం నుంచి పగ పెంచుకున్నవారు హత్య లకు పాల్పడినట్లు భావిస్తున్నామని తెలిపారు. నిందితుల ఆచూకి గురించి కొన్ని క్ల్యూస్ ఉన్నాయన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కర్నూలులో విశేష పూజలందుకుంటున్న 56 అడుగుల భారీ మట్టి గణనాథుడు

## ఆంధ్రప్రదేశ్‌లో రెండవ అతిపెద్ద మట్టి వినాయకుడు



**కర్నూలుకలెక్టరేట్,సెప్టెంబరు 21,ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగ సందర్భంగా కర్నూలు నగరంలో తుంగభద్ర నదితీరాన స్థానిక పెద్దమార్కెట్ సమీపంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి వినాయక భక్తబృందంవారిచే ఏర్పాటు చేసిన 56 అడుగుల భారీ మట్టి గజరాజ వినాయకుడు భక్తుల నుండి విశేష పూజలు అందుకుంటున్నాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద భారీ మట్టి వినాయకుడిగాను,రాయలసీమలో మొదటి అతిపెద్దమట్టి వినాయక విగ్రహంగా నెలకొల్పడం జరిగింది.గత నాలుగు సంవత్సరాలుగా 50 అడుగులతో మొదలుపెట్టి ప్రతి సంవత్సరం కొన్ని కొన్ని అడుగులు పెంచుకుంటూ ఈ సంవత్సరం 56 అడుగుల గజరాజ గణపతిగా భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నారు.ఈ 56అడుగుల విగ్రహం నిర్మించడంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్ వినియోగించకుండా కాలుష్యం ప్రబలకుండా పూర్తిగా మట్టితో నిర్మించడం ఈ విగ్రహం ప్రత్యేకత.ఈ విగ్రహం నిర్మాణం కోసం కలకత్తా నుండి విగ్రహం తయారుచేసే పనివారు 90రోజులు రేయింబవళ్లు శ్రమతో పనిచేసి విగ్రహానికి రూపురేఖలు ఏర్పరిచి ఆధ్యాత్మికను పెంపొందించే విధంగా తయారు చేయడం జరిగింది.ఈ విగ్రహం తయారికి 10టన్నుల ఎర్రమట్టి మరియు నల్లమట్టిని ఉపయోగించడం జరిగింది.ఈ మట్టిని ప్రత్యేకంగా విగ్రహాల తయారికి ఉపయోగించే కలాకత్తా పరిసర ప్రాంతాల నుంచి తెప్పించి విగ్రహ నిర్మాణానికి ఉపయోగించడం జరిగింది.ఈ విగ్రహానికి 14 మంది కళాకారులు పాల్గొని నిర్మాణం చేయడం జరిగింది.ఇన్ని ప్రత్యేకతలు ఉన్న ఈ విగ్రహం భక్తుల నుండి విశేష పూజలందుకుంటూ కర్నూలు నగరానికి శోభయమానంగా వర్ధిల్లుతుంది.

**పర్యావరణానికి హాని కలుగరాదు : కళ్యాణ్‌కుమార్**

లక్ష్మినరసింహస్వామి వినాయక భక్తబృందం ఈవిగ్రహం ఏర్పాటు చేయడంలో ప్రతి సంవత్సరం పాల్గొంటూ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని ఈ భక్తబృందం అధ్యక్షులు జి.కళ్యాణ్ కుమార్ తెలిపారు.వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద భారీ మట్టి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని ప్రభుత్వ శాఖల నుండి అన్నిరకాల అనుమతులు తీసుకుని విగ్రహం నిర్మాణం జరిగిందని తెలిపారు.

## బాపట్ల సూర్యలంక బీచ్‌లో చంద్రబాబు సైకత శిల్పం




**అమరావతి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆయనకు మద్దతుగా బాపట్ల బీచ్‌లో ఆయన సైకత చిత్రాన్ని రూపొందించారు.. అంతర్జాతీయ అవార్డు గ్రహీత బాలాజీ వరప్రసాద్ ఈచిత్రాన్ని తీర్చిదిద్దారు. బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రచారం కోసమే అసెంబ్లీలో బాలకృష్ణ ఓవర్‌యాక్షన్: మంత్రి రోజా




**విజయవాడ,సెప్టెంబరు21, ప్రభాతవార్త ప్రతినిధి:** హిందుపురం ఎంఎల్‌ఎ నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ అంటే సినిమా సెట్టింగ్ అనుకుంటున్నారని పర్యాటకశాఖా మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు.ఆమె అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర పాత్రికేయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ సభా సంప్రదాయాలు తెలియని వ్యక్తి అన్నారు.ఆయన సినిమా షూటింగ్‌లో పాల్గొనడం అక్కడ పిచ్చిచేష్టలు చేయడం, ఆడపిల్లలు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా రన్నారు. తన బావ కళ్లలో ఆనందం చూడటానికే అసెంబ్లీకి ఎప్పుడు రానివాడు వచ్చి బీరాలుచేయాలని చూస్తున్నాడన్నారు. బాలకృష్ణ అసెంబ్లీలో ఓవర్‌యాక్షన్ అంతా పబ్లిసిటి కోసమేనన్నారు. అసెంబ్లీలో స్పీకరు నిజాయితీ,సహనం చూసి రెచ్చిపోయి బాలకృష్ణ వెకిలి వేషాలు వేసాడన్నారు.బాలకృష్ణతో సహా తెలుగుదేశం ఎంఎల్‌ఏలు తమ వైఖరిని మానుకోవాలన్నారు.స్పీకరు ఏమీ అనరనే ఉద్దేశంతో వారు ఉన్మాదంతో వ్యవహరిస్తే టిడిపి సభ్యులను వదిలేది లేదన్నారు.

తమకు శాసన సభపట్ల గౌరవం ఉంది కాబట్టి తాము టిడిపి సభ్యుల చేష్టలను సహించామన్నారు.ఇక ఇదే రీతిలో కొనసాగితే వదిలిపెట్టేది లేదన్నారు.చంద్రబాబు అవినీతిపై శాసనసభలో బయట పెడతామన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే పత్తా లేకుండా పోయిన టిడిపి నేతలు, ఆయనపై ఎసిబి కోర్టులో విచారణ జరిగితే ఎటు పోయారో తెలియని పరిస్థితి అన్నారు.అటువంటి నేతలు చంద్రబాబుపై అభిమానం లేకపోయిన కలరింగ్ ఇస్తున్నారన్నారు.ఈ నాయకులను లెక్క చేసేది లేదన్నారు.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## చేతిలో చర్నాకోలు, యోగదండం

### కల్పవృక్షంపై రాజమన్నార్‌గా మలయప్ప

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** చేతిలో ఛర్నాకోలు...మరోచేతిలో యోగదండం కలిగి రాజమన్నార్ అలంకారంలో కలియుగవైకుంఠవాసుడు ఉభయదేవేరులతో కలసి కల్పవృక్షవాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. క్షీరసాగరమధనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్షవాహనాన్ని అదిరోహించి తిరుమాఢవీధుల్లో కలియుగప్రత్యక్షదైవం విహరించి భక్తులను కటాక్షించాడు. సప్తగిరుల్లో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో నాలుగవ రోజు గురువారం ఉదయం శ్రీమలయప్ప స్వామి శ్రీదేవిభూదేవితో కలిసి శ్రీరాజమన్నార్ అలంకారంలో ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు,జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చినజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్ పాల్గొన్నారు.

## సర్వభూపాలునిపై సర్వాంతర్యామి



**తిరుమల,సెప్టెంబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** సప్తశైలవాసుడు...శ్రీవేంకటేశ్వరుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి మలయప్ప ఉభయదేవేరులతో కలసి సర్వభూపాలవాహనంపై ఊరేగాడు. దేవదేవుడైన శ్రీనివాసుడు రాజాధిరాజు కావడంలో ఆశ్చర్యంలేదు. భూపాలుడు అంటే రాజుఅని, సర్వభూపాలుడు అంటే అందరురాజులు అని అర్థం. విష్ణత్వంలేనివాడురాజుకాలేదు. రాజులందరూ భగవంధంశంకలవారే. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణాదికి యముడు, నైరుతికి నిరృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు, అష్టదిక్పాలుకులై విరాజిల్లుతున్నారు. ఈ దిక్పాలకులందరూ స్వామిని సుప్రభాతసేవలో సేవిస్తారని అణ్ణన్‌స్వామి తెలిపారు. సర్వభూపాల వాహనాన్ని వీక్షిస్తే భక్తకోటికి తగిన రాజ్యసుఖప్రాప్తి తప్పక కలుగుతుందని ప్రాశస్త్యం. స్వామివారి వాహనసేవలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.



## గోవిందుడికి నేడే గరుడసేవ!

### రాత్రి 7గంటలకు వాహనం ప్రారంభం

### 48 గంటల ముందే నిండిన కొండ

**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరునికి జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత కమనీయమైన,ప్రాధాన్యతవున్న ఐదవరోజు రాత్రి గరుడవాహనసేవ నేడు మాఢవీధుల్లో సాగనుంది. రాత్రి 7గంటలకు వాహనమండపం వద్ద నుండి ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.10లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశారు. పెరటాసి మాసం మొదలవడం.....శుక్ర,శని,ఆదివారాలు వరుసగా సెలవులు రావడంతో గురువారం మధ్యాహ్ననికే భారీగా చేరిన తమిళ భక్తులతో తిరుమల భక్తజన సంద్రంగా మారిపోయింది. ఈ సారి బ్రహ్మోత్సవాలకు అదనంగా గ్యాలరీల్లో భక్తులను వాహనం వద్దకు అనుమతించేలా ఏర్పాట్లుచేశారు. వాహనం మొదలై దక్షిణమాఢవీధికి చేరుకుంటే తూర్పు మాఢవీధిలోని భక్తులను ఖాళీచేయించి ఆ గ్యాలరీల్లోకి భర్తీచేసేలా చర్యలు తీసుకున్నారు. అశేషభక్తు లను దృష్టిలో ఉంచుకుని నాలుగుమాఢవీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందుబాటులో వుంచారు. నేటి ఉదయం 11గంటల నుండే భక్తులు గ్యాలరీల్లోకి చేరుకుని దాదాపు 10గంటల సమయం వేచివుండనున్నారు. నిరంతరాయంగా భక్తులకు సాంబారన్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు, తదితర అన్నప్రసాదాలు,తాగునీరు, మజ్జిగ అందించేలా శ్రీవారి సేవకులు, టిటిడి అధికారులను నియమించారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు,పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారు.తిరుమలలో 10వేలవాహనాలుమించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్‌ప్రదేశాలకు పంపుతారు.

## గరుడాద్రివాసుడికి అందిన గొడుగులు

### నేడు గరుడవాహనానికి అలంకరణ



**తిరుమల,సెప్టెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో నేటిరాత్రికి నిర్వహించే గరుడవాహనసేవకు వినియోగించేం దుకు అవసరమెన నూతన గొడుగులు గురువారం ఉదయం తిరుమలకుచేరాయి. చెన్నైనుంచి కాలినడకన ట్రస్టు సభ్యులు తీసుకువచ్చిన ఈ 11గొడుగుల్లో 2గొడుగులను తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సమర్పించగా మరో 9గొడుగులను వెంకన్నకు అందజేశారు. ఆనవాయితీ ప్రకారం గొడుగులను చెన్నైలోని హిందూధర్మార్థసమితి నిర్వాహకులు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సమితి ట్రస్టీఆర్ఆర్ గోపాల్‌జీ ఆధ్వర్యంలో తిరుమలకు చేరుకున్న గొడుగులను టిటిడి అధికారులు మంగళవాయిద్యాల నడుమ,పూజలుచేసి స్వీకరించారు. అక్కడ నుండి ఈ గొడుగులను ఆలయం ముందు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.25.00 లక్షల విలువ గల 1 (ఒక) పనికి నిట్ నెం.EE/R&B/GNT/44/2023-24, తేదీ: 14.09.2023 ద్వారా టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్‌ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేదీ: 04.10.2023, మ.3.30గం.ల వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, గుంటూరు.
DIPR.No.10986/CL/Advt/1/1/2022-23 తేదీ:21.09.2023

వార్త

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

-కన్ఫూషియస్

# ప్రజారోగ్యంతో ఎన్నాళ్లీ చెలగాటం?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయ లక్ష్యసాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. ముఖ్యంగా దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా దాదాపు నలభైకోట్ల మందికిపైగా అత్యవసర మందులు భారత్‌లో అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ఇటీవల కాలంలో అరవైఏళ్లు దాటిన వారికి వైద్య ఖర్చు అంచనాకు మించి పెరిగిపోయింది. ఈ మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ప్రజారోగ్యాన్ని పతనంఅంచుకు తీసుకుపోతున్నాయని, దేశంలోదాదాపు ఇరవైఐదువేల రకాలకు పైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా నకిలీ, నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ దాదాపు పదిహేనువేల కోట్ల రూపాయలకు పైగా ఉండవచ్చునని అంచనా. ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్న ఈ నకిలీ మందులను మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లోప్రామాణికత దెబ్బతీయడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. గతంలో ఒకసారి ముంబాయిలోని ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపునకు వాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. అప్పట్లో దేశంలో పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి నుండిదిగువ స్థాయి వరకు ఆరోగ్య ఔషధి విభాగాల్లో లొసుగులను, వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ ప్రతిపాదనలు, సిఫారసులను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ పరీక్షల మీద పరీక్షలు చేయించి ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దీంతో ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్యం, ఆరోగ్యం విషయంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విజృంభించిన తరుణంలో భారతదేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా ఉందో బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచికనీసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదనే విషయం వెలుగుచూసింది. దాహం వేసినప్పుడు బావి తవ్వుకున్నట్లు కరోనా విజృంభించి వేలాది మందిని అస్వస్థతపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లుతెరవలేదు. దేశవ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం ఇప్పటికీ అందుబాటులో లేదనే చెప్పొచ్చు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం ఈ మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పరిస్థితి అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. ప్రపంచఆరోగ్య సంస్థ గతంలో విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యంచేసేవారిలో యాభైశాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో 18.8శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగా విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్షమంది జనాభాకు కేవలం 80మంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగినవారు లక్షకు 36మంది మాత్రమే. రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యిమంది రోగులకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపద హారు వేల డెబ్బైనాలుగు మందికి ఒక డాక్టరు ఉన్నట్లు అంచనా. యేటా దాదాపు లక్షకుపైగా ఎంబిబిఎస్ పట్టాతో బయటకు వస్తున్నా అధికశాతం ప్రైవేట్ వైద్యకళాశాలలో చదివినవారే. భారీగా పెరిగిన రుసుములు, ఇతర ఖర్చులుపెట్టి డిగ్రీలు పొందినవారు ప్రభుత్వరంగంలో కానీ ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమ ప్రావీణ్యతను, చదువులను మరింతగా పెంచుకొని అక్కడి ప్రజలకు సేవ చేయడానికి ఆరాటపడుతున్నారు. వైద్యనిపుణులకు ఆ దేశాలు అందించిన సదుపాయాలు, జీతభత్యాలు భారత్‌లో సమకూర్చకపోవడమే ప్రధానకారణం. ఆకోణంలో చర్యలు తీసుకునేందుకు కేంద్రపాలకులు ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి ఆచరించేదిశగా అడుగులువేయాలి. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, కలుషితనీరు, ఆహారంలాంటి సమస్యలు ప్రజారోగ్యాన్ని చుట్టుముట్టి రకరకాలరోగాలతో దాడిచేస్తున్నాయి. భవిష్యత్‌లో అత్యంత క్లిష్టపరిస్థితులు ఏర్పడబోతున్నట్లు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. పాలకులు గత అనుభవాలతోనైనా పాఠాలునేర్చుకొని ప్రజారోగ్యంఎదుర్కోబోతున్నసవాళ్లకు అనుగుణంగా సమయాత్తంకావాల్సిన తరుణమిది.

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.



బర్క్

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

## ప్రజావాక్కు



### చేనేతకు పూర్వవైభవం కల్పించాలి

మనపూర్వీకులు ఎక్కువగా ఖాదీ ధరించడానికి మొగ్గుచూపేవారు. అందుకే చేనేత కార్మికుల జీవితాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగిపోయేవి. ఒకనాటి మన జాతిపిత మహాత్ముడి పిలుపుతో అప్పటి ప్రజానీకం ఖాదీ ధరించడాన్ని ఒక హుందాగా, రాజసంగా భావించడమే కాక అది అంచెలంచెల దేశభక్తికి ఒక చిహ్నంగా భావించేవారు. కానీ కాలక్రమేణా అనేక రకాల ఫ్యాషన్ దుస్తులు రంగప్రవేశం చేయడంతో ఖాదీ బట్టలకు ఉన్న ప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కసారిగా చేనేత కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారై చివరకు వారిఉనికే ప్రశ్నార్థకంగామారే దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది. ఏదిఏమైనాచేనేతరంగానికి తిరిగి పూర్వపు వైభవాన్ని తీసుకువచ్చేలా ప్రయత్నాలు ప్రారంభించాలి.

-బి. మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### దసరా కానుక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించాలని నిర్ణయించింది. కేంద్ర విద్యాశాఖ ఇటీవల చేసిన సర్వేలో 30శాతానికి పైగా విద్యార్థులు పొద్దున ఏమి తినకుండానే బడులకు వెళ్తున్నారని వెల్లడించింది. చాలాగ్రామాల్లో ప్రజలందరూ ఉదయాన్నే వ్యవసాయ పనుల నిమిత్తం వేకువ జామునే వెళ్తుంటారు. అందువల్ల పాఠశాలలకు వెళ్లే తమ పిల్లలకివండిపెట్టే వీలుండదు. కావునా వారందరూ మధ్యాహ్న భోజనమే తింటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం అల్పాహారంపేరుతో వచ్చే దసరాపండగ నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి జీవో జారీ చేసింది.

-ఎన్.శ్లోకారెడ్డి, హైదరాబాద్

### నిరుత్సాహపరచిన బిల్లు

ఎంతోకాలంగా ఔషధ పరిశ్రమవారు ప్రజారోగ్యరంగ కార్యకర్తలు, దేశ ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూసిన జనవిశ్వాస్ బిల్లు పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదం పొందింది. కాగా ఈ బిల్లు మొత్తం మీద నిరాశనే మిగిల్చిందని చెప్పాలి. గత కొన్నేళ్లగా 1094నాటి డ్రగ్స్ అండ్ ఫార్మసీ చట్టంలోని అనేక లొసుగుల కారణంగా దేశంలో కల్తీ మందులు, నాసిరకం ఔషధాల తయారీకి దారి తీస్తోంది. ఈ నేపథ్యంలో అటువంటి ప్రవృత్తికి అడ్డుకట్ట వేస్తుందనుకున్న సదరు బిల్లు మొత్తం మీద నిరుత్సాహపరచింది.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### ప్రపంచ దృష్టికి కెనడా ఆగడాలు

భారత్‌ను లక్ష్యంగా చేసుకొని కెనడా చేస్తున్న ఆగడాలను మన దేశం ప్రపంచదేశాల దృష్టికి తీసుకువెళ్లాలి. కెనడాలో తలదాచుకుంటూ మనదేశంలో నేరాలకు దిగుతున్న ఖలిస్తానీ మాఫియా ముఠాలకు అడ్డుకట్టవేయాలి. అందుకు కెనడాను దౌత్యపరంగా ఒంటరిని చేయాలి. ఇందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక చొరవ చూపాలి. ఇటీవల కాలంలో ఖలిస్తానీ ఉద్యమకారుల పోకడలు ఆందోళనకరంగా ఉంటున్నాయి. భారతీయ పౌరులు, భారత కార్యాలయాలు, దేవాలయాలను కేంద్రంగా చేసుకొని ఆగడాలు సృష్టిస్తున్నారు. కెనడాలో ఉంటున్న దాదాపు 14 లక్షల మంది భారతీయుల రక్షణ బాధ్యత కెనడా ప్రభుత్వానిదే. కెనడా వెళ్లిన భారతీయుల్లో అధిక శాతం విద్య, ఉపాధికి వెళ్లినవారే. దౌత్యసంబంధాలు మెరుగుపడే వరకు కెనడాలో ఉంటున్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రాధాన్యత కల్పించాలి

గత దశాబ్దకాలానికిపైగా భారతదేశంలోమహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లను కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం ఈబిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడానికి నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. ఇక ఈ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యి అది చట్టరూపం దాల్చనుంది. దీనివల్ల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు పోటీచేయడానికి అవకాశంలభిస్తుంది. తద్వారా వీరుకూడా రాజకీయాల్లో రాణించవచ్చు. మనదేశ రాజకీయాల్లో ఆడవాళ్ల సంఖ్య కాలక్రమేణా తగ్గుతూ వస్తోంది. దీనివల్ల వీరు ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. కావునా ఈబిల్లు త్వరగా ఆమోదం పొంది వీలైనంత తొందరగా అమలు చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.

-కె.లిఖిత, కొండాపూర్, జనగామ జిల్లా

### వృద్ధులపై దయ చూపాలి

రాష్ట్రంలో వృద్ధులకు కలిగే ఇబ్బందులు సచివాలయం సిబ్బంది తొలగించాలి. ఒక వృద్ధునికి వయసు 60 సంవత్సరాలు దాటే ఉంది. అయితే అతనికి ఆధార్ కార్డులో 59 సంవత్సరాలు అని ఉంది. అందుకే నీకు వృద్ధాప్యపింఛన్ రాదని సచివాలయం సిబ్బంది, వాలంటీర్ అంటున్నారు. సచివాలయం, వాలంటీర్లు తప్పుకాదు. ఇటువంటి పరిస్థితుల్లో మెడికల్ ఆఫీసర్, తహాశీల్దార్‌ల వద్ద వయసు నిర్ధారించే పత్రాలు ఇవ్వాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జి.ఓ.ను జారీ చేసి నకళ్లు పంపాలి.

-ఎస్. శ్రీనివాసరాజు, విజయనగరం జిల్లా

# ఆమోదించినా, మహిళాబిల్లు ఆలస్యమే!

**మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమో దం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేం దుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధి కృత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రా జ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పు డే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజా తంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి.**

బొల్లిముంత సాంబశివరావు

త్వరలో పార్లమెంటుకు జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టింది. బిల్లుపై చర్చ జరుగుతుందని ప్రకటించింది. ఈ బిల్లు ఎన్డీయే ప్రభుత్వానికి మహిళల ఎడల, వారి హక్కుల ఎడల గౌరవానికి నిదర్శనంగా పేర్కొన్నది. ఈ బిల్లు మహిళల కోసమా లేక ఎన్నికల కోసమా అన్నది ప్రజల మనస్సుల్లో ఉన్న అనుమానం. అందుకు ఈ బిల్లు చట్టంగా మారిన వెంటనే అమలుకు నోచుకోకపోవటమే. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అన్న నినాదం వలస పాలనలోనే ముందుకు వచ్చింది. ఉమెన్స్ ఇండియా అసోసియేషన్, ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఇండియా సంఘాలు మహిళల ఓటు హక్కు కోసం డిమాండ్ చేస్తే అదే క్రమంలో కొన్ని సంఘాలు మహిళలకు మాత్రమే కొన్ని సీట్లు ఉండాలని డిమాండ్ చేయగా దాన్ని వ్యతిరేకించాయి. అయినా వలస ప్రభుత్వం 1935లో భారత ప్రభుత్వ చట్టం ప్రొవిన్షియల్ లెజిస్లేచర్లలో 41 రిజర్వు సీట్లు, సెంటర్ లెజిస్లేచర్లలో పరిమిత రిజర్వేషన్లు మహిళలకు కల్పించడం జరిగింది. దీని ద్వారా సంపన్న కుటుంబాలను సంతోషపెట్టి వారి మద్దతు పొందటం కోసం వలస పాలకుల నిర్ణయంగా ఉంది. వీటిలో సంపన్న కుటుంబాల మహిళలే సభ్యులుగా ఉంటారు. అధికార మార్పిడికి ముందు తర్వాత కూడా మహిళలకు చట్టసభల్లో ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. నిరంతరం విప్లవ పార్టీలు, వామపక్ష పార్టీలు మహిళా రిజర్వేషన్ల గురించి డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. 2022 ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక ప్రకారం ప్రపంచంలోని లింగ సమానత్వ సూచిలో భారతదేశం 146 దేశాల్లో 135వ స్థానంలో ఉంది. ఇందుకు నాలుగు ప్రధానాంశాలను పేర్కొన్నది. ఆర్థిక భాగస్వామ్యంలో 143వ స్థానంలో, రాజకీయ సాధికారిత అధికారంలో 48వ స్థానం, విద్యాభ్యాసంలో 107వస్థానంలో, వైద్యరంగంలో 146వ స్థానంలో ఉంది. స్త్రీ, పురుష సమానత్వంలోని పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, నేపాల్ భారతదేశం కన్నా ముందు ఉన్నాయి. భారతదేశంలో లోక్‌సభ స్థానాలు 543. ప్రస్తుతం లోక్‌సభలో 81మంది, రాజ్యసభలో 29 మంది మహిళా సభ్యులు ఉన్నారు. అన్ని రాష్ట్రాల అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలు ఎనిమిది శాతంలోపు ఉన్నారు. 2022 లెక్కల ప్రకారం అమెరికా, ఐరోపా, సహారా ఎడారికి దక్షిణాన ఉండే సబ్ సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో జాతీయ పార్లమెంట్‌లో, ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా మహిళలు ఎక్కువ ఉన్నారు. నేపాల్‌లో 34 శాతం, బంగ్లాదేశ్ 21 శాతం, పాకిస్థాన్ 20 శాతం, భూటాన్‌లో 17 శాతంతో మహిళా ప్రాతినిధ్యంలో భారత దేశం కన్నా మెరుగ్గా ఉన్నాయి. భారతదేశం జనాభాలో 48 శాతం ఉంటే పార్లమెంట్‌లో వారి శాతం 11కాగా, 52శాతం ఉన్న పురుషుల ప్రాతినిధ్యం 89శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా జాతీయ పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్య విషయంలో 1998లో భారత దేశం 95వ స్థానంలో ఉండగా, 2021 నాటికి 148స్థానానికి దిగజారింది. మార్గరెట్ అల్వా నేతృత్వంలోని కమిటీ 1988లో




మహిళా హక్కుల కోసం నివేదిక రూపొందించింది. అందులో అందరికీ ఒకే చట్టం, మహిళల ఆస్తులు, చట్టసభల్లో సీట్లు, లింగ నిర్ధారణ, వరకట్న వేధింపులు వంటి 353 సూచనలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని 73,73 చట్టాల సవరణ ద్వారా గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల మున్సిపల్ కార్పొరేషన్లలో మూడవ వంతు సీట్లు కేటాయింపులు జరిగాయి. మహిళా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు, కమ్యూనిస్టులు మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని నిరంతరం ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో 1996లో భారత పార్లమెంట్‌లో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఆర్థికంగా వెనుకబడిన కులాలకు వారి జనాభాను బట్టి సబ్ కోటా ఉండాలని డిమాండ్ చేశాయి. ఫలితంగా బిల్లు ఆమోదం పొందలేదు. 1998, 1999లో కూడా రాజ్యాంగ సవరణ ద్వారా లోక్ సభలో మహిళలకు మూడింట ఒకవంతు సీట్లు కేటాయించాలనే ఉద్దేశంతో బిల్లులు ప్రవేశపెట్టబడ్డాయి. 108వ రాజ్యాంగ సవరణ బిల్లులో పార్లమెంట్, అసెంబ్లీలో మూడవంతు సీట్లు మహిళలకు కేటాయించాలని, షెడ్యూల్ కులాలు, తెగలకు కేటాయించిన రిజర్వు స్థానాల్లో కూడా ఆవర్గాలకు చెందిన మహిళలకు మూడవ వంతు సీట్లు కేటాయించాలని ఆ బిల్లులో పేర్కొన్నారు. 2010లో యూపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. పార్లమెంట్‌లో వ్యతిరేకత వ్యక్తం కావడంతో బిల్లు ఆమోదం పొందలేదు. 2014 సాధారణ ఎన్నికల సందర్భంగా బిజెపి నాయకత్వాన ఏర్పడిన ఎన్డీయే కూటమి తన ఎన్నికల ప్రణాళికలో పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళలకు రిజర్వేషన్లు 33 శాతం నుంచి 50 శాతంగా ప్రకటించింది. మోడీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలకుపైగా ఎందరు డిమాండ్ చేసినా మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి నోరు మెదపలేదు. కొద్ది రోజుల క్రితం జరిగిన పార్లమెట్ సమావేశాల్లో బిల్లు గురించిన ఊసేలేదు. సమావేశాలు ముగిసిన తర్వాత హఠాత్తుగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశం జరిపి మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడానికి కారణమేమిటి? 1996లో ప్రారంభమైన మహిళా రిజర్వేషన్ ప్రక్రియ 27 సంవత్సరాల తర్వాత పార్లమెంట్ ఆమోదం పొందడం పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నది. బిల్లులో మైనార్టీలకు, ఒబిసిలకు ప్రత్యేక రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రతిపక్షాలు విమర్శించాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మహిళా బిల్లును తమతమ ఖాతాల్లో వేసుకుని లబ్ధిపొందడానికి పోటీపడ్డాయి. బిల్లు ఆమోదం పొందినా వెంటనే అమలు సాధ్యం కాదని ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికలు అయిన తర్వాతే బిల్లు అమలు ఎప్పటి నుంచి ఎలా అమలు జరిగేది ప్రకటిస్తామని చెప్పింది. అవసరమైతే బిల్లులో మార్పులు చేస్తామని పేర్కొంది. ఈ నిర్ణయం ఆందోళనకరమైంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎన్డీయే కూటమి రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేస్తుందన్న నమ్మకం లేదు. వ్యవసాయ మూడు చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన ఆచరణలో పెడుతున్నది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందడంతోనే మహిళల సమస్యలు పరిష్కారమైనట్లు కాదు. అది ఒక డిమాండ్‌ను సాధించుకోవడం మాత్రమే. నేటి భారత అర్థభూస్వామ్య వ్యవస్థలో స్త్రీ విలాస వస్తువుగా, పిల్లలను కనేందుకు మాత్రమే చూడబడుతున్నది. భారత పవిత్ర రాజ్యాంగంలో స్త్రీ, పురుష సమానత్వం గురించి చెప్పినా అది ఎక్కడా అమలు జరగడం లేదు. అన్నిట్లోనూ వివక్షకు గురవుతున్నారు. పురుషాధికృత కొనసాగుతూనే ఉంది. అర్థభూస్వామ్య సంస్కృతి, సామ్రాజ్యవాద విషసంస్కృతి, దోపిడీ పీడనల నుండి బయటపడినప్పుడే స్త్రీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అది నూతన ప్రజాతంత్ర వ్యవస్థ ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు మహిళలందరూ ఉద్యమించాలి. ●

# షాపింగ్ మాల్స్‌తో చిరువ్యాపారుల బతుకులు వెలవెల

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

ఇటీవలకాలంలో మహానగరాలతోపాటు జిల్లాస్థాయి పట్టణాలలో కూడా షాపింగ్ మాల్స్ అనేకం వివిధ బ్రాంచీలతో విస్తరిస్తున్నాయి. దీనికితోడు ఇంటర్నెట్ సర్వీస్‌ల విస్తరణ పెరగడంతో బహుళజాతి సంస్థలు రంగప్రవేశం చేశాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో వినయోగదారుల అవసరాలు తీర్చడానికి రీటైల్ రంగంలో అడుగుపెట్టాయి. క్రమంగా నానాటికీ విస్తరిస్తూ లక్షల మిలియన్ చదరపు అడుగులతో ఈ షాపింగ్ మాల్స్ పెద్ద, పెద్ద అడుగులతో విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా షాపింగ్ మాల్స్‌కు ఎనలేని డిమాండ్ పెరుగుతుంది. వీటి పెరుగుదలకు అడ్వర్‌టైజ్‌మెంట్ సంస్థల యాడ్స్, హోర్డింగ్‌లు, టివి ప్రకటనలు, వివిధ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఆన్‌లైన్ వ్యాపార ప్రకటనలు ఇతోధికంగా తోడ్పడుతున్నాయి. మనదేశంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఈ షాపింగ్ మాల్స్ కల్చర్ కూడా బాగా పెరుగుతుంది. వీటిని ఏర్పాటు చేయడానికి జాతీయ, అంతర్జాతీయసంస్థలు పోటీలు పడుతున్నాయి. 2027నాటికి మనదేశంలో ఏడు మెట్రోనగరాల్లో షాపింగ్ మాల్స్‌కు డిమాండ్ 43 శాతం వరకు పెరిగే అవకాశం ఉన్నదని జోన్స్‌లాంగ్ లా సేల్ (జెఎల్‌ఎల్) ఇండియా తాజాగా వెల్లడించింది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబాయి, పూణె, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ నగరాల్లో ప్రస్తుతం 89 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ఉన్నాయి. వచ్చే ఐదేళ్లలో కొత్తగా మరో 38 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ అందుబాటులోకి రానున్నాయి. వీటిలో దేశరాజధాని ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోనే 28 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ ప్రస్తుతం అందుబాటులో ఉంది. కాగా 2027 నాటికి కొత్తగా మరో 11.6 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే బెంగళూరులో 4.97 మిలియన్ చదరపు అడుగులు, చెన్నైలో 6.23 చదరపు అడుగులు, హైదరాబాద్‌లో 5.48 మిలియన్ చదరపు అడుగులు, కోల్‌కతాలో 2.98 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో మాల్స్ రాబోతున్నాయని పేర్కొంది. అలాగే ఆర్థిక రాజధాని ముంబైలో 2.5 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్స్ రానున్నాయి. అలాగే పూణేలో కూడా 2.32 మిగిలిన చదరపు అడుగుల్లో ఏర్పాటు చేయబోతున్నారు. ఇలా దేశీయ రిటైల్‌రంగం దినదినాభివృద్ధిని నమోదు చేసుకుంటూ ముఖ్యంగా కస్టమర్లకు నూతన షాపింగ్ అనుభవం కల్పించడానికి



యజమానులు ప్రత్యేకదృష్టిని సారిస్తున్నారని జెఎల్‌ఎల్ పేర్కొన్నారు. అయితే పాశ్చాత్యీకరణ, నగరీకరణ విస్తరణతో ఈ షాపింగ్ మాల్స్ సంఖ్య విపరీతంగా పెరుగుతున్నాయి. మొదట్లో మహానగరాల్లో కార్పొరేట్ నగర పరిధిలో స్థాపించబడి సమాజంలో ఆర్థికంగా, ఉన్నతవర్గాల ప్రజలకు మాత్రమైన అందుబాటులో ఉండేవి. క్రమంగా ఇవి ఎగువ, దిగువ, మధ్యతరగతి ప్రజలను కూడా విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ దాదాపు దొరకని వస్తువు లేదు. అన్ని రకాల వస్తువులు, గృహసామాగ్రి, పరికరాలు, పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులు, కిరాణం సామాగ్రి ఒకే చోట ప్యాకింగ్ చేసిలభిస్తున్నాయి. ఎసి, రంగు రంగు దీపాల వెలుగులో ఆకర్షణీయంగా పరిసరాలు ఉంటాయి. క్యాష్‌క్రెడిట్, డెబిట్‌కార్డులతో వస్తువులు కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పేమెంట్ చేయవచ్చు. ఒకే వస్తువు అనేక రంగుల్లో, సైజుల్లో, వివిధ మోడల్స్‌లో వివిధ బ్రాండ్ కంపెనీల ఉత్పత్తులు విరివిగా దొరుకుతాయి. ప్రతి వస్తువుపై నిర్ణీతధర ఉంటుంది. కొన్నింటిపై డిస్కౌంట్‌లు కంపెనీలు ప్రకటించేవి పరిమితకాలానికి లభిస్తాయి. ధరలవిషయంలో వినియోగదారుడి బేరసారాలకు అవకాశం లేదు. ఒక వస్తువు కొనడానికి పోయిన వినియోగదారులు షాపింగ్ మాల్ మాయాజాలంలో చిక్కుకొని ఏదోఒకవస్తువును తనకు ప్రస్తుతం అవసరం లేకున్నా భవిష్యత్తులో అవసరంరాబోతుందా అన్నభ్రమలోపడి కొనేస్తాడు. ఒకప్పుడు షాపుయజమానితో వినియోగదారునికి మానవసంబంధాలు ఉండేవి. పరస్పర నమ్మకం, రుణసౌకర్యం ఉండేవి. పల్లెల నుండి పట్టణాల ఇరతరాష్ట్రాలలో పలుపేర్లతో పిలవబడే వ్యాపారులు ఉండేవారు. వారు తరతరాలుగా ఒకే కులం వారు వ్యాపారాలు చేసేవారు. కొద్దిపాటి లాభాలతో నాణ్యమైన సరుకును అమ్మేవారు. వ్యాపారికి, వినియోగదారునికి శాశ్వతమానవ సంబంధాల బంధం ఉండేది. ఈషాపింగ్ మాల్స్ వల్ల ఆన్‌లైన్ కొనుగోళ్ల వల్ల మనదేశంలో సంప్రదాయబద్ధంగా తమ దుకాణాలకు కిరాయిలుచెల్లించి వ్యాపారంచేసుకొనే కోట్లాది మంది పేద, మధ్యతరగతి, చిన్న కిరాణం వ్యాపారులు నష్టపోతున్నారు. వారిపై ఆధారపడిన చిరుఉద్యోగులు ఎకౌంటెంట్లు గుమస్తాలు, ఇతర చిన్నపాటి ఉద్యోగులు ఇప్పుడు వ్యాపారాలు లేక వీధినపడ్డారు. ఈ జిఎస్టీ వంటి పన్నుల విధానంకూడా జిల్లా, మండల, గ్రామాలలో ఉండే చిరు వ్యాపారులను బాగా కృంగదీసింది. కొనుగోళ్లు బాగాదెబ్బతిన్నాయి. షాపులకిరాయి పెరిగింది. గుమస్తాల కనీస వేతనాలు కూడా వ్యాపారులకు భారమైంది. దానితో నలుగురు గుమస్తాలతో నడిచేషాపులు ఒకరితో సరిపెట్టుకునే స్థితివచ్చింది. ఇలా ఎన్నోకోట్ల మందిని, వారి కుటుంబాలను పోషించిన వ్యాపారసంస్థలు ఈ విదేశీ, స్వదేశీ షాపింగ్ మాల్స్‌ల విస్తరణ పెను తుఫాన్ హోరులో కొట్టుకుపోతున్నాయి. మనదేశ ఆర్థిక వ్యవస్థకు మూలమైన ఈ సంప్రదాయ వ్యాపారులను కాపాడే బాధ్యత కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ●

# రైతుల జీవితాలతో ఆటలాడొద్దు!

డా.యం.సురేష్ బాబు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత రెండు రోజుల్లో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గత జనవరి నెల నుండి సుమారు 76 మంది రైతులు అప్పుల ఊబిలో చిక్కి, బలవన్మరణాలకు పాల్పడ్డారు. లక్షలలో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని సతమతమవుతున్నారు. వ్యవసాయం దండగ అని భావించి పొలాలను బీడుపెట్టి కూలీ పనులకు, బేల్దార్ పనులకు వెళ్తున్నారు. ఆలస్యమైన వర్షాలు, అలాగే తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా నిరాశకు గురయ్యారు. దీనివల్ల రైతు ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి. రైతు ఆత్మహత్యలు పత్తి, వేరుశనగ, వరి వంటి కొన్ని నిర్దిష్ట పంటలకు లేదా కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాదు. అన్ని జిల్లాల్లో వ్యాపించి, అన్ని రకాల పంటలు పండించే రైతులు ఏదో ఒక ఆర్థిక ఇబ్బంది కారణం చేత ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతులు, రైతుకూలీల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర 4064 బలవన్మరణాలతో మొదటిస్థానంలో ఉంది. ఈ జాబితాలో 1065 ఆత్మహత్యలతో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో, 889 ఆత్మహత్యలతో తెలంగాణ నాలుగోస్థానంలో ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వందలాది మంది రైతుల ఆత్మహత్యలు నమోదయ్యాయి. రైతు చనిపోతే రూ.7 లక్షలు అన్న జగన్ సర్కారు బతికి ఉండగా ఎందుకు పట్టించుకోరు? గత కొన్నేళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉంటున్నాయి. వాటిని నివారించేందుకే తెలంగాణలో 2018లో కెసిఆర్ ప్రభుత్వం రైతుబంధు పథకం ప్రవేశపెట్టింది. 2019లో ఆంధ్రప్రదేశ్ రైతు భరోసా పథకం ప్రవేశపెట్టింది. ప్రభుత్వ చర్యల కారణంగా గత యేడాది రైతుల ఆత్మహత్యలు తగ్గాయని తెలంగాణ మంత్రులు చెబుతున్నా వాస్తవ పరిస్థితి వేరుగా ఉంది. రైతుబంధు, బీమా పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయడం, సకాలంలో విత్తనాల సరఫరా, మద్దతు ధరకే పంటలను కొనుగోలు చేయడం, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించని కారణంగా రైతుల ఆత్మహత్యలు తగ్గాయి. ఆంధ్రప్రదేశ్‌లోరైతులకు ప్రతికూల పరిస్థితి కొనసాగుతోంది. గత నాలుగు సంవత్సరాలుగా సూక్ష్మ బిందు సేద్యానికి, డ్రిప్, స్ప్రింక్లర్, మల్చింగ్ షీట్ ఇతర ఉపకరణాలకు నయాపైసా కేటాయించలేదు. లక్ష లోపు రుణాలకు వడ్డీ మాఫీ చేశారు. దీనికితోడు కేంద్రం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక పథకాలకు మద్దతు తెలుపుతున్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు



బిగిస్తున్నారు. భూమి లేని కౌలు రైతులకు, ఆదివాసీ ప్రాంతాల రైతులకు రైతుబంధు, రైతుబీమా అమలు కావడం లేదు. మహిళా రైతులను రైతులుగా గుర్తించడం లేదు. కౌలురైతులు, పోడు రైతులను గుర్తించి వారికి రైతుబంధు, రైతుభరోసా ఇవ్వగలిగి, బీమా పథకం వర్తింపచేస్తే రైతు ఆత్మహత్యలు మరింత తగ్గుతాయని ప్రజాసంఘాలు అభిప్రాయపడుతున్నాయి. వ్యవసాయ కూలీలకు సమగ్ర సాంఘిక సంక్షేమ పథకం అమలు చేయాలి. ఈ కుటుంబాలకు కూడా బీమా పథకం అమలు చేయాలి. నూతన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం మూలాధారం. వ్యవసాయరంగంలో పరిశోధనలు, అభివృద్ధిలో పెట్టుబడులు పెంచడం, వ్యవసాయవిస్తరణకు ఆ వ్యవస్థ బలోపేతం చేయడం, పండించిన పంటకు మద్దతు ధర కల్పించడం, నిల్వసామర్థ్యం పెంచడం వంటి చర్యలు తీసుకోవాలి. రైతుకు మెరుగైన జీవితం గడపడానికి అవసరమైన ద్రవ్యాన్ని ఇచ్చేది గిట్టుబాటు ధర కానీ మార్కెట్లో ధరలు పడిపోయి రైతుతీవ్రంగా నష్టపోయే పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు కొంత సహాయం లేదా వెసులుబాటు కల్పించే నిమిత్తం మద్దతు ధరను ప్రకటిస్తుంది. ఇది గిట్టుబాటు ధరకాదు. ప్రజలకు ఆహారాన్ని అందించడానికి రైతులు శ్రమపడుతున్నారు. రైతు శ్రమను, కష్టాన్ని ప్రభుత్వం, సమాజం గుర్తించాలి. వ్యవసాయం రైతుకు గిట్టుబాటు కావాలి. అభివృద్ధి చెందిన దేశాలు వ్యవసాయరంగానికి పెద్దఎత్తున ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ఇస్తున్నాయి. దేశంలో అన్ని రకాలుగా వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ రైతులు అష్టకష్టాలు పడుతున్న వారిని అన్ని రంగాల్లోనూ సంపూర్ణంగా ఆదుకోవడానికి ప్రభుత్వ విధానాలు, చట్టాలు సవరణలు చేయాల్సిన అవసరం ఉంది. సాగు వ్యయం భారీగా పెరిగింది. పోషకాహార ఆధారిత సబ్సిడీపథకం ప్రవేశపెట్టిన తర్వాత ఎరువుల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గత యేడాది కాలంలో డిఎపి ఎరువుల ధర రెండింతలు పెరిగింది. అంతేకాకుండా గత ఐదేళ్లలో విత్తనాల ధరలు వందశాతం పెరిగాయి. వర్షాధార ప్రాంతాల్లో రైతులు మునిగిపోతున్న బోర్‌వెల్‌ల కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేశారు. అన్ని పంటల సాగు ఖర్చు పెరగడం, నాన్-రిమ్యునరేటివ్ ధరలు, నిలకడలేని పంట విధానాలు, ఉత్పత్తి పద్ధతులు, వర్షాధార ప్రాంతాల్లో పత్తి, ఇతర వాణిజ్య పంటల మోనో-క్రాపింగ్ ఆధారపడడం, సంస్థాగత రుణం వంటి రైతులకు మద్దతు వ్యవస్థలు లేకపోవడం, కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడంతో రైతులు నానా కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యగా కనీసం గత మూడేళ్లలో పంటనష్టపోయిన రైతులందరినీ గుర్తించి, కౌలు రైతులను కలుపుకుని ఎకరాకు కనీసం రూ.15వేలు పరిహారం అందించాలి. ప్రభుత్వం వెంటనే పంటనష్టాన్ని అంచనా వేసి ఎలాంటి జాప్యం లేకుండా అందచేయాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గుంటూరు వార్త



## త్రికోటేశ్వరుని ఆలయానికి వెండి వస్తువుల బహూకరణ

నరసరావుపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామికి దాతలు వెండి పళ్ళెం, వెండి చెంబును బహూకరించారు.



ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు దాతలు కాకుమాను బాలహనుమంతారెడ్డి తెలిపారు. తమ కుటుంబంలో జరిగిన శుభకార్యాన్ని పురస్కరించు కొని ఇటువంటి దైవ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దాతలను ఆయన అభినందించారు. త్రికోటేశ్వరస్వామి వారి దీవెనలు బాల హనుమంతారెడ్డి కుటుంబసభ్యులకు లభించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. సుమారు కేజీ వెండి స్వామివారికి అందజేసిన వస్తువుల తయారీలో వినియోగించడం జరిగిందని, వాటి విలువ రూ.70 - 80 వేల వరకు ఉంటుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి, ఆలయ మేనేజర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా ముస్లిం మైనార్టీల దీక్షలు

వినుకొండ, సెప్టెంబర్21, ప్రభాతవార్త: మాజీ సీఎం చంద్రబాబునాయుడును అక్రమ కేసులో అరెస్ట్ చేసిన వైకాపా వచ్చే ఎన్నికల్లో భూస్థాపితం కావడం ఖాయమని మాజీ శాసనమండలి ఛైర్మన్ షరీఫ్ అన్నారు. తెదేపా అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబునా యుడు అక్రమ అరెస్ట్‌కు



నిరసనగా పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక స్థూపం సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 9వ రోజు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ శాసనమండలి ఛైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక ఇటువంటి తప్పుడు కేసులు బనాయించడం ప్రజాస్వామ్యం కాదన్నారు. చంద్రబాబుకు అండగా ముస్లిం సమాజం పోరాడుతుందన్నారు. అనంతరం జీ.వీ మాట్లాడారు. అరాచక పాలన చేస్తున్న వైకాపాకు ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ముక్తాక్ అహ్మద్, షమీం, పఠాన్ ఆయూబ్‌ఖాన్, సౌదాగర్‌జానీ, సిద్దయ్య, అజీజ్, ఖాసీం, కరిముల్లా, పరేషా, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల ఘర్షణ

### --నలుగురికి తీవ్ర గాయాలు: ఒకరి పరిస్థితి విషమం

మేడికొండూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని వెలవర్తిపాడు గ్రామంలో గురువారం రాత్రి రెండు కుటుంబాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది, ఈ సంఘటనపై సేకరించిన వివరాల మేరకు గ్రామంలోని మన్నవ పుల్లయ్య కుటుంబీకులకు మన్నవ చిన్నబాబు



కుటుంబీకులకు మంగళవారం నగదు విషయంలో మనస్పర్థలు వచ్చాయి. ఈ విషయమై చిన్న గొడవ జరగడంతో ఇరువర్గాల వారు మేడికొండూరు పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదులు చేసుకున్నారు. పోలీసు వారు ఇరువర్గాల వారిని మందలించి రాజీ కుదిర్చి పంపించినారు. గురువారం రాత్రి 9గంటల సమయంలో ఒకవర్గం వారు రెండోవర్గం వారిని కవి వ్వంచే ప్రయత్నం చేయగా, అంతటితో రెండు వర్గాల వారు మారాణాయుధాలైన కత్తులు, గొడ్డళ్ళతో దాడులకు దిగినారు. ఈ ఘర్షణలో కొందరికి తీవ్రగాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మేడికొండూరు సిఐ వాసు తన సిబ్బందితో సంఘటన జరిగిన ప్రదేశానికి హుటాహుటిన రావడంతో పరిస్థితి అదుపులోనికి వచ్చింది.

## 'మచ్చలేని నేత చంద్రబాబు'

మేడికొండూరు, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడని పేరేచర్ల గ్రామ సర్పంచ్ దేవరకొండ రాజ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని పేరేచర్ల గ్రామంలో గురువారం తాడికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు



నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడ్ని అక్రమంగా అరెస్టు చేయడం మంచి పరిణామం కాదని, రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ని ప్రజలెవరు నమ్మే విధంగా లేరని చంద్రబాబును విడుదల చేసేవరకు మా ఈ పోరాటం ఆగదని రాజ్‌కుమర్ హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ సభ్యులు శివన్నారాయణ, తాడికొండ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, గడ్డం విజయలక్ష్మి, మానకొండ వెంకాయమ్మ, ఉప్పుటూరి క్రిస్పిల్లా, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరిగా ప్రజల్లోకి : బిసివై అధ్యక్షుడు

మంగళగిరి, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ అధికారంలోనికి రావాల్సిన అవసరం వచ్చిందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే సదుద్దేశ్యంతో తమ పార్టీ ఆవిర్భవించిందని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ స్పష్టంచేశారు. మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్‌లో గురువారం భారత చైతన్య యువజన పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. తొలుత బిసివైపీ అజెండా, మానిఫెస్టోలను



ప్రవేశపెట్టి ఆమోదించారు. రామచంద్రయాదవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని ఇంటింటికి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఏ విధంగా పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను తీసుకెళ్ళాలో కార్యాచరణ రూపొందించామన్నారు. ఇంటింటికి సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్నామని, కోటి మంది సభ్యత్వమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి ఉచిత సభ్యత్వం అందిస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసే, ప్రజలందరికి అభివృద్ధి జరిగే విధంగా బిసివైపి మ్యానిఫెస్టో రూపొందించామని రామచంద్ర యాదవ్ స్పష్టంచేశారు. పార్టీ కమిటీల విషయంలో కీలక అడుగు పడిందన్నారు. త్వరలో జిల్లాల వారీగా బిసివైపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు . కోటి మంది పార్టీ సభ్యత్వాలను పూర్తి చేయాలనే లక్ష్యంతో 90రోజుల మెంబర్‌షిప్ డ్రైవ్ ప్రారంభించామని రామచంద్ర యాదవ్ తెలిపారు. అనంతరం డిసెంబర్‌లో జిల్లాల సారథులు, జిల్లాల నాయకులతో సమావేశాలు నిర్వహించి పార్టీ జెండా, అజెండాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే కారాచరణ ఉంటుందన్నారు. 175నియోజకవర్గాల్లో బిసివైపి ఒంటరిగా పోటి చేస్తుందని అన్నారు. పెద్దసంఖ్యలో బిసివైపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలాలకు ఈకేవైసి చేయించుకోవాలి

రేపల్లె, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : రైతులందరూ ఈ నెల 30వ తేదీలోపు తమ పొలాలను ఈ క్రాప్‌బుకింగ్, ఈకేవైసి చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వ్యవసాయశాఖ పంచాయితీరాజ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని క్షేత్ర స్థాయి సిబ్బంది మొత్తం పంటసాగు చేస్తున్న ప్రతి ఎకరాను పంట నమోదు చేయాలని సూచించారు. ఈకేవైసి నూరుశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పియం కిసాన్ ఈకైవేసి చేయించుకోనివారు ఈ నెల 30వ తేదీలోపు ఈకైవైసి చేయించుకోవాలని సూచించారు. ఈకైవేసి చేయించుకునేవారికి వచ్చేనెల రూ.2వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలియచేశారు. ఎడిఎ సహ్యాద్ అసర్‌హుస్సేన్, మండల వ్యవసాయశాఖాధికారి వాగోలుబుస్సు, రేపల్లె మండల ఎంపిడిఒ శివపార్వతి, ఎఈవో, విఏఏ, ఎంపిఈఒ పాల్గొన్నారు.

# నిమజ్జనంలో అపశృతి: ఇద్దరు యువకుల మృతి

రేపల్లె, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :వినాయక నిమజ్జనంలో అపశృతి జరిగింది. పోలీస్, రెవెన్యూ, ఫైర్‌సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో ఇరువురు యువకులు నిండు ప్రాణాలు నీటిపాలయ్యాయి. బాపట్ల జిల్లా రేపల్లె మండలం పెనుమూడి వద్ద ఉన్న కృష్ణానదిలో గురువారం తెల్లవారుజామున ఈ విషాద సంఘటన జరిగింది. వివరాలలోకి వెళ్లితే పట్టణంలోని 24వ వార్డు నేతాజి నగర్ కాలనీవాసులు వినాయకచవితి సందర్భంగా విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. మూడవరోజు బుధవారం రాత్రి వినాయక నిమజ్జనంలో భాగంగా ఊరేగింపుతో బయలుదేరారు. ఊరేగింపు పెనుమూడి కృష్ణానదికి చేరేసరికి గురువారం తెల్లవారుజామున 3 గంటలైంది. ఆ సమయంలో ట్రాక్టర్‌లో ఉన్న విగ్రహాన్ని నదిలో నిమజ్జనం చేస్తుండగా ప్రమాదవశాత్తు వినయకుమార్, వెంకటేశ్వర్లు అనే యువకులు విగ్రహంతో పాటు నదిలో పడిపోయారు. గమనించిన స్నేహితులు రక్షించేందుకు ప్రయత్నం చేసేలోపే నదిలో మునిగిపోయి మృతి చెందారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందచేశారు.

## యూనిసెఫ్ సహకారంతో యువతకు ప్రత్యేక కోర్సు

### - రైట్ స్కిల్స్‌పై ఆన్‌లైన్‌లో శిక్షణ: బిసిడిఇ ద్వారా అమలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు21, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో యూనిసెఫ్ సహకారంతో బోర్డ్ ఫర్ కమ్యునిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బిసిడిఇ) ద్వారా పాస్‌పోర్ట్ టు ఎర్నింగ్ (పి2ఈ) పేరుతో ప్రత్యేక కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రోగ్రాం ఏపి ఉన్నతవిద్యా మండలి ఆద్వర్యంలో గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వేదికగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో బిసిడిఇ ఛైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్, ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్



ఆచార్య కె.హేమచంద్రారెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువతకు విలువైన విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను అందించేందుకు పి2ఈ ఆన్‌లైన్ కార్యక్రమం రూపొందించినట్లు పేర్కొన్నారు. యూనిసెఫ్ సంస్థ భాగస్వామ్యంతో విద్య సానుకూల సామాజిక మార్పుకు దోహదం చేసేలా, అసంఖ్యాక వ్యక్తుల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు బిసిడిఇ పనిచేస్తుందన్నారు. ఆచార్యహేమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉన్నతవిద్యలో నాణ్యతను పెంచడానికి, మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడానికి, నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడానికి ఉన్నతవిద్యా మండలి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. యూనిసెఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ఛీఫ్ జెలలెం బిర్హాను టాఫెసె, వర్సిటీ బిసిడిఇ కోఆర్డినేటర్ ఆచార్య కె.సునీత, అసిస్టెంట్ కోఆర్డినేటర్ విజయ కిషోర్, యూనిసెప్ కన్సల్‌టెంట్ టి.సుదర్శన్, బిసిడిఇ సిఇఒ ఆచార్య ఎంఎల్‌ఎస్ దేవకుమార్, యూనిసెప్ ఎడ్యుకేషనల్ స్పెషలిస్ట్ శేషగిరి మధుసూదన్, యూనిసెప్ న్యూఢిల్లీ పి2ఇ ప్రతినిధి భరత్‌కుంద్రా, పల్లవ్ తివారీ, ఉన్నతవిద్యా మండలి సమన్వయకర్త దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం హర్షణీయం



గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త : ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపటం హర్షణీయమని, ఎన్నో అవమానాలను, అవహేళనలను అవాంతరాలను అధిగమించి పట్టుదలతో భారత మహిళాలోకం సాగించిన పోరాట ఫలితమే ఈ బిల్లు అని అవగాహన మహిళా సభ్యులు బిల్లును స్వాగతిసూ్త అన్నారు. సమావేశంలో మహిళా సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర నాయకులు, రచయిత్రి పోగుల విజయశ్రీ మాట్లాడుతూ పార్లమెంట్ నూతన భవనంలో ప్రవేశపెట్టిన ఆమోదం పొందిన తొలిబిల్లుగా నారీశక్తి వందన్ అభినియం -2023 నిలిచిందన్నారు. సమావేశంలో మహిళా గాయకురాలు విజయమాధవి ,రచయిత్రి ఎవికె సుజాత, రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ తదితరులు ప్రసంగించారు.

## 'మహిళా బిల్లు ఎన్నికల ఎత్తుగడలో ఒకభాగం '

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త : మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయ ఎత్తుగడలో భాగమేనని ఇద్వా వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామికవేత్త గోళ్లమూడి రాజసుందరబాబు పేర్కొన్నారు. స్థానిక అంకమ్మనగర్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయ ప్రాంతంలో ఇద్వా మహిళలతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ గతంలో రాజ్యసభలో పెట్టిన మహిళా బిల్లును నేడు హడావిడిగా ఎన్డీఏ ప్రభుత్వం బయటికి తీసి తామోదు మహిళలను ఉద్ధరిస్తున్నట్లు ప్రవర్తించడం తగదన్నారు. ప్రజలు మోసపూరిత వాగ్ధానాలతో మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. మణిపూర్ రాష్ట్రంలో మహిళల పట్ల జరిగిన అకృత్యాలను కప్పిపుచ్చేందుకే మహిళా బిల్లును తాత్కాలికంగా తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైకాపా గల్లంతు ఖాయం : పత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబర్21, ప్రభాతవార్త: ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు టిడిపి సిద్ధంగా ఉందని, రాష్ట్రానికి ఒక్క మంచిపనికూడా చేయని వైసిపి గల్లంతు ఖాయమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం టిడిపి కార్యాలయలో 9వరోజు నిర్వహించిన దీక్షా శిబిరంలో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇకపై వైసిపి నాయకులు ఏ భాషలో మాట్లాడితే వారికి అదేభాషలో సమాధానం పంపిస్తామని హెచ్చరించారు. చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్ట్‌చేశారని దేశమంతా కోడైకూస్తుందన్నారు. అధికారం ఉంది కదా అని ఏ తప్పుడు కేసులైనా పెట్టవచ్చని, ఎంతటి స్థాయి వారినైనా జైలులో



పెట్టవచ్చునని జగన్ భావిస్తున్నాడని ప్రత్తిపాటి మండిపడ్డారు. రాజకీయ పగ, ప్రతీకారాలకు ప్రభుత్వ వ్యవస్థలను ఎంత దారుణంగా దుర్వినియోగం చేయవచ్చుననే దానికి జగన్ ఒక ఉదాహరణగా నిలిచారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. ఈ దుర్మార్గపు చర్యలను దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు అరెస్ట్‌తో మనస్తాపం చెంది ఎంతోమంది టిడిపి అభిమానుల గుండెలు ఆగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత వైసిపి ఎమ్మెల్యేలు ఎవరూ గెలిచే పరిస్థితి లేదని ఆ పార్టీ కూడా కనపడదు అని ప్రత్తిపాటి అభిప్రాయబడ్డారు. చంద్రబాబు త్వరగానే జైలునుంచి బైటకు వస్తారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపిగెలుపు ఖాయమని, అదేవిధంగా చంద్రబాబు సిఎంకావడం ఖాయమని ప్రత్తిపాటి ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన కూటమికి స్పష్టమైన ఆధిక్యం రాబోతుందని సీ ఓటర్ సర్వేలోనూ తేటతెల్లమైందని అన్నారు. నిరాహారదీక్షకు సిపిఐ నాయకులు, రాష్ట్ర మైనారిటి సెల్ నాయకులు ముస్తాక్ అహ్మద్ తదితరులు రిలేనిరాహారదీక్షకు సంఘీభావం తెలిపారు. రిలేనిరాహారదీక్షలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో హనుమాన్‌ఛాలీసా పారాయణం చేపట్టారు. మేము సైతం బాబుకోసం అంటూ చంద్రబాబు క్షేమం కోరుతూ చిలకలూరిపేట మండలం గొట్టిపాడు, ఈవూరివారిపాలెం, నాగబైరువారిపాలెం, మిట్టపాలెం తెలుగుమహిళలు హనుమాన్ ఛాలీసా పఠనం పఠించారు. నియోజకవర్గ పరిశీలకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, ఇనగంటి జగదీష్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, యడ్లపాడు మండల అధ్యక్షుడు కామినేని సాయిబాబు, నాగబైరు ఆంజనేయులు, ఈవూరి బ్రహ్మానందం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23న అక్కినేని శతజయంతి వేడుక

### --అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్



గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త : కీర్తిశేషులు నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలు ఈనెల 23వ తేది స్థానిక శ్రీ వేంకటేశ్వర విజ్ఞానమందిరంలో ఘనంగా జరుపుతున్నట్లు అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తోటకూర ప్రసాద్ పేర్కొన్నారు. వివిధ రంగాల్లో లబ్ధప్రతిష్టులైన ప్రముఖులకు అవార్డుల ప్రధానం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డాక్టర్ అక్కినేని కుటుంబ సభ్యులు, సినీ గేయ రచయిత భువనచంద్ర, మాటల రచయిత బుర్రసాయి మాధవ్, వేద కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి తదితరులు పాల్గొంటారన్నారు. ప్రముఖ సాహిత్య పరిశోధకులు పారా అశోక్‌కుమార్ రచించిన 'అక్కినేని 100' (శత వసంతాల అక్కినేనికి చిత్రాంజలి) పుస్తకావిష్కరణతో పాటు పద్మశ్రీ అన్నవరపు రామసా వ్వమి, డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, ప్రముఖ నవలా రచయిత్రి లల్లాదేవి, మనసు ఫౌండేషన్ ఎంబి రాయుడు, చిత్రకళాకారుడు రాపర్ల వినోద్ చౌదరి తదితర ప్రముఖులకు పురస్కార ప్రధానోత్సవం జరుగుతుందన్నారు.

# ప్రత్తి రైతులు,వ్యాపారస్తుల సమన్వయంతోనే రాష్ట్రం సుభిక్షం

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : రాష్ట్రంలో మిగతా ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో మెరుగైన ప్రత్తిపంటల ఫలసాయంతో రైతులు, వ్యాపారస్తులు అత్యధిక ఆదాయం పొందుతుంటే కృష్ణా గుంటూరు జిల్లాల రైతులు నాణ్యత ప్రమాణాలపై దృష్టి సారించకపోవడం వల్ల నష్టాలకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ మరియు ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్ అధికారిణి కె.సునీత ఐఏఎస్ ఆవేదన వ్యక్తంచేశారు. సా ్థనిక లక్ష్మీపురం కాటన్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏపి కాటన్ అసోసియేషన్, స్పిన్నింగ్ అండ్ జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్, రైతులతో ముఖాముఖి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ సునీత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సారథ్యంలో వ్యవసాయం లాభసాటిగా చేసేందుకు అన్ని రకాల కృషి జరుగుతుందని చెప్పారు. ప్రత్తి సరఫరా చేయడంలో జిన్నింగ్ ప్లాస్టిక్ బ్యాగుల్లో వాడటం వల్ల నాణ్యత తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతునా ్నరన్నారు. గుజరాత్, హర్యానా, పంజాబ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక వంటి రాష్ట్రాల్లో రైతులు లూజు లేదా కాటన్ బ్యాగుల్లో అందించడం ద్వారా లాభాలు ఆర్జిస్తున్నారని చెప్పారు. ప్రత్తి పండించే విధానంలో సుస్థిర వ్యవసాయమే సుదీర్ఘ కాలం పండించే అనుకూల పరిస్థితులపై రైతులు శ్రద్ధ కనబరచాలని కోరారు. స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్



రాష్ట్ర అధ్యక్షులు లంకా రఘురామిరెడ్డి మాట్లాడుతూ రైతులను చైతన్యవంతం చేయడం కోసం ప్రభుత్వం ప్రజా ప్రచారంమాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా రైతులకు అనేక విధాలుగా ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. బెటర్ కాటన్ ఇనిషియేటివ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళీ మాట్లాడుతూ జిని ్నంగ్ మిల్స్ నేరుగా రైతులకు కాటన్ బ్యాగులను పంపిణీ తిరిగి రాబట్టుకునే విధానం మేలు కలుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కాటన్ బ్యాగులు వినియోగించే విధానం గురించి రైతులకు అవగాహన కలగచేశారు. ఏపి కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో కార్యదర్శి కొర్రపాటి రామారావు, గౌరవాధ్యక్షులు గోరంట్ల పున్నయ్య చౌదరి, రైతు నాయకులు మేకల లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, కాటన్ అసోసియేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## గణేషుని లడ్డూ ప్రసాదం వేలంపాటలు

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : స్థానిక రాజేంద్రనగర్ 2వలైను యాగంటి కాజిల్ అసోసియేషన్ 9వ గణపతి మహోత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించి బుధవారం డప్పు వాయిద్యాలతో సంబరంగా అమరావతి కృష్ణానదిలో నిమజ్జనానికి బయలుదేరారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.బి.నందికేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ కె.వి.రమణ, కార్యదర్శి వై.రమణల ఆధ్వర్యంలో వినాయకుడికి విశేషపూజలు జరిగాయి. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు విశేష అన్నప్రసాద వితరణ జరిగింది. కృష్ణారావు దంపతులు లడ్డును వేలంలో రూ.10వేలకు పాడుకున్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



తెనాలి, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల యొక్క ప్రజారోగ్యం కొరకు పోరాడే పారిశుద్ధ్య కార్మికులకు గురువారం కొత్తపేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో శ్వాసకోశ, చర్మసంబంధ వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇండియన్ స్వచ్ఛతా లీగ్ ఫోగ్రాం ద్వారా నిర్వహించిన ఈ ఆరోగ్య పరీక్షల్లో 70మంది పారిశుద్ధ్య పర్మినెంట్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని కాపాడే విధంగా పట్టణంలో పరిసరాల పరిశుభ్రతకు పాటుపడే కార్మికుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు పురపాలక సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ హెల్త్ క్యాంపులో అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్లు షేక్ బిబిజాన్, యు.కె.కిషోర్, మున్సిపల్ హెల్త్ అధికారిణి కె.హెలెన్ నిర్మల, శానిటనీ ఇన్‌స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, షేక్ బాజీహుస్సేన్, ఎం.సుబ్బారావు, వై.అనుమప, శానిటేషన్ సెక్రటరీలు బి.శ్రావణ్, దివ్య, జోత్స్న, కె.యురియాపాల్, డి.మురళీధర్, కె.ఉదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు ఎలాంటి నష్టం లేకుండా కార్యక్రమాలు చేసుకోవాలి

తెనాలి, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త : ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అరెస్టుతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని అధికార పార్టీ అయిన ప్రతిపక్ష పార్టీ అయినా సామాన్య ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా ఇబ్బంది కలగకుండా వారి కార్యక్రమాలు చేసుకోవాలని హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ అధ్యక్షులు నాగరాజు పేర్కొన్నారు. స్థానిక 14వ వార్డులో గురువారం జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇండియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని వర్గాల, పార్టీల వల్ల ప్రజలకు ఇబ్బంది జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్లు, సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి హక్కులను వారు నిర్వహించుకునేలా భద్రత కల్పించాలన్నారు. జానీ మాస్టర్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల రాజేష్, అడిషనల్ జనరల్ సెక్రటరీ మరియదాసు, మహేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం యోగా శిక్షణా తరగతులు

తెనాలి, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త : స్థానిక నారాయణ స్కూల్ ప్రాంగణంలో రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో పిన్నకశేష భానురావు మెమోరియల్ ఉచిత యోగా శిక్షణా తరగతులను గురువారం నిర్వహించారు. యోగా ఛైర్‌పర్సన్ కందిమళ్ళ స్వప్న ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పావులూరి రాంబాబు తమ సంస్థ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. తెనాలి పరిసర ప్రాంత ప్రజలు యోగా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ, యోగ గురువు నాగం వెంకటేశ్వరరావు, క్లబ్ కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, కోశాధికారి కె.జగదీశ్వరాంబ, డాక్టర్ జీవనలత, ఈదర వెంకట పూర్ణచంద్, గుత్తా వెంకటరత్నం, జెట్టి శివరామకృష్ణప్రసాద్, గుమ్మడి నారాయణ, కుర్రా శ్రీనివాసరావు, డాక్టర్ చందు ఉదయ్, మురళీకృష్ణ, యశ్వంత్‌కుమార్, కాకుమాను ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## 9వ రోజుకు చేరిన బాబుతో నేను సైతం.. రిలే దీక్షలు

తెనాలి, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును రిమాండ్‌ను నిరశిస్తూ బాబు కడిగిన ముత్యం వలే బయటకు రావాలని ఆకాంక్షిస్తూ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బోసురోడ్డులోని స్వరాజ్ సెంటర్ వద్ద చేపట్టిన బాబుతో నేను సైతం రిలే నిరాహార దీక్షలు గురువారంకు 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం, మైనార్టీ నాయకులు రిలే దీక్షలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరశిస్తూ బాబుకు మద్దతుగా తమ నిరసన దీక్షను కొనసాగించారు. ఈ క్రమంలో ముస్లిం, మైనార్టీ నాయకుల దీక్షకు మద్దతుగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ దీక్షా శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యకర్తల్లో, నాయకుల్లో మనో ధైర్యం నింపుతూ స్వచ్ఛందంగా ప్రజలు బాబుకు మద్దతు పలుకుతున్నారని అన్నారు.రిలే నిరాహార దీక్షలో ముస్లిం మైనార్టీ నాయకులు ఖుద్దూస్, ఖలీల్, డిఎల్ కాంతారావు, తదితర మైనార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, అన్నాబత్తుని జయలక్ష్మీ, కొండా రమాదేవి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తెనాలి బిజెపి శ్రేణుల హర్షం

తెనాలి, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త : ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లు ఆమోదం పట్ల గురువారం బిజెపి శ్రేణులు గాంధీచౌక్ సెంటర్‌లో తమ హర్షం ప్రకటిస్తూ ప్రధాని నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. గత 30ఏళ్ళుగా అమలు చేయకుండా అనేక అడ్డంకులు ఏర్పడుతున్న నేపధ్యంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మహిళా బిల్లు ఆమోదం పొందటం ఆనందంగా ఉందని తమ హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో అడపా సంపత్‌రాయుడు జార్జి, అడుసుమల్లి సుధాకర్, టి.అనంతాచార్యులు, గానకళావతి తదితర మహిళా నాయకులు పాల్గొన



## మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న బిజెపి

తెనాలి, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి అమలు పరిచే విషయంలో ప్రతిసారి మాదిగలను భారతీయ జనతా పార్టీ మోసం చేస్తుందని ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆరోపించారు. గురువారం మార్కెట్ వంతెనపై ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఈసారైనా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేశారు. తమ డిమాండ్లను వివరించే ప్లే కార్డులను పట్టుకుని రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రాణాలు అర్పించినా ఎబిసిడి వర్గీకరణ సాధిస్తామంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.





## రిలే దీక్షలో క్రైస్తవ ప్రార్ధనలు

అచ్చంపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు 9వ రోజు క్రోసూరులో ఎస్సీ సామాజిక వర్గం నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మాజీ సిఎం చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ టిడిపి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపాకు ఓటు ద్వారా సమాధానం చెబుతాం



క్రోసూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడును అక్రమ కేసులో ఇరికించి జైలు పాలు చేసిన సిఎం జగన్ నీకు తగిన ప్రతిఫలం వచ్చే ఎన్నికల్లో చూపిస్తామని ఎస్సీ సెల్ టిడిపి నాయకులు చిలక విజయ్‌పాల్ అన్నారు. మీ ఎమ్మెల్యే నది పరివాహక ప్రాంతంలో ఇసుకను దోచుకుంటున్నారని, ఎమ్మెల్యే శంకరరావును అక్కడే ఎస్సీ సామాజిక వర్గం ఓటు ద్వారా సమాధి చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో మీరు నియోజకవర్గంలో శంకరరావు దోపిడీలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు.

## కూల్చివేతల ప్రభుత్వాన్ని కూల్చివేస్తాం

రేపల్లె, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : కూల్చివేతలతో పాలనలను ప్రారంభించిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో కూల్చివేయటం జరుగుతుందని టిడిపి సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ శ్రేణులు చేపట్టిన సామూహిక నిరాహారదీక్షలు 7వ రోజుకు చేరాయి. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో అన్ని వర్గాల ప్రజలు దీక్షలో పాల్గొంటున్నారు. ఈ మేరకు స్వర్గీయ యన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ అరెస్టు అప్రజాస్వామికమన్నారు. అనగాని శివ ప్రసాద్, వెనిగండ్ల సుబ్రమణ్యం, లీగల్‌సెల్‌నాయకులు ధర్మతేజ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాలకు రూ.10లక్షల గ్రేషియో అందించాలి



రేపల్లె, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : వినాయక నిమజ్జనంలో ప్రభుత్వ అధికారుల వైఫల్యం వలన చనిపోయిన రెండు కుటుంబాలను ఆదుకోవాలని ఒకొక్క కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, సిబ్బ ందిపై చర్యలు తీసుకోవాలని సిపియం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దారు కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పెనుమూడి వద్ద వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న అధికారులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ అధికారుల వైఫల్యం వలన ప్రమాదంలో చనిపోయిన పడమటి విజయ్‌కుమార్, కొండేటి వెంకటేశ్వర్ల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపియం నాయకులు వై.కిశోర్, కె.రమేష్, కె.ఆశీర్వాదం, అగస్టిన్, తులసిరాముడు, వెంకటేశ ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## జై..భోలో గణేష్ మహారాజ్‌కు..జై...



కొల్లిపర,సెప్టెంబరు 21 ప్రభాతవార్త: గణేష్ ఉత్సవాలు మండలంలోని గ్రామాల్లో కన్నుల పండువగా జరుగుతున్నాయి.జైబోలో గణపతి మహారాజ్‌కు జై..అంటూ గ్రామాల్లో భక్తులు హోరెత్తిస్తున్నారు.ప్రతి గ్రామంలో మండపాలు ఏర్పాటు చేసి వినూత్నరీతిలో గణేష్ విగ్రహాలకు పూజలు నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ విగ్రహాలు నిమజ్జ నానికి తరలివెళ్ళాయి.లడ్డూ వేలంపాటలు నిర్వహించారు.స్వామివారి లడ్డూ దక్కించుకోవాలని భక్తులు పోటీపడి వేలం ద్వారా లడ్డును పొందారు. కళాకారులు స్వామివారి నామాలతో పాటకచేరీలు చేస్తూ భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తారు.అర్ధరాత్రి వరకు గ్రామాల్లో గణేష్ మహారాజ్‌ను ఊరేగిస్తూ కృష్ణానదిలో నిమజ్జనం చేసారు.భక్తులు నది వరకు గణేష్ వెంటనడిచారు.

## 33 కెవీ విద్యుత్‌లైన్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

కొల్లిపర,సెప్టెంబరు 21 ప్రభాతవార్త: కొల్లిపర నుండి పెదపాలెం వరకు నూతనంగా నిర్మించనున్న 33 కెవీ విద్యుత్‌లైన్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ మురళీకృష్ణ యాదవ్ పేర్కొన్నారు.మండల కేంద్రం కొల్లిపర విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయాన్ని, సబ్‌స్టేషనును విద్యుత్ అధికారులతో కలసి ఆయన తనిఖీ నిర్వహించారు.రికార్డులను పరిశీలించి తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు వసూళ్ళ విషయంలో ప్రత్యే దృష్టి పెట్టి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.కార్యక్రమంలో ఏడిఈ కె.రాజశేఖర్,విద్యుత్ అధికారులు రాంబాబు,ప్రధీప్‌కుమార్,సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు యువత ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

మంగళగిరి, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త : టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 8వరోజుకు చేరుకున్నాయి.మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణమండపం పక్కన టిడిపి నాయకులు చేపట్టిన సామూహిక రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి."బాబుతో నేను"పేరుతో నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం దీక్షలు చేపట్టారు.నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య,గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస రావును దీక్షలను ప్రారంభించారు. సాయంత్రం ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు..రిలే నిరాహార దీక్షలో కూర్చున్నవారిలో ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్,నక్కా నవీన్‌రాజా,తాడిబోయిన భాస్కర్,గంటా దుర్గాప్రసాద్,దాసరి సునీల్,వంగర హనుమాన్,నాగిళ్ళ రాజేష్,నాగిళ్ళ కనకరాజు,నాగిళ్ళ సుందరరావు,నాగిళ్ళ రామకృష్ణ,బాబురావు,ఇటికాల గోపి,ఇటికాల గోపిచంద్,కఠారి నాగరాజు,పంది కిరణ్,కఠారి దుర్గాప్రసాద్,నాగిళ్ళ రామకృష్ణ,షేక్ రబ్బాని పాల్గొన్నారు.



## రాష్ట్రానికి గణేషుని ఆశీస్సులు ఉండాలి

కొల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త : సిద్ధి విఘ్నేశ్వరుని స్వామి వారి ఆశీస్సులు రాష్ట్రానికి అన్ని విధాల ఉండాలని రాష్ట్ర ప్రజలకు సుఖ శాంతులు కలగాలని గ్రేస్ ఫౌండేషన్ ఏపి ఇన్‌చార్జి యన్నం సురేష్ కోరుకున్నారు. వేమూరు నియోజకవర్గం మండల కేంద్రమైన భట్టిప్రోలులోని భోగేశ్వరావుపేటలో గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజుచే ఇవ్వబడిన గణేష్ విగ్రహమును ఏర్పాటు చేసినారు. గణేష్ మండలంలో గురువారం జరిగిన పూజా కార్యక్రమంలో యన్నం సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సురేష్ మాట్లాడుతూ గ్రేస్ ఫౌండేషన్ ద్వారా కుల మత వర్గ బేదాలు లేకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాబోవు రోజులలో వేమూరు నియోజకవర్గ ప్రజలు గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లిషాలెంరాజు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గురు మహేష్, ఏసు యాదవ్, కంభం సురేష్, యన్నం కార్తీక్, మోర్ల ప్రవీణ్, ఆదిన హరికృష్ణ, చింతల గింజల గిరి, గోపి, కుక్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా రిజర్వేషన్ల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం హర్షణీయం: పసుపులేటి



రాజుపాలెం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : మహిళా రిజర్వేషన్ల బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదించడం పట్ల రాజుపాలెం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ మహిళా బిల్లుకు ఆమోదం తెలపడం ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందితే లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయని తెలిపారు. చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటిది కాదన్నారు. ఈ బిల్లును 1996లో హెచ్డీ దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ప్రవేశపెట్టిందన్నారు.

## గురజాడ అప్పారావు జయంతి వేడుకలు



క్రోసూరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం గురజాడ అప్పారావు జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ రజిత అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు కిరణ్ , ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ మేరీ రజిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాబు అరెస్ట్ ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు : గన్నమనేని



సత్తెనపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టను ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని టిడిపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 10 రోజులుగా నిరసన దీక్షలను వివిధ రూపాలలో తెలియజేయడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారం ప్రజల నుండి సుమారు 1500 పోస్ట్ కార్డులను రాజమండ్రి జైలుకు పోస్ట్ చేసి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. 11వ వార్డు అధ్యక్షులు చుక్కపల్లి కొండలరావు, దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు, ఎస్.కె.ఆదంసాహెబ్, మారెళ్ళ స్వామి, నోముల వెంకటరమణ, చుక్కపల్లి శ్రీనివాసరావు, జోరిగే శ్రీనివాసరావు, దేవతి శివ ప్రసాదరావు, జింకా లోకేశ్వరరావు, మన్నవ వెంకట రామయ్య, అల్లాభక్షు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కన్నా పరామర్శ



సత్తెనపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన జెడ్పీటీసీ శిరిగిరి చంద్రకళ మామయ్య, వైకాపా నాయకులు గోపాలరావు తండ్రి శిరిగిరి పిచ్చయ్య బుధవారం కనుమూశారు. విషయం తెలుసుకున్న సత్తెనపల్లి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ గురువారం దమ్మాలపాడు గ్రామానికి వెళ్ళి జెడ్పీటీసీ కుటుంబసభ్యులను పరామర్శించారు.

టిడిపి కార్యకర్తను పరామర్శ: పట్టణంలోని 6వ వార్డుకు చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త రామిశెట్టి వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ గురువారం వారి స్వగృహానికి వెళ్ళి వెంకటేష్‌ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు



సత్తెనపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా గురు వారం పట్టణంలోని కన్నా లక్ష్మీనారా యణ కార్యాలయంలో మహిళ నేతలు రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. దీక్షలను ప్రారంభించిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పైశాచిక ఆనందానికి పరాకాష్ట నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ అన్నారు. 16 నెలలు జైల్లో ఉన్న జగన్ 2024 నాటికి ప్రతిపక్ష నేతలు కూడా బెయిల్ పై ఉన్న ముద్దాయిల్లాగా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. భీమినేని వందనాదేవి, ఎల్లినేడి లక్ష్మీతులసి, తోట అంబికా, బోడెంపూడి రాజేశ్వరి, కందిమళ్ళ రజిని, నెల్లూరి అహల్య, గొర్రెపాటి సుశీల, బలిజేపల్లి రమాదేవి, జి.నాగమల్లేశ్వరి, ఎస్.సీతమ్మ, మన్నవ శారదాదేవి, సాహితీ, పగడాల అరుణ, రామదుర్గ, కొట్టారు సంధ్య, దూదేకుల హుస్సేన్‌బి, పలువురు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి



పెదకూరపాడు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : తెలుగు రచయిత మహాకవి గురజాల అప్పారావు జయంతి వేడుకలు జెడ్పీహైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమణ మాట్లాడుతూ గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకత స్థానం ఉందని ఆయన అన్నారు. పుత్తడి బొమ్మ పూర్ణమ్మ ముత్యాల సరాలు దేశమును ప్రేమించమన్నా దేశభక్తి గీతం మొదలైన రచనలు రచించారని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## 182 వ బూత్‌ను యధావిధిగా కొనసాగించండి



పెదకూరపాడు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : ఓటు హక్కు వినియోగించుకుని ఓటర్లకు బూత్ ఒక చోట నివాసం మరొక చోట ఉందని 182వ బూత్ యధావిధిగా కొనసాగించాలని పాత సచివాలయంలో కొనసాగించాలని టిడిపి మండల అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ కోరారు. మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో 184వ బూత్ ఊరి చివర గల పాఠశాల వద్దకు మార్చారని, దీనిని కూడా ప్రజల ఇబ్బందులు దృష్ట్యా ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగించాలని కోరారు. మండలంలో 151, 152, 153 ఆర్‌సిఎం ప్రైమరీ స్కూల్‌లోనే కొనసాగించాలని కోరారు.

## టిడిపి - వైకాపా కార్యకర్తల ఘర్షణ



పెదకూరపాడు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం నిమిత్తం తీసుకొస్తున్న సందర్భంలో తాడికొండ అడ్డరోడ్డు వద్ద దీక్ష చేస్తున్న టిడిపి శ్రేణులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అనుచరులను, కార్యకర్తలను అడ్డగించి దాడికి పాల్పడ్డారని స్థానికులు తెలిపారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదాలు పెరిగి సుమారు అరగంట సేపు ఘర్షణ జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కర్రలతో, రాళ్ళతో దాడులు జరిగాయని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన అడ్డరోడ్డుకు చేరుకొని ఇరువర్గాలను చల్లా చెదురు చేశారు.

### నేడు పెదకూరపాడులో స్పందన కార్యక్రమం

పెదకూరపాడు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : స్పందన కార్యక్రమం శుక్రవారం పెదకూరపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనుందని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ గురువారం తెలియజేశారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గానికి సంబంధించిన అచ్చంపేట, అమరావతి, బెల్లంకొండ, క్రోసూరు, పెదకూరపాడు మండలాలు, ఆయా గ్రామాల ప్రజలు స్పందన కార్యక్రమంలో తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో అందించవచ్చన్నారు.

## ప్రారంభానికి నోచుకోని అచ్చంపేట పోలీస్‌స్టేషన్



అచ్చంపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని అచ్చంపేట మండల కేంద్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన పోలీస్‌స్టేషన్ ప్రారంభానికి నోచుకోలేదని స్థానిక ప్రజలు తెలిపారు. పాతకాలం నాటి స్టేషన్‌లోనే పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు చెప్తున్నారు. అన్ని రకాల సదుపాయాలతో ఆధునీకరించిన నూతన భవనాన్ని ప్రారంభిస్తే అన్ని సౌకర్యాలు ఉంటాయని ప్రజలు అంటున్నారు. నూతన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## పుట్లగూడెంలో విగ్రహాల నిమజ్జనం



అచ్చంపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : మూడు రోజులుగా పూజలు అందుకున్న గణనాధుడు గురువారం పుట్లగూడెం కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. నరసరావుపేట గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాధుని పూజించి టాటా ఏసీ ద్వారా పుట్లగూడెంకు తరలించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పత్రాలను నీళ్ళలో సమర్పించి గణనాధుని నదిలో వేసి నిమజ్జనం చేశారు. బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ స్మరణ చేశారు.

## ఉచిత వైద్య శిబిరం



నరసరావుపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : వెన్నెల చిల్డ్రన్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ లంకా ప్రత్యూష గురువారం తెలియజేశారు. ఈ నెల 23వతేదీ శనివారం పాతూరు సచివాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఎదుర్కొనే అనేక అనారోగ్య సమస్యలకు వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు. వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తామన్నారు. చిన్నారుల ఎదుగుదల సమస్యలు, పోషకాహార సమస్యలు, విష జ్వరాలు, నెమ్ము, అలర్జీ, ఆస్తమా, ఫిట్స్, వాంతులు, విరోచనాలు వంటి సమస్యలకు వైద్య పరీక్షలను నిర్వహిస్తామన్నారు.

## పాతకలప వ్యాపారులకు స్థలం కేటాయించాలి

చిలకలూరిపేట, సెప్టెంబర్21, ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ వెనుక ఉన్నటువంటి పాత కలప వ్యాపారం చేస్తున్న వారికి వారి స్థలములను వారికి కేటాయించాలని కోరుచూ గురువారం



మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మరియు పాతకలప వ్యాపారులు ఆర్‌టిసి ఛీఫ్ ఇన్‌స్పెక్టర్ లతా మంగేష్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాత కలప వ్యాపారస్తులతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ వలేటి వెంకటేశ్వర్లు, బ్యార్నీనగర్ ప్రెసిడెంట్ మరియు పెద్దలు సయ్యద్ హుస్సేన్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీరిజర్వేషన్ వర్గీకరణ కోరుతూ ఎంఆర్‌పిఎస్ రాస్తారోకో

చిలకలూరిపేట, సెప్టెంబర్21, ప్రభాతవార్త: ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాల నేపద్యంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టాలని



డిమాండ్ చేస్తూ యంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని నరసరావుపేట సెంటర్ వద్ద జాతీయరహదారిపై ఎంఆర్‌పిఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నరసింహారావు మాదిగ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలోవర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోతే బిజెపికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రాస్తారోకో కార్యక్రమంలో పల్నాడుజిల్లా ఎమార్పిఎస్ అధ్యక్షుడు అద్దంకి బాబు తదితరులు పాల్గొని జాతీయ రహదారిని దిగ్బంధించారు. సమాచారం అందుకున్న పట్టణ ఎస్ఐ మోహన్ పోలీస్ సిబ్బందితో చేరుకొని ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తంచేశారు.

## మహిళలకు 33శాతం రిజర్వేషన్ గీతాముఖర్జీ పోరాట ఫలితమే

చిలకలూరిపేట, సెప్టెంబర్21, ప్రభాతవార్త: చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు గీతాముఖర్జి పోరాటఫలితమేనని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ అన్నారు.



గురువారం ఎపి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పండరీపురంలో గీతాముఖర్జి చిత్రపటానికి మహిళా నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని గత 27 సంవత్సరాలుగా పోరాటం సాగుతుందన్నారు. గీతా ముఖర్జి ఉభయసభల జాయింట్ సెలక్షన్ కమిటి చైర్మన్‌గా రాష్ట్రాలన్నీ పర్యటించి 1996 సెప్టెంబర్ 12వతేదీన బిల్లు ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్యకార్యదర్శి బి లలితకుమారి, సభ్యులు ఎం వెంకటాద్రి, జి సుబ్బాయమ్మ, నరసమ్మ, ఎస్ నాగేంద్రం , ఎస్ ఖాసింబి తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో పశుసంచార వైద్యశాలలు : జెడి కె కాంతారావు

యడ్లపాడు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పశుపోషణకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, మూగ జీవాలకు ఎటువంటి వ్యాధులు సంక్రమించి కదలలేని వాటికోసం పశు సంచార వాహనాలను ఏర్పాటుచేసి వాటి వద్దకు వెళ్లి చికిత్స అందజేస్తున్నామని, ప్రతి వైద్యశాలలో



శీజనల్‌గా వచ్చే వ్యాధులకు అన్నిరకాల టీకాలు అందుబాటులో ఉన్నాయని పల్నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె కాంతారావు పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని పశువైద్యశాలను ఆయన గురువారం సాదారణ తనిఖీలలో భాగంగా విచ్చేసి పరిశీలించారు. వైద్యశాలలో అందుతున్న సేవలు, ప్రస్తుతం శీజనల్ వ్యాధులకు ఇస్తున్న టీకాల వివరాలు, సిబ్బంది పనితీరు, రికార్డులు తదితరమైన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ నియోజకవర్గానికి రెండు వాహనాలు అందబాటులో ఉన్నాయని, వీటిని జెవికె మరియు ఎఎమ్అర్ఐ సంస్థ పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తాయని తెలిపారు. వాటికి స్థానిక వైద్యశాల నుండి టెక్నికల్ సపోర్టు ఇవ్వటం జరుగుతుందని, నెలకు సారా సగటున వెయ్యి కేసులు వరకు చూస్తున్నారని, రైతులకు గడ్డివిత్తనాలు, చాప్‌కటర్‌లు సబ్సిడి పై అందజేస్తున్నామని, వీటిని రైతులు సద్వినియోగ పర్చుకోవాలని, గత వారం నుండి గొర్రెలకు, మేకలకు చీడపారుడు వ్యాధికి సంబంధించిన టీకాలు వేస్తున్నామని, వేసిన టీకాలకు సంబంధించి ఎప్పటికప్పుడు అన్‌లైన్‌లో పొందుపరుస్తున్నామన్నారు. వీటికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 6లక్షల 27వేల 800డోసులు పశువైద్యశాలలకు అందజేయటం జరిగిందన్నారు. పశువైద్యశాల ఏడి రాధాకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురజాడకు ఘననివాళి

యడ్లపాడు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావు అని, తన రచనల ద్వారా సాంఘీక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం



చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరని యడ్లపాడు శాఖా గ్రంధాలయాధికారిణి సిహెచ్ అంజమ్మ పేర్కొన్నారు. యడ్లపాడు శాఖ గ్రంధాలయంలో గురువారం గురజాడ అప్పారావు 161వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంటరాని తనం, బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి దురాచారాలపై తన రచనల ద్వారా పోరాటం చేసిన సాహితీ వేత్తఅని అన్నారు. ఈ కార్యక్రమంలో వై సంజీవరావు, టి నాగేశ్వరరావు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం



మాచర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలకు గురువారం నిమజ్జనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు జరిగాయి. పిన్నెల్లి లక్ష్మారెడ్డి బజారు, వేంకటేశ్వరస్వామి ఆలయం, పీడబ్ల్యూడీ కాలనీ, శ్రీమహాలక్ష్మి కోల్డ్ స్టోరేజీ, 8, 13 వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆయా చోట్ల కొబ్బరికాయలు కొట్టి నిమజ్జన కార్యక్రమాలను ప్రారంభించారు.

## దివ్యాంగులకు పరికరాలు అందజేత



మాచర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః పట్టణంలోని కేసీపీ ఆడిటోరియంలో గురువారం చేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యాన దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు అందించేందుకు కాళ్ల కొలతల కార్యక్రమం నిర్వహించారు. సుమారు 100 మంది దివ్యాంగుల కాళ్ల కొలతలను సేకరించారు. వీరికి వచ్చే 29వ తేదీన జైపూరు కృత్రిమ కాళ్లు అందించనున్నట్లు ఫౌండేషన్ యూఎస్ఎ అధ్యక్షుడు వెవిగళ్ల రవికుమార్ తెలిపారు. ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## 28 నుంచి పెంతెకోస్తు సువార్త స్వస్థత మహాసభలు

మాచర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల పెంతెకోస్తు మిషన్ ఆధ్వర్యాన పట్టణంలో ఈనెల 28 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు సుమార్త జరగనున్నాయి. ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకు సువార్త స్వస్థత మహాసభలు నిర్వహించనున్నారు. నూతనంగా నిర్మించిన ఆలయాన్ని ప్రతిష్టించనున్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంఘ పెద్దలు కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## గురజాడ అప్పారావు 161వ జయంతి

నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : గురజాడ అప్పారావు పంతులు 161వ జయంతిని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల అధ్యాపకులు పి.మధుసూదనరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గురజాడ చిత్రపటానికి తొలుత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మధుసూదన్ మాట్లాడుతూ సంఘ సంస్కరణ కాలంలో నలుగురిని గుర్తు పెట్టుకోవాలన్నారు. వితంతువుల బతుకులను కందుకూరి మార్చారని తెలిపారు. ఆధునిక సాహిత్య విప్లవ వైతాళికుడు గురజాడ అని అన్నారు. ఆనాటి సమాజంలో ఉన్న దురాచారాలను కన్యాశుల్కం నాటకం ద్వారా ఆయన ఎదిరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.సునీల్, సరళ, సౌజన్య, డాక్టర్ కె.సుధాకర్, మెహేమియా పాల్గొన్నారు.

## సత్తా చాటిన తైక్వాండో విద్యార్థులు



నరసరావుపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : కాంచన తైక్వాండో అకాడమికి చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ నెల 16,17 తేదీలలో రేపల్లెలో జరిగిన పోటీలలో జూనియర్ విభాగంలో ముప్పాళ్ళ మనోజ్ఞ అంజనిసాయిలక్ష్మి, ఆర్.హంసవతి, వి.తులసితన్మయ్, జూనియర్ బాలుర విభాగంలో ఎన్.మనోవిఘ్నేష్, డి.రామసాయి, వి.శ్రీహర్షవర్ధన్‌రెడ్డి గోల్డ్‌మెడల్‌ను సాధించారు. డైరెక్టర్ ఎం.కాంచన, కోచ్ రవిశంకర్‌లు మాట్లాడుతూ గోల్డ్‌మెడల్ సాధించిన ఆరుగురు విద్యార్థులు నాసిక్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు డాక్టర్ చంద్రకిరణ్‌రెడ్డి ఆర్థిక సహాయం

నకరికల్లు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు ఎంఎఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్



ఛైర్మన్, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ మేకల చంద్రకిరణ్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులకు డాక్టర్ చంద్రకిరణ్‌రెడ్డి చెక్కు రూపంలో ఆ మొత్తాన్ని అందించారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ కందుల జగన్‌మోహన్‌రెడ్డి, ప్రముఖ కిడ్నీ వైద్యులు డాక్టర్ జహీర్ అబ్బాస్, సంస్థ ప్రతినిధులు బత్తుల మురళి, జి.మురళీ, డాక్టర్ రెహమాన్, అమరా రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్లడ్ బ్యాంక్‌కు చేయూతను ఇచ్చిన డాక్టర్ చంద్రకిరణ్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అత్యాధునిక సౌకర్యాలు, వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసే బ్లడ్ బ్యాంక్‌కు భవిష్యత్తులోనూ తమవంతు సహకారం అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ అనీల్ మృతి



నరసరావుపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ అనీల్ మృతిచెందారు. నరసరావుపేట టూటౌన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాద సంఘటన వేములూరిపాడు గ్రామం వద్ద గురువారం చోటు చేసుకుంది. ఇటీవలనే ఆయన ముప్పాళ్ళ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. విధి నిర్వహణలో భాగంగా గుంటూరుకు వెళ్ళి వస్తున్న క్రమంలో లారీ ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. ఆయన మృతిపట్ల పోలీస్‌శాఖ అధికారులతో పాటు పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు.

## సకల శుభాలు గణనాధునితోనే లభిస్తాయి : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : సకల శుభాలు గణనాధునితోనే లభిస్తాయి, అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల్లోని పలు



గణనాధుని మండపాలను ఆయా కమిటీల ఆహ్వానం మేరకు ఆయన సందర్శించారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరికీ సుఖ సంతోషాలను కలిగించే విధంగా గణనాధుడు ఆశీస్సులను అందించాలని ఆకాంక్షించారు. ప్రతి ప్రాంతంలోనూ కుల,మతాలకు అతీతంగా స్వామివారిని ఆరాధించడం, ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అన్నివర్గాల వారు భేదాభిప్రాయాలను మరిచి గణేష్ ఉత్సవాలను విజయవంతం చేస్తూ ఉంటారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఆయా మందిరాలలో స్వామివారి తీర్థ ప్రసాదాలను కమిటీ సభ్యులు అందజేశారు.

## ఎన్నికల్లో వైకాపాకు ప్రజలు తగిన బుద్ధిచెప్తారు : టిడిపి

రొంపిచర్ల, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో అధికార వైకాపాకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని టిడిపి నాయకులు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద



చంద్రబాబుకు మద్దతుగా నిర్వహిస్తున్న రిలే దీక్షలు 9వ రోజుకు చేరాయి. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, క్రమశిక్షణా సంఘం మెంబర్ గుంటుపల్లి నాగేశ్వరరావు, వేములపల్లి వెంకటనరసయ్య, వాసిరెడ్డి రవి, పులిమి రామిరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కుమ్మెత కోటిరెడ్డి దీక్షా కార్యక్రమాలలో పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ త్వరలోనే జగన్ నాటకానికి తెర పడుతుందన్నారు. ఖచ్చితంగా ప్రజలు ప్రభుత్వాన్ని కూలతోస్తారని తెలిపారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన రోజే వైకాపా ఓటమి ఖాయమైందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## ఇంజనీర్లసమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారం

నరసరావుపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : ప్రభుత్వ గుర్తింపు పొంది ఇంజనీరింగ్ వృత్తిలో కొనసాగుతున్న వారి సమస్య లు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా సహకా రం



అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు మున్సిపల్ పట్టణ, గ్రామీణా భివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్‌లు అన్నారు. గురువారం ఏపి రాష్ట్ర లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అసోసి యేషన్ నాయకులు చేపూరు శ్రీనివాసకుమార్, కార్య నిర్వాహక కార్యదర్శి కొమ్మసాని కమలాకరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు మంత్రి సురేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా వృత్తిపరంగా తాము ఎదుర్కొంటున్నటువంటి వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళారు. తప్పకుండా ఆయా సమస్యలను పరిశీలించి ప్రభుత్వపరంగా చేయూతను అందిస్తామని వారు తెలియజేశారు.

## నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు కేటీఎస్ విద్యార్థుల ఎంపిక

మాచర్ల, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన పోటీల్లో ప్రతిభను చూపి నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ హనుమంతునాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. పీడీ అంజయ్యనాయక్ విద్యార్థులను అభినందించారు.



## ప్రభుత్వ పాఠశాలలో డబ్బులు వసూలు!



కారంపూడి, సెప్టెంబరు 21ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు, నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది ప్రతి విద్యార్థికి ఉన్నత విద్యను అందించేందుకు సకల సౌకర్యాలు కల్పించినా గానీ ఉపాధ్యాయులు మాత్రం తీరు మార్చుకోవడం లేదు. మండల కేంద్రమైన కారంపూడిలో ఎంత చరిత్ర కలిగిన బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థుల నుంచి ఉపాధ్యాయులు డబ్బులు వసూలు చేస్తున్న వైనం బయటపడింది. ప్రతి విద్యార్థి నుంచి రూ. 3 వేలు వసూలు చేస్తున్నా విద్యాశాఖాధికారులు మాత్రం తమకు మామూలు అందుతున్నాయని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాన ఉపాధ్యాయులు కూడా నిర్లక్ష్యంగా సమాదానమిస్తుండడంతో మామూలు అందుతున్నాయేమో అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న మాట వాస్తవమేనని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఒప్పుకోవడం గమనార్హం. పాఠశాలల్లో ప్రభుత్వం చేస్తున్న కార్యకలాపాలకు తూట్లు పొడుస్తున్నట్లు పూర్తిగా అర్థమవుతోంది. జిల్లా అధికారులు కూడా ఏమీ తెలియనట్లు వ్యవహరించడం సరైంది కాదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్య, భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తుంటే డబ్బులు వసూలు చేయడమేంటంటూ విమర్శలు గుప్పిస్తున్నారు.

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం



కారంపూడి, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః మండలంలోని నరమాలపాడు ప్రభుత్వ పాఠశాలలో గురువారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ ఏకసిరి సుబ్బారావు, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## అవాస్తవాలను ప్రచారం చేయడం ఆశ్చర్యకరం

### ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

గురజాల, సెప్టెంబరు 21 ప్రభాతవార్తః రాష్ట్రంలోని కొన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు అవాస్తవాలను ప్రచారం చేయడం ఆశ్చర్యంగా ఉందని, మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నిక కావాల్సిన అవసరం ఉందని ఏపీ ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో 123 స్వచ్ఛ పాలిటిక్స్, ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన రాష్ట్ర అభివృద్ధి, వాస్తవాలు, వక్రీకరణపై సదస్సును



నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కొన్ని పత్రికల రాతలు చూసి అనారోగ్యం పాలు కావొద్దన్నారు. సామాజిక, భౌతిక అభివృద్ధిపై కొన్ని పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. అభివృద్ధి చేయడం జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమన్నారు. మహిళలు, పేదలకు పూర్తి భరోసానిస్తున్న ప్రభుత్వం వైసీపీ మాత్రమేనన్నారు. ఎన్‌ఆర్‌డీ చైర్మన్ వెంకట్ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అవసరాలను తీరుస్తుందన్నారు. అనంతరం గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ వీవీఆర్ కృష్ణరాజు, మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్వచ్ఛ పాలిటిక్స్ అధ్యక్షుడు బడేజాని, వైసీపీ నేతలు యెనుముల మురళీధరరెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎఎన్నార్ అభిమానికి పాన్‌ఇండియా అవార్డు



దుర్గి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : అక్కినేని నాగేశ్వరరావు అభిమాని పురం చెన్నకేశవరావు పాన్ ఇండియా అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో అక్కినేని నాగేశ్వరరావు అకి క్కనేని నాగేశ్వరరావు కాంస్య విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించగా పల్నాడు ప్రాంతం నుంచి సీనియర్ అక్కినేని అభిమానికి పురం చెన్నకేశవరావుకు ప్రముఖ దర్శకుడు వై.వి.యస్.చౌదరి చేతులమీదుగా అవార్డును అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు సినిమా వేదిక అధ్యక్షులు చైతన్యజంగా, కార్యదర్శి విజయవర్మపాకాలపాటి, సినీనటులు మురళీమోహన్‌కాదంబరి, కిరణ్‌కుమార్‌గౌతమ్‌రాజు, పలువురు చలన చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దహన సంస్కారాలకు ఆర్థికసాయం



దుర్గి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : రాజానగర్ మాజీ సర్పంచ్ పులి ఆంజనేయులు దహన సంస్కారాలకు మాజీ సర్పంచ్ జక్కా రమేష్ ఆర్థిక సహాయాన్ని అందచేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆంజనేయులు గురువారం మృతి చెందారు. ఆయన కటుంబాన్ని మాజీ సర్పంచ్ జక్కా రమేష్ పరామర్శించి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని అందచేశారు.

## గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవ ర్యాలీ.



వినుకొండ, సెప్టెంబర్21, ప్రభాతవార్త: మండలంలోని పెదకంచర్ల, గోనుగుంట్లవారిపాలెం గ్రామంలో విద్యార్థులు స్వచ్ఛతా హి సేవ ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్‌సి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మోహన్‌చంద్, హెడ్ మాస్టర్ శ్రీరాములునాయక్ పాల్గొన్నారు.

## ప్రగతిపథంలో మన వినుకొండ పుస్తకాల పంపిణీ



నూజెండ్ల, సెప్టెంబర్21, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం అభినందనీయమని నూజెండ్ల మండల వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. ఈ మేరకు జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రగతి పథంలో మన వినుకొండ పుస్తకాలను మండలంలోని ఉప్పలపాడు, పమిడిపాడు గ్రామ సచివాలయాల్లో పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో నూజెండ్ల మండల వైకాపా కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, యాడ్ ఛైర్మన్ చిన్నబ్బాయి, మాజీ ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, సొసైటీ ఛైర్‌పర్సన్ పిచ్చిరెడ్డి, ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ తలారి ఆంజనేయులు, జడ్డా కోటి తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సంఘం సభ్యునిగా షేక్ షాముల్లా




నరసరావుపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త : నరసరావుపేట మండల వినియోగదారుల సంఘం విజిలెన్స్ మెంబర్‌గా షేక్.షాముల్లా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అవగాహన కార్యక్రమాల ద్వారా వినియోగదారుల రక్షణ చట్టాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. తహశీల్దార్ నుండి జిల్లా కలెక్టర్ వరకు తన నియామకానికి సహకరించారని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను అందరి సహకారంతో పూర్తి స్థాయిలో నిర్వహిస్తామని తెలియజేశారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ 2013 కింద ఎస్.షాముల్లా తెలియజేశారు.

# శర్వాకు జోడీగా కృతిశెట్టి

## కృతికి బర్త్‌డే విషెస్ తెలియజేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వరుస సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మిస్తోంది.. ఈసంస్థ నిర్మిస్తున్న చిత్రాల్లో శర్వానంద్ 35వ సినిమాఒకటి.. భలే మంచి రోజు , శమంతకమణి, దేవ్ దాస్,హీరో వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న శ్రీరామ్ ఆదిత్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు.. మొదటి చిత్రం ఉప్పెనతోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన కృతిశెట్టి ఈచిత్రంలో శర్వానంద్35వ సినిమా ఒకటి.. భలే మంచి రోజు, శమంతకమణి, దేవ్ దాస్, హీరో వంటి చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన శ్రీరామ్ ఆదిత్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తునానరు.. మొదటి చిత్రం ఉప్పెన తోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన కృతిశెట్టి ఈచిత్రంలో శర్వా నంద్‌కు జోడీగా నటిస్తోంది.. తాజాగా ఆమెపుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభా కాంక్షలు చెబుతూ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియోలో కృతిశెట్టి అందంగా ,క్యూట్‌గా కన్పిస్తూ అందరినీ ఆకట్టుకుంటోంది.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ వేరవేగంగా జరుగుతోంది.. ఒక షెడ్యూల్ మినహా మిగతా షూటింగ్ మొత్తం పూర్తయింది.. అక్టోబర్ నుంచి ప్రచార కార్య క్రమాలు వేగం పెంచనున్నారు.. ఇంట్రెస్టింగ్ పాత్రలో శర్వానంద్ ఈచిత్రంలో కన్పించనున్నారు.. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు.



# మనసులను గెల్చుకునే ...'మట్టికథ'

అజయ వేద్, మాయ, కనకవ్వ, దయానంద్‌రెడ్డి, బలగం సుధాకర్‌రెడ్డి ప్రధానపాత్రల్లో నటించిన సినిమా మట్టికథ.. ఈచిత్రాన్నిమైక్ మైవీస్ బ్యానర్‌పై అప్పిరెడ్డి నిర్మిస్తున్నారు.. సహనిర్మాత సతీష్ మంజీర , పవన్ కడియాల దర్శకత్వం వహించారు. మట్టి కథ సినిమా ఇండో ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో మూడు కేటగిరీల్లో అవార్డులతోపాటు 9 అంతర్జాతీయ ఫిల్మ్‌ఫెస్టివల్స్ లో అవార్డులను గెల్చుకుంది.. చరిత్ర సృష్టించిఆంది.. ఈమూవీ ఈనెల 22న థియేటర్లలో విడుదల



కానుంది.. ఈసందర భంగాహైదరాబాద్‌లో స్పెషల్ ప్రివ్యూను ఏర్పాటు చేశారు. హీరో అజయ్ వేద్ మాట్లాడారు.. మట్టి కథకు వస్తున్న స్పందన చూస్తేటే చాలా సంతోష ంగాఉందన్నారు. మా మూవీకి సంబంధించిన ఏ చిన్న వీడియోలు అయినా వైరల్ అవుతున్నాయని అన్నారు. ఇపుడు థియేటర్లదాకా రావటం హ్యాపీగాఉందన్నారు. ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని అన్నారు. ఈచిత్రం కచ్చితంగా అందరికీ నచ్చితీరుతుందన్నారు.కార్యక్రమంలో దర్శకుడ పవన్ కడియాల,రుచిత, నటుడు అక్షయ్, యాక్టర్ రాజు ఆలూరి, నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడారు.

# 'నరకాసుర' లిరికల్ సాంగ్

పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న సినిమా నరకాసుర.. అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా కన్పించబోతున్నారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్ ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్స్‌పై డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో



ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా నరకాసుర చిత్రం నుంచి నిన్ను వదిలి.. అనే లిరికల్ సాంగ్‌ను స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి విడుదల చేశారు. పాట చాలా బాగుందన్న ఆయన మూవీ టీమ్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. శ్రీరామ్ తపస్వి సాహిత్యం అందించారు. ప్రేమలోని ఎమోషన్ బాండింగ్ చూపిస్తూ సాగుతుందీ పాట... అందమైన ఈ పాటను అంతే ఆనందంగా పిక్చరైజ్ చేసినట్టు లిరికల్ సాంగ్‌లోని విజువల్స్ ద్వారా తెలుస్తోంది..

# పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నా

సంతోష్ శోభన్, ఫల్గుణి ఖన్నా హీరో,హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా షికారు పోదమ.. స్టోరీ క్యాట్ ఎంటర్‌టైన్‌మెంట్స, ఎస్ఒరిజినల్స్ అసోసియేషన్ విత్ ఎంఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై సుభాష్‌చంద్ర దర్శకత్వంలో ప్రవీణ్ నంబారు, సృజన ఎరబోలు



నిర్మిస్తున్నారు. తాజాగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు క్రిష్ పాల్గొని పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈచిత్రం పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని టీంకు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత ప్రవీణ్, దర్శకుడు సుభాష్ చంద్ర, హీరో సంతోష్‌శోభన్, హీరోయిన్ ఫల్గుణి, కెమెరామెన్ సాయిసంతోష్, మ్యూజిక్ డైరెక్టర్ నాగవంశీ తదితరులు మాట్లాడారు.




# సూర్యతేజ 'భరతనాట్యం'

పాపులర్ పబ్లిసిటీ డిజైనర్ ధని ఏలే తనయుడు సూర్యతేజ ఏలే, తన తొలి సినిమా దొరసానితో ప్రశంసలు అందుకున్న కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహిస్తున్న చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. సూర్యతేజ హీరోగా నటించటమేకాకుండా దర్శకుడు కెవిఆర్ మహేంద్రతో కలిసి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు కూడ రాశారు.. పీఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ తాజాగా



గురువారం టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్రానికి భరతనాట్యం అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ యూనిక్‌గా డిజైన్ చేశారు.. క్రైమ్ కామెడీగా రూపొందుతోంది.. పోస్టర్‌లో సూర్యతేజ షేడ్స్‌తో ట్రెండీ, స్టైలిష్ఆ కన్పిస్తున్నారు. అతన్ని పూలతీగ చుట్టుకోటం ఆసక్తికరంగా మారిం ది.. పోస్టర్ ప్లజెంట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంది.. మీనాక్షిగోస్వామి, వైవా హర్ష, హర్షవర్ధన్, అజయ్ ఘోష్, సలీం ఫేకు,టెంపర్ వంశీని కూడ పోస్టర్‌లో చూడవచ్చు.. చాలా మంది ప్రముఖ హాస్యనటులు నటిస్తున్నారు.. హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని తెలుస్తోంది. భరతనాట్యానికి సినిమాకు కనెక్ట్ ఉంటుందని తెలిసింది.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది.. వివేక్‌సాగర్ సంగీతం అందిస్తున్నారు.

# భావోద్వేగాలతో కూడిన ఓ అందమైన ప్రయాణం

కన్నడలో ఘన విజయం సాధించిన సప్త సాగర దాచే ఎల్లో చిత్రాన్ని సప్తసాగరాలు దాటి పేరుతో టాలీవుడ్ సంస్థ పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది.. రక్షిత్‌శెట్టి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రమిది.. హేమంత్‌ఎంరావు దర్శకత్వం వహించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించింది. ఈనెల 22న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరో రక్షితశెట్టి మీడియాతో మాట్లాడారు. ఆయన మాట ల్లోనే... దర్శకుడు హేమంత్‌తో ఇది నాకు రెండో సినిమా. తన మొదటి సినిమాలో నేను నటించాను.. తన రెండో సినిమా కూడ నాతో చేయాలని అనుకున్నారు.. కానీ అపట్లో కుదరలేదు. ఇపుడు మూడో సినిమాకు కుదిరింది.. దర్శకుడిగా ఆయనది ఒక విభిన్నమైన శైలి. ఈచిత్రాన్నిమొదట రెండు భాగాలుగా అని అనుకో లేదు.. అయితే షూటింగ్ సమయంలో ప్రధాన పాత్రలు మను-ప్రియ మధ్య కెమిస్ట్రీ చూసి హేమంత్ రెండు భాగాలుగా చెప్పాలని అనుకు న్నారు.. ఆయనకు ఏం చేయాలిఅనేది క్లారిటీ ఉంటుంది.. కొంత భాగం షూటింగ్ అయ్యాక రెండు భాగాలుగా విడుదల చేయాలని ఆయన భావించారు. 2010లో జరిగే కథ ఇది.. క్యాసెట్లతో ముడిపడి ఉంటుంది.. గత దశాబ్దంలో నటుడిగా బలమైన ఉనికిని ఏర్పరచుకోవటానికి నేను దర్శకత్వం వహించటం మానుకున్నాను.. ఇపుడు నేను కథల సంపదను పోగుచేసుకుని దర్శకత్వం , రచనకు తిరిగిరావాలని ప్లాన్‌చేస్తు న్నాను.. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీకి చెందిన దివ్య నాకు చాలా కాలంగా తెలుసు.. నటుడిగా స్ట్రైట్ తెలుగు సినిమా చేయటానికి సిద్ధంగా ఉన్నాను.. కానీ చిత్రనిర్మాతగా, నాకు తెలుగు భాషపై దాని సాహిత్యం, జానపదాలపై లోతైన అవగాహన అవసరమని నేను నమ్ముతున్నాను.. ఈచిత్రానికి సంబంధించి క్లైమాక్స్‌కు దారితీసేసన్నివేశాలు హేమంత్ కథనంలో ఒక అద్భుతమైన సందర్భం.. నా క్యారెక్టర్‌లో లైనమై, నేరేషన్‌లో ఎమోషనల్‌గా పయనించాను.



# అక్కినేని పాన్‌ఇండియా అవార్డులు

## 10 రాష్ట్రాలకు చెందిన సినీ,సామాజిక ప్రముఖులకు ఘనసత్కారం

దివంగత అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకుని ఎఫ్‌టిపిసి ఇండియా, తెలుగు సినిమా వేదిక సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఏఎన్నార్ సెంటినరీ పాన్‌ఇండియా అవార్డుల వేడుక ప్రసాద్ ల్యాబ్స్ లో వైభవంగా జరిగింది.. సీనియర్ నటుడు మురళీమోహన్, నిర్మాతలు రమేష్ ప్రసాద్, దామోదర్ ప్రసాద్, తమ్మారెడ్డి భరద్వాజ, వైవిఎస్ చౌదరి, ప్రసన్నకుమార్, సామాజికవేత్త



వరలక్ష్మి ,ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. ఈవేడుకలో సినీ సామాజిక వర్గాలకు చెందిన వారిని ఘనంగా సత్కరించారు.. సంస్థ వ్యవస్థాపకుడు చైతన్య జంగా, వీస్ విజయ్‌వర్మ పాకలపాటి వివిధ రంగాలకు చెందిన ఇంతమందిని ఒక్క చోటకు చేర్చి సత్కరించటం అభినందనీయమని మురళీమోహన్ అన్నారు.. నిత్య విద్యార్థిగా ఉండే ఆయన తత్త్వం ఎంతో ఆదర్శప్రాయమని తమ్మారెడ్డి అన్నారు.. దామోదరప్రసాద్ మాట్లాడుతూ, మా అందరికీ ఆయన ఓ టీచర్‌లాంటి వారని అన్నారు. సినిమా పరంగా కుటుంబ పరంగా ఆయనతో తమ సాన్నిహిత్యం ఎంతో మధురమైందని రమేష్ ప్రసాద్ అన్నారు. చైతన్య జంగా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మరోసారి ఆయన్ని స్మరించుకునేలా చేయాలనేఉద్దేశ్యంతో 10 రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను సత్కరించుకునే ఈకార్యక్రమాన్నిచేపట్టామని అన్నారు.. తెలుగు సినిమా వేదిక అధ్యక్షుడు వీస్ విజయ్ వర్మ పాకలపాటి, తదితరులు మాట్లాడారు.

# అమ్మమ్మ పాత్రలూ చేస్తాను..అయితే..

హీరో విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్‌అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం పెదకాపు-1. ద్వారకా క్రియేషన్స్ పై మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన ఈచిత్రానిన ప్రతిష్టాత్మకంగా రూపొంది స్తున్నారు.ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. సెప్టెంబర్ 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన అనసూయ భరద్వాజ్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఈచిత్రంలో చాలా ముఖ్యమైన పాత్రలో కన్పిస్తాను.. ఇపుడే ఆ పాత్ర పేరు, స్వభావం గురించి పూర్తిగా చెప్పకూడదు.. ప్రేక్షకులు పెదకాపుతో కచ్చితంగా కనెక్ట్ అవుతారు.. సినిమాచూసిన తర్వాత నా పాత్ర ఇంకా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంటుంది.. ఇందులో నాపేరు నాకు చాలా కొత్తగా అన్పించింది.. సినిమా విడుదల తర్వాత అందరూ ఆ పేరుతోనే పిలుస్తారనే నమ్మకం ఉంది. రంగస్థలం తర్వాత నన్ను రంగమ్మత్తగా ఎక్కువగా గుర్తుపెట్టుకున్నారు. ఆ పాత్ర ఒక బారసెట్ చేసింది.. అయితే నేను మాత్రం విభిన్నమైన పాత్రలు చేయ టానికి నా వంతుగా ప్రయత్నిస్తున్నాను.. విమానం లో సుమతి పాత్రలో విభిన్నంగా కన్పిం చాను.. ఇపుడు పెదకాపులోచేసిన పాత్ర కూడ చాలా బలంగా, వైవిధ్యంగా ఉంటుంది.. పెదకాపు చాలా రాఫిల్మ్.. నా పాత్రలోకొన్ని బోల్డ్ డైలాగులు కూడ ఉన్నా యి. శ్రీకాంత్‌గారు ఇందు లో నటించటం బిగ్ సర్‌ప్రైజ్.. నిజంగా ఆయన నటిస్తున్నారని మొదట్లో తెలియదు.. శ్రీకాంత్ గారు చాలా ఈజ్‌తో ఆ పాత్రనుచేశారు. ప్రేక్షకులు కూడ సర్‌ప్రైజ్ అవుతారు.. ఈచిత్రంలో ప్రతి పాత్రను చాలా జాగ్రత్తగా ప్రత్యేకంగా డిజైన్ చేశారు.



ప్రతి పాత్రకు ఒక మేకోవర్ ఉంది.. ఈసినిమా చాలా మంచి అనుభవం.. విరాట్ కర్ణ ఈచిత్రం కోసం చాలా కష్టపడ్డాడు.. షూటింగ్‌లో చాలా దెబ్బలు కూడతగిలాయి.. తనది చాలా మంచి మనస్తత్వం.. ఇందులో ప్రతిపాత్ర ఫెరోషియస్‌గా ఉంటుంది. ద్వారకా క్రియేషన్స్ నాకు ఇష్టమైన సంస్థల్లో ఒకటి.. మిర్యాల రవీంద్రరెడ్డిగారు ఎక్కడా రాజీప దకుండా అత్యున్నత ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈచిత్రాన్ని భారీగా నిర్మించారు.. అన్నిరకాల పాత్రలు చేస్తాను. అమ్మమ్మ పాత్ర కూడ చేస్తాను. అయితే ఆపాత్ర చూసిన తర్వాత అమ్మమ్మగురించి మాట్లాడుకునేలా ఉండాలి.

# సుహాస్ 'కేబుల్‌రెడ్డి' ఫస్ట్‌లుక్

వరుస విజయాలతో దూసుకుపోతున్న వెరీ టాలెంటెడ్ సుహాస్ తన చిత్రాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు.. కెరీర్ ప్రారంభం నుంచి యూనిక్ కథలను ఎంచుకుంటున్నారు.. ప్రస్తుతం సుహాస్ చేస్తున్న చిత్రం కేబుల్‌రెడ్డి. ఈచిత్రానికి శ్రీధర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఫ్యాన్ మేడ్ ఫిలింస్ బ్యానర్‌పై బాలు వల్లు, ఫణి ఆచార్య, మణికంఠ జెఎస్ నిర్మిస్తు న్నారు.. ఇపుడు విడుదలైన ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సుహాస్‌ని కేబుల్‌రెడ్డిగా టైటిల్ రోల్‌లో ప్రజెంట్ చేసింద. టైటిల్ ఫస్ట్‌లుక్ పోస్టర్ సుహాస్ కేబుల్ డిష్ ఓనర్‌గా నటిస్తున్నట్టు తెలు స్తోంది. పోస్టర్‌లో 2000 శకం ప్రారంభం లో వాడిన చాలా పోర్ట బుల్ టివిలు కన్పిస్తునానయి.. ఈసినిమాలో సుహాస్‌కుజోడీగా షాలిని కొండేపూడి నటిస్తోంది... స్మరణ్‌సాయి సంగీతం అందిసు న్నారు.. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది.



# 'నీ వెంటే నేను..అంటున్న 'సినీబజార్'

ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు హీరోహీరోయిన్లుగా పరిచయం అవుతున్న విభిన్న ప్రేమకథాచిత్రం నీ వెంటే నేను.. శ్రీవెంకట సుబ్బలక్ష్మి మూవీస్ పతా కంపై అన్వర్ దర్శకత్వంలో వెంట్రావు మోటుపల్లి నిర్మిస్తున్న ఈచిత్రంతో బాలు, స్నేహ హీరోహీరో యిన్లుగా పరిచయం అవుతున్నారు. వీరిద్దరూ స్వతహాగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కావటం విశేషం.. ప్రేమలోని కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ క్లీన్ లవబుల్ ఎంటరటైనర్‌గా రూపొందిన చిత్రం సినీబజార్.. అనే డిజిటల్ థియేటర్‌లో అక్టోబర్ 6న ప్రపంచ వ్యాప్తంగా 177 దేశాల్లో విడుదల కానుంది.. ఈసందర్భాన్ని పురస్కరించుకుని హైదరా



బాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత వెంకట్రావు, హీరో బాలు, హీరోయిన్ స్నేహ, సినీబజార్ అధినేత రత్నపురి వెంకటేష్ భాస్కర్ పాల్గొ న్నారు. నిత్యానా యుడు వ్యాఖ్యాతగా వ్యవహరిం చారు. వెంకటేష్ భాస్కర్ మాట్లా డుతూ, నీ వెంటే నేను. చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుం డటం చాలా హ్యాపీగా ఉందన్నారు. క్లీన్ ఎంటర్‌టైనర్ తో పరిచయం అవుతుండటంపట్ల హీరో బాలు, హీరోయిన్ స్నేహ సంతోషం వ్యక్తం చేశారు. వెంకట్రావు, గణేష్ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

# తీవ్రవాదులకు స్వర్గధామంగా కెనడా



## భారత విదేశాంగ శాఖ ధ్వజం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఖలిస్థానీ అంశంపై కెనడా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి తీవ్రంగా తప్పుబట్టింది. ఆ దేశం తీవ్రవాదులు, అతి వాదు లకు స్వర్గధామంగా మారిందని ధ్వజ మెత్తింది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కేంద్ర విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఈ వ్యవహారంపై మీడి యాతో మాట్లాడారు. ఖలిస్థానీ సానుభూతిపరుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ హస్తం ఉండవచ్చని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలు, రాజకీయ ప్రేరేపితమేనని దుయ్య బట్టారు. ఇక భద్రతాపరమైన పరిస్థితుల కారణంగానే కెనడియన్లకు వీసా సర్వీసులను నిలిపివేసినట్లు ధృవీకరించారు. భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమేనని అనిపిస్తోంది. హర్‌దీప్ సింగ్ నిజ్జర్ ఘటన గురించి ఆ దేశం ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు. కానీ కెనడా గడ్డపై జరుగుతున్న నేరపూరిత కార్యకలాపాలు, వ్యతిరేక శక్తులకు సంబంధించి అన్ని ఆధారాలను ఆ దేశానికి ఇచ్చాం. గత కొన్నేళ్లుగా దాదాపు 20,25 మంది వ్యక్తులను మనదేశానికి అప్పగించాలని కెనడాను కోరాం. అయితే అటువైపు నుంచి ఎలాంటి స్పందనా లేదు. మన డిమాండ్లపై కెనడా ఎలాంటి చర్యలు చేపట్ట లేదు. ఆ దేశం వ్యవస్థీకృత నేరాలకు అడ్డాగా మారుతోంది. తీవ్రవాదులు, అతివాదులకు స్వర్గధామంగా ఉంటోంది. అంతర్జాతీయంగా పోతున్న పరువు గురించి కెనడా ఆలోచించుకోవాలి అని బాగ్చి దుయ్యబట్టారు. ఆ దేశంలో మన హైకమిషన్లు, కాన్సు లేట్లను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు పెరుగుతున్నాయి. ఈ పరిణామాలు సాధారణ కార్య కలాపాలకు ఆటంకం కలి గిస్తున్నాయి. భద్రతా పరమైన ఉద్రిక్తతల కార ణంగానే కెనడియన్ల వీసా దరఖాస్తులను ప్రక్రియలను హైకమిషన్లు, కాన్సులేట్లు పూర్తిచేయ లేకపోతున్నాయి. అందుకే అన్ని రకాల వీసాల జారీలను నిలిపివేశాం. ఇతర దేశాల నుంచి దరఖాస్తులు చేసుకునే కెనడియన్లకు కూడా వీసాలు ఇవ్వలేం. కెనడియన్లు భారత్‌కు రాకుండా అడ్డుకోవాలనేది మా విధానం కాదు. సరైన వీసాలతో వారు ఎప్పుడైనా ఇండియాకు రావచ్చు. కానీ ఆ దేశంలోని పరిస్థితులు మన హైకమిషన్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి అని బాగ్చి వివరించారు. కెనడాలో ఉన్న మన దౌత్యవేత్తల కంటే భారత్‌లో ఆ దేశ దౌత్యవేత్తల సంఖ్య చాలా ఎక్కువ. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య సమానత్వం ఉండాలి. అంతేగాక భారత అంతర్గత వ్యవహారాల్లో కెనడా దౌత్య వేత్తలు జోక్యం చేసుకుం టున్నారు. కెనడా తమ దౌత్య సిబ్బందిని తగ్గించు కోవాల్సి న అవసరం ఉం ది. ఇక మనదేశంలో ఉన్న విదేశీ దౌత్యవేత్తలకు పూర్తి భద్రత కల్పి స్తున్నాం. కెనడా కూడా మన దౌత్య వేత్తల భద్రత పట్ల అంతే నిబద్ధతతో ఉండాలని మేం కోరు తున్నాం అని బాగ్చి వెల్లడించారు. ఇక ట్రూడో ఆరోపణలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లామని, ఆయన తోసి పుచ్చారన్నారు. కెనడాలోని భారత పౌరు లకు అడ్వైజరీ జారీ చేశామన్నారు.

# చర్చించే ధైర్యం మాకుంది! చైనా సరిహద్దు వివాదంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చైనా నుంచి ఎదురవుతున్న సరిహద్దు సవాళ్లపై పార్లమెంటులో చర్చకు నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరాకరిస్తోందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. అంతరిక్ష రంగంలో భారత విజయాలపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించగా ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎంపి అధిర్ రంజన్ చౌదరి కల్పించుకుని చైనాతో సరిహద్దు ప్రతిష్టంభనను ప్రస్తావించారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ చైనాతో సరిహద్దు వివాదంపై చర్చించే ధైర్యం తమకు ఉందని వ్యాఖ్యానించారు. చంద్రయాన్ 3 సహా భారత్ సాధించిన ఆయా అంతరిక్ష విజ యాలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రత, దేశ సరిహద్దును రక్షించడంలో సైన్స్ పాత్రను ప్రస్తావించారు. ఈ సందర్భంలో లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి జోక్యం చేసుకుంటూ చైనాతో సరిహద్దు వివాదాన్ని లేవనెత్తారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేశారు. దీనికి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ నాకు ధైర్యం ఉంది. చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా 2020లో గల్వాన్ ఘర్షణల అనంతరం భారత్, చైనాల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన విషయం తెలిసిందే. ఇరుదేశాల సైనిక అధికారుల మధ్య విడ తలవారీ చర్చలతో సరిహద్దులోని కొన్నిచోట్ల వివాద పరిష్కారాలు జరిగాయి. అయితే ఇప్పటికీ అయి దారు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల విదేశీ వ్యవహారాలమంత్రి జైశంకర్ వెల్లడించారు.

# కొత్త పార్లమెంట్ భవనం వద్ద మెరిసిన తమన్నా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** సినీనటి తమన్నా నూతన పార్లమెంట్ భవనాన్ని సందర్శించారు. తనకు అందిన ఆహ్వానం మేరకు పార్లమెంట్ కొత్త భవనానికి విచ్చేసిన ఈ జైలర్ నటి ఎర్రరంగు చీరలో మెరిశారు. ఆమె పార్లమెంట్ భవనం వద్దకు రాగానే అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులు ఆమెను పలకరించారు. ఈ సందర్భంగా తమన్నా మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడం శుభపరిణామమన్నారు. ఈ చారిత్రక బిల్లును తీసుకొచ్చిన మోడీ సర్కార్‌పై ప్రశంసలు కురిపించారు. తాజా రిజర్వేషన్ల బిల్లుతో మహిళలకు మరింత సాధికారత లభిస్తుందని ఈ బిల్లు సామాన్యులు సైతం రాజకీయాల్లో చేరేలా స్ఫూర్తి నిస్తుందని వ్యాఖ్యానించారు. తమన్నాతో పాటు మరో నటి దివ్యాదత్తా కూడా ఉన్నారు. మరోవైపు నూతన పార్లమెంట్ భవనంలో సభా కార్యకలాపాలు మొదలైన తర్వాత బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ప్రత్యేక సెషన్‌కు హాజరైన విషయం తెలిసిందే. అలాగే సినీతారలు షెహనాజ్ గిల్, భూమి పెడ్నేకర్ నిన్న పార్లమెంట్ భవనం వదనదకు విచ్చేసి కేంద్రం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రశంసలు కురిపించారు. ఈ బిల్లు ఓ కీలక ముందడుగు అని మహిళలకు హక్కులు, సమానత్వం కల్పిస్తే తల్లిదండ్రులు కూడా ఆడపిల్లలకు అండగా ఉంటారన్నారు. తద్వారా దేశంలో చాలా మార్పులు వస్తాయని షెహనాజ్ గిల్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ల బిల్లు గురువారం రాజ్యసభ ముందుకొచ్చింది. కేంద్ర



## మహిళా బిల్లుపై హర్షం

న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ బిల్లు ఎగువ సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులు దీనిపై చర్చ చేపట్టారు. ఇప్పటికే ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందిన విషయం తెలిసిందే. రాజ్యసభలోనూ చర్చ పూర్తయిన అనంతరం ఓటింగ్‌ప్రక్రియ చేపట్టి బిల్లులను ఆమోదించనున్నాయి. అయితే ఉభయ సభల్లో ఈ బిల్లు ఆమోదం పొందినపనపటికీ దీని అమలు మాత్రం 2029 తర్వాతేనని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. 2024 ఎన్నికలు కాగానే జనగణన, డీలిమిటేషన్ ప్రక్రియలు చేపట్టి సాధ్యమైనంత త్వరగా చేపడతామని కేంద్రం చెబుతోంది. అయితే ఈ బిల్లును అమలులో ఆలస్యం చేయడం ద్వారా మహిళల్ని మోడీ సర్కార్ తప్పుదోవ పట్టిస్తోందంటూ పలు విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి.



# జనవరిలో పాకిస్థాన్ ఎన్నికలు:వెల్లడించిన ఆ దేశం ఎన్నికల సంఘం

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 21:** పాకిస్థాన్‌లో సాధారణ ఎన్నికల నిర్వహణపై ఆ దేశ ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. వచ్చే యేడాది చివరి వారంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. తమ దేశంలో నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన పనులను సమీక్షించామని, డీలిమిటేషన్ చేసిన నియోజకవర్గాల తొలి జాబితాను సెప్టెంబర్ 27న ప్రచురించనున్నట్లు పిఇసి తెలిపింది. అభ్యంతరాలు, సలహాను స్వీకరించిన అనంతరం నవంబర్ 30న తుది జాబితాను జారీ చేయనున్నట్లు వెల్లడించింది. పాకిస్తాన్‌లో ప్రస్తుతం ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ ఆగస్టు 9న ముందస్తుగా రద్దు కావడంతో 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వ పదవీకాలం పూర్తవడానికి కొద్దిరోజులముందే జనాభా లెక్కలు పూర్తి చేసి కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేశాకే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు.

నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు నాలుగు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నందున 90 రోజుల్లోగా జరగాల్సి న ఈ ఎన్నికలు నిర్ణీత గడువు కన్నా మరింత ఆలస్యం కావచ్చనే చర్చ జరిగింది. మార్చి, ఏప్రిల్‌లలో ఇంటింటికీ తిరిగి సేకరించిన జనాభా లెక్కలకు ఇప్పటికే ఆమోదం లభించింది.

# కేంద్ర ప్రభుత్వం నుంచి స్మార్ట్‌ఫోన్లకు 'అలర్ట్ మెసేజ్'

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఎమర్జెన్సీ అలర్ట్ పేరుతో ఒక మెసేజ్ వస్తుంది. పెద్ద సౌండ్‌తో ఒక ఫ్లాష్ మెసేజ్ వస్తోంది. ఎమర్జెన్సీ అలర్ట్ సర్వ్ పేరుతో వస్తున్న ఈ మెసేజ్ చూసి చాలా మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఆందోళన పడుతున్నారు. జులై 20, ఆగస్టు 17వ తేదీల్లో కొంతమంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఈ మెసేజ్ రాగా, ఇప్పుడు మళ్లీ వస్తోంది. ఈ మెసేజ్ ఎవరు పంపారనేది తెలియక స్మార్ట్‌ఫోన్ యూజర్లు గందరగోళానికి గురవుతున్నారు. కానీ ఈ మెసేజ్ గురించి తాజాగా అసలు విషయం బయటపడింది. కేంద్ర ప్రభుత్వమే ఈ మెసేజ్ పంపిస్తుంది. భూకంపాలు, వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకుగాను టెస్టింగ్‌లో భాగంగా ఇలా మెసేజ్‌లు పంపుతున్నారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ అలర్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించింది. ఇది పనిచేస్తుందా? లేదా అనేది తెలుసుకునేందుకు పరీక్షించేందుకు ఇలా మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను టెస్టింగ్ చేసేందుకు ఈ మెసేజ్ పంపుతున్నామని, దీనిని పట్టించుకోవద్దని మెసేజ్‌లో ఉంది. వరదలు, భూకంపాల సమయంలో అలర్ట్ చేసేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని రాసి ఉంది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ దీనిని రూపొందించిందని ఆ మెసేజ్‌లో ఉంది. కొంతమందికి దీని గురించి తెలియక ఎమర్జెన్సీ అలర్ట్ అని రాగానే భయపడుతున్నారు. తమ ఫోన్‌కు ఏదో అయిందని ఆందోళనకు గురవుతున్నారు. కానీ ఆ తర్వాత అసలు విషయం తెలయడంతో ఊపిరిపీల్చుకుంటున్నారు. దేశవ్యాప్తంగా దశలవారీగా కేంద్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ అలర్ట్ వ్యవస్థను టెస్టింగ్ చేస్తోంది. అందులో భాగంగా గురువారం ఉదయం కొంతమందికి మెసేజ్‌లు వచ్చాయి.

# హిందువులు కెనడాను వీడండి వేర్పాటువాది బెదరింపు



**ఒట్టావా,సెప్టెంబరు 21:** కెనడా– భారత్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేల నిషేధిత సంస్థలకు చెందిన నేతల బెదిరింపు ప్రకటనలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న సిక్కు వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. కెనడాలో నివసిస్తున్న హిందువులు దేశం విడిచి వెళ్లిపోవాలని వార్నింగ్ ఇవ్వడం కలకలం రేపుతోంది. ' కెనడా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోన్న కొంతమంది ఇండో–హిందువులు కెనడా పట్ల నిబద్ధతను చాటడం లేదు. కెనడా నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నప్పటికీ, భారత్‌కు మద్దతు పలుకుతున్నారు. ఏ దేశ ప్రయోజనాలు, రక్షణ కోసం ఆసక్తి చూపుతున్నారో అటువంటి వారు తిరిగి భాతర్‌కు వెళ్లాలి' అని గురుపత్వంతన పన్నూ చెబుతున్నట్లు ఓ విడియో వైరల్‌గా మారింది. హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ మృతిని కొందరు వేడుక చేసుకున్నారని ఆరోపించిన అతడు, ఖలిస్థానీ వ్యతిరేక శక్తులకు కెనడాలో చోటు లేదన్నాడు. ఇలా పన్నూ బెదిరింపులపై కెనడాలో హిందూ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సిఖ్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థను స్థాపించగా, వ్యవస్థాపకుల్లో గురుపత్వంతన సింగ్ పన్నూ కూడా ఒకడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత్ ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. తాజాగా కెనడాలో జరుగుతోన్న పరిణామాలపై పన్నూ సందించాడు., కెనడా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇండో–కెనడియన్ హిందువులు వ్యవహరిస్తున్నారని ఆరోపించిన అతడు, అటువంటి వారు తిరిగి భారత్ వెళ్లిపోవాలని బెదిరించాడు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న వేళ, హిందువులపై బెదిరింపులకు పాల్పడడంపై అధికార పార్టీ సభ్యులే తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో దేశంలోని హిందువులను లక్ష్యంగా చేసుకోవడంపై అధికారపార్టీ చట్టసభ సభ్యుడు చంద్రఆర్య విస్మయం వ్యక్తంచేశారు.

# ఇక మేము ఆయుధాలివ్వం.. ఉక్రెయిన్‌కు షాకిచ్చిన పోలండ్!

**కీవ్, సెప్టెంబరు 21:** ఉక్రెయిన్‌కు పొరుగు దేశం పోలాండ్ దిమ్మతిరిగే షాకిచ్చింది. ధాన్యం వివాదం ముదిరితే, తాము భవిష్యత్తులో ఉక్రెయిన్‌కు ఎటువంటి ఆయుధాలను సరఫరా చేయలేమని తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని పోలాండ్ ప్రధాని మతౌజ్ మోరవియోకి సోషల్ మీడియాలో ప్రకటించారు. ఉక్రెయిన్ ఓ పక్క రష్యాపై ఎదురుదాడులను మెల్లగా పెంచుతున్న సమయంలో పోలాండ్ ప్రకటన దానికి భారీ షాక్‌గా మారింది. రష్యా యుద్ధం ప్రకటించిన నాటి నుంచి చాలా దేశాలు భయపడుతున్న సమయంలో కూడా ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా పోలాండ్ నిలిచింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడానికి మిగిలున్న అతి తక్కువ మార్గాల్లో పోలాండ్ ఒకటి. నాటో నుంచి ఇక్కడికి తరలించిన ఆయుధాలను రైలు, రోడ్డు మార్గాల్లో ఉక్రెయిన్‌కు చేరుస్తున్నారు. దీంతో పాటు పోలాండ్ కూడా సొంతంగా కొన్ని ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందిస్తోంది. ఈ యేడాది ప్రారంభంలో ఉక్రెయిన్ నుంచి ధాన్యం దిగుమతులపై ఐరోపా సమాఖ్య నిషేధాన్ని విధించింది. ఎందుకంటే చౌకగా లభించే ఉక్రెయిన్ ధాన్యం స్థానిక మార్కెట్లలోకి వస్తే స్థానిక రైతుల ఉపాధి దెబ్బతింటుందనే భయాలు ఈయూ దేశాల్లో ఉన్నాయి. కానీ గత వారం ఐరోపా సమాఖ్య ఈ నిషేధాన్ని ఎత్తివేయాలని నిర్ణయించింది. దీనిని పోలాండ్, హంగేరీ, స్లోవేకియా దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తాము ఎట్టి పరిస్థితుల్లో ఉక్రెయిన్ ధాన్యాన్ని తమ దేశంలోకి రానీయబోమని చెప్పారు. మరోవైపు ఈ మూడు దేశాలపై ఉక్రెయిన్ నుంచి తీవ్ర నిరసన ఎదురైంది. అంతేకాకుండా, ఈ మూడు దేశాలపై దావాలు కూడా దాఖలయ్యాయి. ధాన్యం వివాదంపై ఐక్యరాజ్యసమితిలో జెలెన్‌స్కీ మాట్లాడుతూ ఈ దేశాలను పరుషపదాలతో విమర్శించారు. ఓ దశలో రష్యాకు సాయం చేస్తున్నాయని ఆరోపించారు. ' రాజకీయంగా సాయం చేస్తున్నట్లు కనిపించినా, ధాన్యం నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. వారు సొంతంగానే తమ పాత్ర పోషిస్తున్నట్లు కనిపిస్తున్నా, మాస్కోలోని వారి కోసం అసలు వేదికను సిద్ధం చేస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. జెలెన్‌స్కీ పరుషంగా మాట్లాడడంపై పోలాండ్ తక్షణమే స్పందించింది. ఆయన వ్యాఖ్యలను ఖండించింది. అంతేకాకుండా ఉక్రెయిన్ దౌత్యవేత్తకు సమన్లు జారీచేసి నిరసన తెలిపింది. మరోవైపు పోలాండ్ ప్రధాని మతౌజ్ మోరవియోకి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ' ఉక్రెయిన్ ధాన్యం దిగుమతుల కోసం స్థానిక మార్కెట్‌ను అస్థిర పర్చలేను. కానీ మా రవాణా మార్గాలను ఉపయోగించుకొని ఆ దేశం ఎగుమతులు చేసుకోవడానికి అడ్డం చెప్పం. అలాగని ఆ ఖర్చును మేము భరించబోం. అవసరమైతే వాటి ద్వారా ఆదాయం సంపాదిస్తాం. అంతేకాదు మేము ఉక్రెయిన్‌కు ఇక ఆయుధాలు ఇవ్వబోం. మమ్మల్ని మేము అత్యాధునిక ఆయుధాలతో బలోపేతం చేసుకోవడంపై దృష్టిపెడతాము' అని వివరించారు. దీంతో పాటు ఉక్రెయిన్ ఒలిగార్క్‌లు అక్కడి ధాన్యాన్ని పోలిష్ మార్కెట్, స్థానిక రైతుల పరిస్థితులను పట్టించుకోకుండా తమ దేశంలోకి డంప్ చేస్తున్నారని ఆరోపించారు. నల్ల సముద్రం ధాన్యం డీల్‌ను రద్దు చేసుకొని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విసిరిన



పాచిక పారింది. ఇది ఉక్రెయిన్ మిత్రపక్షాల మధ్య బంధం బీటలు వారేట్లు చేసింది. వాస్తవానికి పుతిన్‌కు ఒకప్పటి సోవియట్‌లోని భాగమైన తూర్పు ఐరోపాప దేశాల మార్కెట్లపై మంచి అవగాహన ఉంది. దీంతో ఉక్రెయిన్ ధాన్యాన్ని నల్లసముద్రం వైపు ఎక్కువగా రానీయకపోతే, అది భూమార్గంలో పోలాండ్ సహా ఇతర దేశాలవైపు వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడు ఆయా దేశాల స్థానిక రైతులు గగ్గోలు పెట్టడం మొదలైతే, అక్కడి ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుందన్నది పుతిన్ వ్యూహం. తాజా పరిణామాలు మాస్కోకు కలిసొచ్చే అవకాశం ఉంది.

# కెనడాలో మరో ఖలిస్థానీ సానుభూతిపరుడి హత్య



**టొరంటో, సెప్టెంబరు 21:** ఖలిస్థానీ అంశంలో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ మరో ఘటన చోటుచేసుకుంది. కెనడాలో మరో ఖలిస్థానీ సానుభూతిపరుడు హత్యకు గురైనట్లు తెలుస్తోంది. విన్నిపెగ్‌లో బుధవారం ప్రత్యర్థి గ్యాంగ్ జరిపిన దాడిలో గ్యాంగ్‌స్టర్ సుఖ్‌దోల్ సింగ్ అలియాస్ సుఖా దునెకే మరణించినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు. కాగా ఈ హత్య తమ పనేనని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సామాజిక మాధ్యమాల్లో ప్రకటించుకుంది. పంజాబ్‌లోని మోఘా జిల్లాలో దేవిందర్ బంబిహా గ్యాంగ్‌కు చెందిన సుఖా దునెకేపై భారత్‌లో పలు క్రిమినల్ కేసులున్నాయి. 2017లో అతడు నకిలీ ధృవ పత్రాలతో కెనడాకు పారిపోయినట్లు సమాచారం. అక్కడకు వెళ్లిన తర్వాత కెనడా కేంద్రంగా పనిచేస్తున్న గ్యాంగ్‌స్టర్ అర్షదీప్ సింగ్ ముఠాలో చేరినట్లు నిఘా వర్గాల సమాచారం. ఖలిస్థానీ ఉద్యమంలో సుఖా కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. పంజాబ్‌కు చెందిన దాదాపు 30 గ్యాంగ్‌స్టర్లు ప్రస్తుతం భారత్‌లో కేసుల నుంచి తప్పించుకునేందుకు వివిధ దేశాలకు పారిపోయినట్లు నిఘా వర్గాల సమాచారం. వీరు తప్పుడు ప్రయాణ పత్రాలతో లేదా దేశ సరిహద్దులు దాటి నేపాల్ మీదుగా ఇతర దేశాలకు వెళ్లి అక్కడ అక్రమంగా ఆశ్రయం పొందుతున్నట్లు తెలుస్తోంది. వీరిలో 8 మంది కెనడాలో ఉన్నట్లు తెలిసింది. అందులో ఒకడైన సుఖా తాజాగా కాల్పుల్లో మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత్, కెనడా మధ్య వివాదం రాజుకున్న వేళ ఈ ఘటన చోటు చేసుకోవడం విశేషం. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ అధినేత అయిన నిజ్జర్ ఈ యేడాది జూన్‌లో కెనడాలో హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో ఓ గురుద్వారా వెలుపల దుండగులు అతడిని కాల్చి చంపారు.

# జి20కోసం వచ్చి ప్రెసిడెన్షియల్ సూట్‌ను తిరస్కరించిన ట్రూడో!

**టొరంటో, సెప్టెంబరు 21:** జి20 సదస్సులో భాగంగా భారత్‌కు వచ్చిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రెసిడెన్షియల్ సూట్‌లో ఉండేందుకు నిరాకరించినట్లు తెలుస్తోంది. దీనిపై అప్పట్లో భారత నిఘా వర్గాలు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రపంచ దేశాలకు చెందిన అధినేతలు భారత్‌కు వచ్చిన విషయం విదితమే. ఈ సందర్భంగా కెనడా ప్రధాని కోసం భారత ప్రభుత్వం ఢిల్లీలోని ' ది లలిత్' హోటల్‌లో ప్రెసిడెన్షియల్ సూట్‌ను బుక్ చేసింది. కానీ ఆయన అందులో ఉండేందుకు నిరాకరించారు. దానికి బదులుగా సాధారణ గదిలో బస చేశారని ప్రెసిడెన్షియల్ సూట్ భద్రతను పర్యవేక్షించిన ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. జి20 సదస్సు అతిథుల కోసం ఢిల్లీలోని 30 ప్రముఖ హోటళ్లలో గదులను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ముఖ్యంగా దేశాధ్యక్షులు, ప్రధానుల కోసం భద్రతా వర్గాల సూచనల మేరకు ప్రెసిడెన్షియల్ సూట్‌లను సిద్ధం చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఐటిసి మౌర్య షెరటాన్‌లో, చైనా ప్రధాని లీ చియాంగ్ తాజ్ ప్యాలెస్‌లో బస చేశారు. సదస్సు ముగిని తర్వాత కూడా కెనడా ప్రధాని ఆలస్యంగా స్వదేశానికి బయల్దేరిన విషయం విదితమే. సెప్టెంబరు 10న భారత్ నుంచి బయల్దేరాల్సి ఉండగా, విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో భారత ప్రభుత్వం కెనడా ప్రధాని కోసం ఎయిరిండియా వన్‌ను ఆఫర్ చేసింది. అయితే కెనడా బృందం మాత్రం దీనిని తిరస్కరించి, తమ విమానంలో తిరిగి వెళ్లేందుకు మొగ్గు చూపింది. భారత్–కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన హెచ్చరికలను కెనడా తోసిపుచ్చింది. అన్ని దేశాల ప్రజలకు కెనడా సురక్షితమైందని ఆ దేశ ప్రజా భద్రతా వ్యవహారాల మంత్రి డిమినిక్ లెబ్లాంక్ అన్నారు. కెనడాలో పర్యటించే, నివసించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. కెనడాలో కొన్ని చోట్ల భారత వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది. అంతకుముందు కెనడా ప్రభుత్వం కూడా భారత్‌లో పర్యటిస్తున్న తమ దేశ పౌరులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.



# రాజ్యసభ, కౌన్సిళ్లలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చలో విజయసాయి రెడ్డి విజ్ఞప్తి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21 , ప్రభాతవార్త ప్రతినిధి** రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండళ్లలో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్ కలి ్పంచాలని వైఎస్సా ర్సీపి సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజఞప్తి చేశారు. రాజ్యసభలో గురువారం మహిళా రిజర్వేషన్ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఈ బిల్లుకు విస్పష్టంగా మద్ధతు తెలుపుతోందన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు రాజ్యసభ, రాష్ట్రాల శాసన మండల్లలో మహిళల రిజర్వేషన్ ను విస్మరించడం తగదని అన్నారు. రాజ్యసభ, శాసన మండలిల్లో సభ్యులు తమ టర్మ్ పూర్తికాగానే రిటైర్‌అవుతుంటారని, అందువల్ల రెండేళ్లకు ఒకసారి ఖాళీలు ఏర్పడుతుంటాయన్నారు.



కాబట్టి రాజ్యసభ, శాసన మండలిల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగంలో ఆర్టికల్ 80,171 లను సవరించాలని నాయ్యశాఖ మంత్రికి విజఞప్తి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వం మాదిరిగానే చరిత్రలో మహిళాల ఔనత్యాన్ని చాటి చెప్పేలా సెప్టె ంబర్ మాసాన్ని చారిత్రక మహిళా మాసంగా జరుపుకునేలా ప్రకటించాలని ఆయన విజఞప్తి చేశారు. ఏపీలో మహిళలకు 50శాతానికి మించే రిజరే ్వషన్స్ ఉన్నాయనాన ్నరు. రాష్ట్రంలో 13 జిల్లాపరిషత్ చైర్మన్ పదవుల్లో ఏడుంటిని మహిళలకు, 26 వైస్‌చైర్మన్‌పోస్టులకు 15 పోస్టులను మహిళలకు, మున్సి ఫల్ కార్పొరేషన్స్‌లో 36మేయర్ , డిప్యూటీ మేయర్ పోస్టులలో 50 శాతం అంటే 18 పోస్టుల్లో మహిళల నియామకం జరిగిందన్నారు. 671 మున్సి పల్ కార్పొరేషన్ , వార్డు సభ్యుల పదవుల్లో 53.8శాతం మహిళలకే చైర్‌పర్స న్‌లుగా ఎన్నికయ్యారన్నారు. గ్రామ సర్పంచుల్లో 57శాతం, ఎపీటీసీలలో 54శాతం,మండల అధ్యక్షుల్లో 53శాతం , జెడ్‌పీటీసీలలో 53శాత ం మహిళ సభ్యులే ఉన్నారని ఆయన వివరించారు. అలాగే, వార్డు, గ్రామ వాలంటీర్లు లలో 53 శాతం, వార్డు, గ్రామ సచివాలయ అధికార్లులో 51శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన తెలిపారు.

# రూ.10వేలు లంచంతో పట్టుబడిన టాంగెడ్కో ఇంజనీరు


**కోయంబత్తూరు, సెప్టెంబరు 21:** విజిలెన్స్, అవినీతినిరోధక డైరెక్టరేట్ అధికారులు గురువారం 10వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా టాంగెడ్కో ఇంజనీరును వలపన్ని పట్టుకున్నారు. తన ఇంటికి త్రీఫేస్ కనెక్షన్ ఇచ్చేందుకుగాను జూనియర్ ఇంజనీరు బాలకృష్ణన్ 40 వేల రూపాయలు లంచం డిమాండ్‌చేసారని, అడ్వాన్సు గా పదివేల రూపాయలు ఇవ్వాలని పట్టుబట్టినట్లు ఫిర్యాది ఆర్ కృష్ణకుమార్ తెలిపాడు. భారీ ఎత్తున లంచం సొమ్ము చెల్లించుకునే స్తోమతలేక అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించాడు. దీనితో విజిలెన్స్ ఎసిబి అధికారులు చాకచక్యంగా వలపన్ని ఇంజనీరును పట్టుకున్నారు. చెన్నైలోని బీసెంట్‌నగర్ కార్యాలయంలోనే పదివేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఎసిబి అధికారులు వెల్లడించారు. అడయార్‌లో కొత్తగా నిర్మించుకున్న ఇంటికి కనెక్షన్‌కోసం వెళితే 40వేల డిమాండ్‌చేసారని, ముందు పదివేల అడ్వాన్సు ను బలవంతంచేయడంతో విధిలేక ఎసిబి అధికారులను ఆశ్రయించాడు.

# సొమ్ముల ప్రలోభాలతోనే చట్టసభల్లోకి కోటీశ్వరులు

## అవినీతి వ్యతిరేక ప్రచారంలో అరుణాచల్ సిఎం పెమా ఖండూ

**ఇటానగర్, సెప్టెంబరు 21:** ఎన్నికల్లో సొమ్ముల సంస్కృతిని వీడాలని అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమాఖండూ ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఎన్నికల్లో సొమ్ములు ఎరవేసే ఓటుబ్యాంకు రాజకీయాలపై తాను రాష్ట్రంలో విస్తృతప్రచారం నిర్వహిస్తున్నట్లు పెమా ఖండు చెపుతూ ప్రజలు తన ప్రజారంలో కలిసిరావాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని దిగువ శుభాన్‌శ్రీ జిల్లాలోని యాచులిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ పనితీరు ఆధారంగానే నాయకులను ఎన్నుకోవాలని, డబ్బులతో కాదని, సొమ్ము సంస్కృతిని వీడాలని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిభకలిగిన పనితీరు మెండుగా ఉన్నవారికే పట్టం కట్టాలని కోరారు. అరుణాచల్‌ప్రదేశ్ ఎన్నికలు వచ్చే ఏడాదిజరగనున్నాయి. అవినీతిపై మనం తరచూ ఫిర్యాదులుచేస్తుంటామని,అ యితే అవినీతి ఎక్కడప్రారంభం అవుతున్నదనేది మాత్రం ఆలోచించడంలేదని, ఓటరు తన ఓటుహక్కును డబ్బుకు అమ్ముడుపోయిన చోటనే అవినీతి ప్రారంభం అవుతున్నదని ఆయన గుర్తుచేసారు. దురదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో సొమ్ములు విరజమ్మినవారే ఎన్నికవుతూ వస్తున్నారని అన్నారు. ఈ వ్యవస్థను ఇకపై నిలిపివేయాలని ఆయన కోరారు.

# భారతీయ వైద్య విద్యార్థులు ఇకపై విదేశాల్లోనూ ప్రాక్టీస్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** భారతీయ వైద్య విద్యార్థులు ఇకపై విదేశాల్లో కూడా ప్రాక్టీసప్ చేయొచ్చని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఈ మేరకు వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెడిల్ ఎడ్యుకేషన్ (డబ్ల్యూఎఫ్ఎంఇ) నుంచి జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) వచ్చే 10 యేళ్ల కాలానికి గుర్తింపు లభించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో భారత్‌లో వైద్య విద్య అభ్యసించిన వారు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాతో పాటు న్యూజిలాండ్‌లలో పీజీ కోర్సుల్లో చేరడంతో పాటు ప్రాక్టీస్ చేయొచ్చని వెల్లడించింది. 2024 నుంచి భారతీయ వైద్య విద్యార్థులు విదేశాల్లో విద్య, ప్రాక్టీస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో ఉన్న రాబోయే పదేళ్లలో ఏర్పాటయ్యే వైద్య కళాశాలలు డబ్ల్యూఎఫ్ఎంఇ గుర్తింపు పొందుతాయని కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం దేశంలో 706 వైద్య కళాశాలలు ఉన్న విషయం విదితమే. ' ఈ వెసులుబాటుతో భారతీయ వైద్య కళాశాలలకు, నిపుణులకు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుంది. విదేశాల్లోని వైద్య విద్యాసంస్థలకు భారత్‌లోని కళాశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయి. వైద్య విద్యలో సరికొత్త ఆవిష్కరణలకు ఇది తోడ్పాటునందిస్తుంది. భారత్‌లో అందించే వైద్య విద్య అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉందనేందుకు డబ్ల్యూఎఫ్ఎంఇ గుర్తింపు నిదర్శనం. దీని వల్ల భారతీయ వైద్య విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడైనా తమ కెరీర్‌ను కొనసాగించవచ్చు. అంతేకాకుండా విదేశీ విద్యార్థులను భారత వైద్య కళాశాలలు ఆకర్షిస్తాయి' అని ఎన్ఎంసి ప్రతినిధి డాక్టర్ యోగేందర్ మాలిక్ తెలిపారు.

## తాడికొండలో దీక్షాశిబిరంపై వైఎస్సార్సీ రౌడీమూకల రాళ్లదాడి దుర్మార్గం

### - వైఎస్సార్సీబంగాళాఖాతంలో నిమజ్జనం ఖాయం
### - టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడికొండలో తెదేపా దీక్షా శిబిరంలో వైకాపా రౌడీమూకల రాళ్లదాడి దుర్మార్గం అని వినాయక నిమజ్జనానికి వెళ్తే దీక్షా శిబిరం దాడి చేయటానికి సిగ్గులేదా? అని ఏపి తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.తెదేపా కార్యకర్తలపై దాడి చేసి దేవుడిని నిమజ్జనం చేశారని,ప్రజలు త్వరలోనే వైకాపాను బంగాళాఖాతంలో నిమజ్జనం చేస్తారని అన్నారు. ఎమ్మెల్యేనంబూరు శంకరరావు అనుచరులే దాడికి పాల్పడ్డారని అన్నారు.. దీనికి శంకరరావు బాధ్యత వహించాలని అన్నారు. దాడిచేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చంద్రబాబు అరెస్టు తర్వాత.. జగన్‌కి ఎందుకు జ్వరం వచ్చింది

### - రానున్న రోజుల్లో మీరంతా ఊచలు లెక్కించక తప్పదు
### - పేరూరు రిలే దీక్షల్లో మాజీ మంత్రి పరిటాల సునీత హెచ్చరికలు



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత వైసిపి నాయకుల వెన్నులో వణుకు మొదలైందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రామగిరి మండలం పేరూరులో రాప్తాడు నియోజకవర్గ తెలుగు మహిళల ఆధ్వర్యంలోరిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత కూడా దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి పేరూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబును అనవసరంగా అరెస్టు చేయించామన్న భయం వైసీపీ నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం జగన్‌కు ఏకంగా జ్వరం వచ్చిందని కామెంట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే చంద్రబాబు చేసిన నేరమా అంటూ పరిటాల సునీత ప్రశ్నించారు. రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో ఉన్నవారు చంద్రబాబు వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామంటూ సంఘీభావ నిరసనలు చేస్తుండటం ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిలదీశారు. నాలుగేళ్లుగా చంద్రబాబుపై ఏం కేసు పెట్టాలో తెలియక చివరకు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం అంటూ అరెస్టులు చేశారన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేరూరు జలాశయానికి నీరు ఇస్తానని ప్రగల్భాలు పలికారని, కానీ ఆయన చేసింది ఏమి లేదని సునీత అన్నారు. తాము గతంలో తీసుకొచ్చిన ప్రాజెక్టులను రద్దు చేసి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఎమ్మెల్యే సోదరులు చేసిన అక్రమాలపై ఖచ్చితంగా విచారణ జరుగుతుందన్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఆయన కచ్చితంగా బయటకు వస్తారని అప్పటి వరకు మన పోరాటం ఆప కూడదని పరిటాల సునీత సూచించారు.

## దేవుని సాక్షిగా చెబుతున్నా నిజాయితీ గెలుస్తుంది

### మీ దీక్షలకు ఫలితం వస్తుంది - టిడిపి నేతలకు సోదెమ్మ జోస్యం



**తిరుపతి,సెప్టెంబర్ 21 ప్రభాత వార్త ప్రతినిధి:** కుట్రలు, కక్షతో ఓర్వలేకుండా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసులు నిలబడవని, నిజాయితీ గెలుస్తుందని దేవుని సాక్షిగా చెబుతున్నానంటూ టిడిపి నాయకులకు సోదెమ్మ జోస్యం చెప్పింది. ఈ వినూత్నసంఘటన గురువారం ఉదయం తిరుపతి నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద తిరుపతి టిడిపి నేతలు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో భాగంగా దీక్షలో ఉన్న ఇన్‌ఛార్జి సుగుణమ్మ వద్దకు వచ్చిన సోదెమ్మ సోదిచెప్పి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. చంద్రబాబు ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని,త్వరలో విముక్తి కలగాలని దేవుళ్ళను ప్రార్థిస్తూ చేపట్టిన దీక్ష గురువారం కూడా కొనసాగింది. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలని, అవినీతి వైసిపి పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమని నాయకులు ఎం.సుగుణమ్మ, నరసింహయాదవ్, వి.పుష్పావతియాదవ్, సూరా సుధాకర్‌రెడ్డి, మబ్బుదేవనారాయణరెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, దంపూరి భాస్కర్, పులిగోరు మురళి, ఊకా విజయకుమార్, వట్టికుంట చిన్నబాబు. మహేష్‌యాదవ్, బ్యాంకు శాంతమ్మ, కుమారమ్మ, ,కంకణాల రజినీకాంత్‌నాయుడు, బుల్లెట్‌రమణ తదితరులు పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లండన్‌లో మృతిచెందిన ప్రకాశంవాసి

### - జమ్మి సుబ్బారావు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు రావాలని వేడుకుంటున్న తల్లిదండ్రులు



**యర్రగొండపాలెం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త** యర్రగొండపాలెం మండలంలోని అమానిగుడిపాడు గ్రామానికి చెందిన జమ్మిసుబ్బారావు యూకేలో గుండెపోటుతో మృతి చెందిన సంఘటన గురువారం తెలిసింది. ఎమ్మెస్సీ పూర్తి చేసిన సుబ్బారావు యూకేలోని కార్డిఫ్‌లో ఎం.యస్ చేయడానికి ఈనెల 7వ తేదిన అమానిగుడిపాడు నుంచి చెన్నై బయలుదేరి వెళ్లాడు. 8వ తేదిన చెన్నైలో లండన్ ఫ్లైట్ ఎక్కి కార్డిఫ్ చేరుకున్నాడు. 16వ తేదిన కళాశాలలో చేరేందుకు మెట్రోపాలిటిన్ యూనివర్శిటీకి అక్కడ పరిచయమైన స్నేహితులతో బస్సులో బయలు దేరాడు. కార్డిఫ్ యూనివర్శిటీకి చేరేందుకు రెండు బస్సులు మారాల్సి ఉంది. సుబ్బారావు రెండవ బస్సు ఎక్కటానికి సిద్ధమవుతున్న సమయంలో అస్వస్థతకు గురయ్యాడు. ఈ సమయంలో సమీపంలోని షాపులో షోడా తీసుకొని తాగి అక్కడే కుప్పకూలిపోయాడని ఆ విద్యార్థి బంధువులకు తెలిపారు. ఈ సంఘటన జరిగిన తరువాత అక్కడి పోలీసులు ఇంటికి ఫోన్‌చేసి సమాచారం ఇవ్వడానికి ప్రయతి ్నంచారు. అయితే వాళ్లు ఇంగ్లిష్‌లో మాట్లాడుతుండటం వలన సుబ్బారావు తల్లిదండ్రులు జమ్మి శేఖర్, కోటమ్మలు ఏవో కంపెనీకాల్స్ అని వాటిని పట్టించుకోలేదు. బుధవారం కన్సల్టెన్స్ నుంచి సమాచారం అందుకున్న తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. వ్యవసాయంపై జీవించే ఆ కుటుంబం ఒక్కగానొక్క కుమారుడిని ఉన్నత చదువులు చదివించేందుకు సుబ్బారావును యూకేకు పంపారు. సుబ్బారావుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారు ఇక తమ కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లాడని తెలిసి వారు గుండెలవిసెలా విలపిస్తున్నారు. సుబ్బారావు మృతి అమానిగుడిపాడు గ్రామంలో విషాదాన్ని నింపింది.

## గణపయ్యకు శ్రీశైలం మల్లన్న పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రసాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న శ్రీశైలం దేవస్థానం ఈఓ లవన్న, బోర్డు సభ్యులు అధికారులు

**కాణిపాకం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం సిద్ధి, బుద్ధి సమేత స్వామి,అమ్మవార్లకు శ్రీశైలం భ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం గత కొన్నేళ్ళుగా ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీశైలం దేవస్థానం తరపున ఆలయ ఈఓ లవన్న, బోర్డు సభ్యులు జగదీశ్వరరెడ్డి, విజయలక్ష్మీ, అర్చకులు గురువారం ఉదయం కాణిపాకం ఆలయం చేరుకుని స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమ ర్పించారు. వారికి ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఈఓ, బోర్డు సభ్యులకు స్వామివారి దర్శనానంతరం స్వామివారి శేషవస్త్రాలను, చిత్రపటాలను,ప్రసాదాలను అందజేశారు. ఇదిలా వుండగా కాణిపాకం ఆలయానికి పట్టు వస్త్రాలను తీసుకువచ్చిన శ్రీశైలం ఆలయ ఈఓ లవన్న, బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు, సిబ్బందిని దేవస్థానం సత్కరించారు.

## నేటి నుంచి సీమ మీదుగా పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైళ్ల నిర్వహణకు సంబంధించిన పనులు/కారణాలవల్ల ఈ నెల ఆఖరు వరకు పలు రైళ్లను రద్దు చేసినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. ఆర్కోణం-కడప-ఆర్కోణంల మధ్య తిరిగే ల మధ్య తిరిగే 06401/02 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు సర్వీసులతోపాటు తిరుపతి నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07657 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఈ నెల 30 వరకు రద్దు చేశారు.

అలాగే హుబ్లీ నుంచి తిరుపతి వె ళ్లే నెంబర్ 07658 ప్రత్యేక ఎక్స ప్రెస్ రైలును ఈ నెల 23 నుంచి అక్టోబర్ 1 వరకు రద్దు చేశామన్నారు.

## కమిషనర్ కార్యాలయంలో మూలనపడ్డ కాళహస్తీశ్వర దేవాలయం ఫైళ్లు

### పరిశీలించి అనుమతించాలి : ధర్మకర్తల మండలి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన ప్రతిపాదనలు, అంచనాలు కమిషనర్ కార్యాలయంలో మూలుగుతున్నాయని వాటిని పరిశీలించి అనుమతించాలని కోరుతూ ధర్మకర్తల మండలి పలుమార్లు ఇక్కడకు వచ్చిన దేవాదాయశాఖ కమిషనర్, మంత్రికి మొరబెట్టుకున్నారు.అయితే ఇక్కడ తలూపిన అధికారులు తరువాత పట్టించుకోలేదు. ఎన్నికలు తరుముకొస్తున్నాయి. ప్రజలను ఆకర్షించుటకు అభివృద్ధి పనులను చూపించాలి అని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించారు. సమాలోచనలు జరిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. అధికారులు, మంత్రులు అందుబాటులో ఉంటారు.కాబట్టి పెండింగ్ ఫైళ్ళతో విజయవాడ రావాలని సూచించారు.ఈ మేరకు ఎఇఓ ఎకే ధనపాల్‌ను ఫైళ్ళు సిద్ధం చేసుకొని రమ్మని సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి కమిషనర్ కార్యాలయంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలు,అంచనాలకు సంబంధించిన ఫైళ్ళ దుమ్ముదులుపి నివేదికలు సిద్ధం చేస్తున్నారు.ఈ నెల 25 సోమవారం విజయవాడకు ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఎఇఓ ధనపాల్ వెళ్ళటానికి సిద్ధం చేస్తున్నారు.కమిషనర్ కార్యాలయంలో దీర్ఘకాలంగా ీ మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించిన లాడ్జిల స్థల సేకరణ పెండింగ్‌లో ఉంది. అయితే ఆ ఒక్కడు ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న రేట్ల ప్రకారం గజానికి రూ.1.5లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు కమిషనర్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపి ఉన్నారు.ఈ సమస్య పరిష్కరింపబడలలేదు. కమిషనర్ కార్యాలయం నుంచి ఎలాంటి జవాబు లేదు.ఇక పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముడిపడి ఉన్న కుమారస్వామి తిప్ప వద్ద నాలుగు ఇళ్ళు, గంగమ్మ ఆలయం వద్ద ఒక ఇల్లు, రాజగోపురం పక్కన మూడు ఇళ్ళకు సంబంధించిన భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపులకు సంబంధించిన ఆమోదం కోసం సుమారు ఏడాదికి పైగా కమిషనర్ కార్యాలయంలో ఫైళ్ళు మగ్గుతున్నాయి.ఇక కైలాసగిరి మార్గంలో ఇప్పటికే రూ.17కోట్లు వెచ్చించి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు.ఇంకా రూ.7కోట్లు కావాల్సి ఉందని ప్రతిపాదించారు. ఈ ఫైలు కూడా కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉంది. దీనికి అనుమతి రావాల్సి ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు సేవలను ధర్మకర్తల మండలి ఆమోదించి అమలు చేస్తున్నది కాని కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతి లభించలేదు.అలాంటి సేవలకు సంబంధించిన ఫైళ్ళను కూడా అనుమతి కోసం సిద్ధం చేసుకున్నారు.అలాంటి ససేవల్లో సూర్యభగవానునికి ఆదివారం ఒక్క రోజు మాత్రమే రూ.300ల టిక్కెట్లుతో సేవను అనుమతించారు.కానీ కమిషనర్‌కార్యాలయం నుంచి అనుమతి లభించలేదు. అలాగే సంకట హర చతుర్థశి సందర్భంగా ఆర్జిత సేవగా మార్చారు.భక్తుల సౌకర్యార్థం రూ.300లతో ఆర్జిత సేవగా అమలు చేస్తున్నారు. ఇక అంతరాలయ దర్శనం రూ.500లు ఆశీర్వచనం రూ.500లతో ప్రతిపాదించారు.కానీ కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతి లేదు.ఇక జిల్లాలోని శక్తి ఆలయాలకు అడబిడ్డ సాంగెం అందించే కార్యక్రమాలు, ప్రధాన పుణ్యక్షేత్రాలకు సారె అందించేందుకు నిర్ణయించారు.అమలు చేస్తున్నారు.కానీ కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతి లేదు.ఈ సమస్యలకు అనుమతించాలని ఉత్తర్వులు జారి చేయాలని కోరారు. కాగా ఆలయంలో ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్ల ఎదురుగా దివిటీలు పెట్టే వారు గోడుగులుమోసే వారు 18మంది, పరిచారకులు 8 మందికి అనుమతించాలని కోరుతూ నివేదికలు రూపొందించారు. ఈ నివేదికలతో హైదరాబాదుకు బయలుదేరారు.

## నేటి నుంచి రాష్ట్రంలో భారత్ గౌరవ్ ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** దేశంలో ప్రసిద్ధిగాంచిన చార్‌ధాం పుణ్యక్షేత్రాలను దర్శించాలనుకునే ఔత్సాహిక యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ప్రత్యేకంగా నడుపుతున్న భారత్ గౌరవ్ నెంబర్ 00438 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు నేటి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనుంది. ఈ నెల 14న హజరత్ నిజాముద్దీన్ నుంచి బయల్దేరిన ఈరైలు, నేడు (శుక్రవారం) దువ్వాడ మీదుగా విజయవాడకు ఉదయం 11:40/50 గంటలకు బయల్దేరి, 23వ తేది శనివారం ఉదయం 7:00 గంటల నుంచి 24వ తేది ఆదివారం 10 :00 గంటల వరకు కుడాయ్‌నగర్‌లోను, 25న రేణిగుంటలో ఉదయం 10:20/30, గుంతకల్లుకు సాయంత్రం 4:00/20 లకు బయల్దేరి నైరుతి రైల్వే బళ్లారి మీదుగా నాసిక్, ద్వారకాల మీదుగా ఈ నెల 30న తిరిగి హజరత్ నిజాముద్దీన్‌కు చేరుకుంటుంది.

## అసెంబ్లీ వేదికగా టిడిపి చేసిన తప్పులు అంగీకరించాలి : మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,సెప్టెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా టీడీపీ నేతలు తమ తప్పులను,చేసిన అవినీతి అక్రమాలను అంగీకరించాలని ఏపీ జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ 45 ఏళ్ల జీవితంలో అనేక పాపాలు,ఘోరాలు చేసారని ఆరోపించారు.టీడీపీ ఒక అంశాన్ని అంగీకరించాలని తన విజ్ఞప్తి అన్నారు.చంద్రబాబు కాంగ్రెసప్ నేతగా ఉండి ఎన్టీఆర్‌పై పోటీ చేస్తానని చెప్పాడన్నారు,చివరికి ఆ పార్టీకి వెన్నుపోటు పొడిచారన్నారు.

టీడీపీలో చేరిన తరువాత పిల్లను ఇచ్చిన మామకు కుడా వెన్నుపోటు పొడిచారన్నారే.ఎన్టీఆర్ మరణానికి కారణం అయ్యారన్నారు.డబ్బు మదంతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసారన్నారు.ఒక ఎమ్మెల్సీ ని కొనుగోలు చేసూ ్త రెడ్‌హ్యాండెడ్‌గా దొరికి పోయారంటూ ఏద్దేవా చేసారు.1000గొడ్లను తిన్న రాబందు ఒక గాలి వానకు చచ్చిన సామెత ఇప్పుడు గుర్తుకు వస్తుందన్నారు. కుంభకోణమూ జరుగలేదు,.రాజకీయ కక్షసాధింపు చర్య అంటున్నారు.ఈ విషయంలో రాజకీయ కక్షసాదింపు చర య లదని, తాను ప్రజలకు. టీడీపీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నా నన్నారు.ఇవ్వటి వరకు అవినీతి చేసినా దొరక కుండా తప్పించు కునా ్నరన్నారు. ఇప్పుడు పూర్తి ఆధారాలతో దొరికి పోయారన్నారు. అసెంబ్లీ వేదిక చేసింది తప్పు అని టీడీపీ అంగీకరించాలన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం అంబటి మీడియాతో మాట్లాడుతూ సభలో చంద్రబాబు అవినీతిని ప్రజలకు తెలియనివ్వకుండా వాయిదా తీర్మానం పేరుతో టీడీపీ సభ్యులు గందరగోళం సృష్టించారన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ వ్యవహారంపై రేపు శాసనసభలో చర్చ జరుగుతుందన్నారు.

## కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌పై సిబిఐ కేసు నమోదు

### నకిలీ సర్టిఫికెట్లతో విద్యార్థులకు ప్రవేశం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి** నకిలీ సర్టిఫికేట్లుతో విద్యారు ్ధలకు ప్రవేశం కల్పించడంతో విశాఖ నగరంలోని వాల్తేరు కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌పై సిబిఐ కేసు నమోదు చేసింది. ఈ మేరకు గురువారం సిబిఐ అధికార్లు కేసు వివరాలను వెల్లడించారు. వాల్తేరులోని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీనివాసరాజా గత రెండేళ్లలో పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు నుంచి డబ్బులు తీసుకుని వివిధ కేంద్ర విద్యా సంస్థల పేరుతో ఉన్న నకిలీ సర్టిఫికేట్లు తో 193 మంది విద్యార్థులకు పాఠశాలలో అక్రమంగా ప్రవేశం కల్పించారని సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పేరొ ్కంది. 2021-22 విద్యా సంవత్సరంలో 124 మంది , 2022-23 విద్యాసంవత్సరంలో 69 మంది విద్యార్థులను తప్పుడు సర్టిఫికేట్లుతో ప్రవేశం కల్పించారని సిబీఐ అధికార్లు తెలియజేశారు.ఈ ఏడాది3,4 తేదీల్లో సీబీఐ విశాఖపట్నం డివిజన్ యంత్రాంగం వాల్తేరు కేవీలో ప్రవేశాలపై వివరాలను సేకరించింది. అనంతరం తనిఖీలు చేశారు. అర ్హతలేని విద్యార్థులకు తప్పుడు సర్టిఫికేట్లుతో ప్రవేశం కల్పించారని గుర్తించారు.

ఆయన బ్యాంకు ఖాతాలకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి యుపీఐ ద్వారా నగదు బదిలీ జరిగినట్లు విచారణలో తేలింది. దీంతో విచారణ ప్రారంభించిన సీబీఐ కేసు నమోదు చేసింది. కేంద్రీయ విద్యాలయ కమిషనర్ నుంచి అనుమతి వచ్చిన తర్వాత శ్రీనివాసరాజాపై చర్యలు తీసుకుంటామని సీబీఐ వెల్లడించింది.

## శివయ్య సేవలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం ఉదయం నుంచి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వం వివిధ పూజలు జరిపించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకకు చెందిన రాజకీయ నాయకులు విశేషంగా పాల్గొంటున్నారు.గతంలో కర్నాటకకు చెందిన దేవేగౌడ్ ప్రధాని హోదాలో తన జన్మదిన వేడుకలను కకూడా ఇక్కడ జరుపుకున్నారు. ఆయన తనయుడు కుమారస్వామి ముఖ్యమంత్రిగా శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకొని పూజలు జరిపించుకున్నారు. నేడు ఉపముఖ్యమంత్రిగా ఉన్న శివకుమార్ ఎన్నికలకు ముందు ఇక్కడ పూజలు జరిపించుకున్నారు. ఇక తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత జయలలిత ఎన్నికలకు ముందు శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొని పూజలు జరిపించుకొని ముఖ్యమంత్రి అయ్యారు. ఇలా శ్రీకాళహస్తీశ్వరాలయంలో తమిళనాడు,కర్నాటక రాజకీయ నాయకులు ఎన్నికలకుముందు ఇక్కడ పూజలు జరిపించుకుంటున్నారు. తరువాత అధికారాన్ని చేజిక్కించు కుంటున్నారు. కాగా నేటి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ,తెలుగుదేశం నాయకుడు నారాచంద్రబాబునాయుడు ప్రతిపక్ష నేతలుగా 2014లో శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొని పూజలు జరిపించుకొని ఎన్నికల్లో పాల్గొని పదవులను అలంకరించారు.ఇలా శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి ప్రాముఖ్యత ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత పూజల్లో రాహుకేతుదోష నివారణ పూజలకు నాయకులు ప్రాధాన్యత ఇస్తున్నారు. అంతేకాక శివయ్యకు ప్రీతిపాత్రమైన రుద్రాభిషేకాలను జరిపించుకుంటున్నారు. అంతేకాక తమిళనాడుకు చెందిన ప్రజలు, ప్రజాప్రతినిధులు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. శని,ఆది,సోమవారాల్లో తమిళనాడులోని మారుమూల ప్రాంతాలకు చెందిన వారు కూడా స్వామి అమ్మవార్ల సేవల్లో పాల్గొని కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో గురువారం వేకువ జాము నుంచి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వం కుటుంబసమేతంగా ఇక్కడి ఆలయంలో పూజలునిర్వహించారు.వేకువ జాము సప్తగోకులం వద్ద గోపూజలతో ఆయన పూజలు ప్రారంభించారు. తరువాత భక్తి శ్రద్దలతో కాలసర్పదోష నివారణ పూజలు' జరిపించుకున్నారు.ఆయనకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు శివప్రసాద్ శర్మ పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. తరువాత ఆయన ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రుద్రాభిషేకం జరుపుకున్నారు. వారికి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేసారు.పూజల తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆయనకు స్వామి అమ్మవార్ల శేష వస్రాలను ఛైర్మెన్ అందించారు. ఆయనతో పాటు ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ శ్యాం ఉన్నారు.



రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వం



## అనంతలో భారీ ర్యాలీ


### ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో ర్యాలీ - కదం తొక్కిన టిడిపి, జనసేన సిపిఐ కార్యకర్తలు - కదిలి వచ్చిన వందలాది మంది అభిమానులు

**అనంతపురం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అనంతపురం నగరంలోని ప్రధానవీధుల్లో వందలాది మందితో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. టిడిపి అనంతపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నేతృత్వంలో టీడీపీ, జనసేన, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. సప్తగిరి సర్కిల్‌లో ప్రారంభమైన శాంతి ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించారు. కొందరు నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి శాంతి ర్యాలీలో పాల్గొనకుండా చేశారని, నిరసన ప్రదక్షిణ ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకున్నారని ఆందోళన కారులు ఆక్రోశం వెల్లగక్కారు. సైకో జగన్ పోవాలి గద్దె దిగాలి, చంద్రబాబు అరెస్టు నుంచి విడుదల కావాలి, ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని తదితర డిమాండ్లతో ఆందోళన కారులు నినాదాలు చేశారు. చేతుల్లో ప్లకార్డులు ఆందోళన కారులు ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ శాంతి ర్యాలీ కార్యక్రమంలో టిడిపి నాయకులు సరిపూటి సూర్యనారాయణ, బాంబెడయింగ్ నాగన్న, తలారి ఆదినారాయణ, సరిపూటి రమణ, శివబాల, విజయశ్రీరెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. సిపిఐ నేతలు జగదీష్, జాఫర్, మల్లికార్జున, జనేన నేతలు టిసి వరుణ్, రవికుమార్, పగిడ్యాల శ్రీలత తదితరులు పాల్గొన్నారు. టీడీపీతోపాటు జనసేన మహిళా కార్యకర్తలు కూడా ఈ ర్యాలీలో ఎక్కువగా పాల్గొనడం విశేషం.తెలుగుదేశం పార్టీ తరుపున అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వివిధ డివిజన్లకు చెందిన టిడిపి నాయకులు ఈ ర్యాలీలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.

ఈ సందర్భంగా టిడిపి అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. తమ నేత చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ నిధుల విషయంలో వైసీపీ ప్రభుత్వం కావాలనే తమ నేత చంద్రబాబునాయుడుపై నిందలు వేస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కక్షసాధింపు చర్యలతో తమ నేతను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో చంద్రబాబునాయుడు రోల్‌మోడల్‌గా పేరు తెచ్చుకున్నాడని ఆయన పేర్కొన్నారు.

తమ నేత చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.



## ఎరువుల దుకాణంపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్పి కె.కుమార్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సంయుక్తంగాఈ కాకినాడ జిల్లాలోని కిర్లంపూడి మండలంలోని రెండు ఎరువుల దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. కిర్లంపూడి మండలంలోని సోమవారం గ్రామంలో దుర్గా నాగలక్ష్మి ఏజెన్సీస్ ఎరువుల దుకాణంను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారుల బృందం షాపు నందు యూరియా ఎరువులకు సంబంధించి 81 బస్తాలు వ్యత్యాసం ఉండటం చేత మండల వ్యవసాయ అధికారి 6- ఏ క్రింద కేసు నమోదు చేసి సుమారు రూ.21,586.50 లు విలువ గల 3.645 మెట్రిక్ టన్నుల యూరియా (81బస్తాలు) సీజ్ చేశారు. అదే గ్రామంలో విజయ దుర్గా ఫెర్టిలైజర్స్ జనరల్ స్టోర్స్

ఎరువుల దుకాణంను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారుల బృందం షాపు యొక్క లైసెన్సు నందు ఫారం-0 నమోదు కాకుండా అనుమతి లేని 20 బస్తాల అమ్మోనియం సల్ఫేట్‌ను కొనుగోలు చేసి నిల్వ ఉంచుట చేత 6-ఏ కేసు నమోదు చేసి సుమారు రూ. 22వేలు విలువ గల వెయ్యి మెట్రిక్ టన్నుల అమ్మోనియం సల్ఫేట్ (20 బస్తాలు)ను సీజ్ చేశారు.

# రాజకీయ నేత హామీలు ఇచ్చాడంటే అమలు చేయాలి



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

## డబ్బు లేక సిఎం హామీలను అమలు చేయడంలేదు
## మాజీ ఆర్థికమంత్రిగా చెబుతున్నా.. అమలుకాని హామీలు ఇవ్వొద్దు
## పన్నుల రూపంలో వచ్చే ఆదాయం ఎంత? ఎఫ్ఆర్‌బిఎం ద్వారా వచ్చేది ఎంత? : బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ఏ రాజకీయ నాయకుడైనా హామీలు ఇచ్చా డంటే అమలు చేయాలని, కానీ సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలన్ని నీటి మూటల య్యాయని బిజెపి ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికలముందు పేదలకు 10 లక్షల డబుల్ బెడ్ ఇళ్లు ఇస్తామన్నారు. దాని జాడలేదని, నిరుద్యోగభృతి ఇప్పటి వరకు జాడలేదన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమా వేశంలో డా.ప్రకాష్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి తుల ఉమ, అశ్వద్ధామరెడ్డి, సుభాషిణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ తెలంగాణ మీద దృష్టిసారించిందని, బిజెపి, నరేంద్రమోడి మాట ఇస్తే తప్పరని అన్నారు. మహిళా బిల్లు తెచ్చినందుకు ప్రధానికి నరేంద్రమోడికి దన్యవాదాలు తెలిపారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా? మనసు ఉంటే మార్గం ఉంటుందని అని చెప్పిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. కానీ నిరుద్యోగ భృతి, లక్ష రూపాయల రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇళ్ల 57 ఏళ్లకు పెన్షన్ ఇస్తా అని సంక్షేమంలో నెంబర్ వన్ అన్న కెసిఆర్ ఎందుకు అమలు చేయలేదు, మనసులేకనా? డబ్బులు లేకనా అంటూ ప్రశ్నించారు. మొదటి ఆర్థిక మంత్రిగా నేను అప్పుడే చెప్పినా హామీలు ఇవ్వడం కాదు, అమలు చేయడం ముఖ్యం అని అంటే అవహేళన చేశారు. మరి ఎందుకు మీరు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని అడుతున్నా అన్నారు. పేద ప్రజల మీద ఉన్న గౌరవం ఇదేనా అని అడుగున్నా, ఓట్లప్పుడు ఉండే ప్రకటన చేతుల్లో ఎందుకు లేవు అని అడగాలన్నారు. 57 ఏళ్ల పెన్షన్ కాదు, భర్తలు చనిపోయిన వారికి కూడా నాలుగు ఏళ్లగా దిక్కులేదన్నారు. డబ్బులు లేక కెసిఆర్ హామీలు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిందన్నారు.
నేను పేదల, అణగారిన వారి పక్షపాతిగా, ఆకలి దుఃఖాన్ని అర్ధం చేసుకున్న వాదిగా సంతోషం వ్యక్తం చేస్తున్నా అన్నారు. కానీ పాత ఆర్థిక మంత్రిగా అమలు కానీ హామీలు ఇవ్వోద్దని చెప్తున్నా, ప్రతి మహిళకు రూ.2500 ఇస్తా అన్నారు. కోటిన్నర మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వగలరా అంటూ ప్రశ్నించారు.
రూ.4000 పెన్షన్ ఇస్తా అన్నారు. ఇప్పుడే రెండు నెలలు పెండింగ్‌లో ఉంటుంది, ఎలా ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు. టిఆర్ఎస్ మంత్రిగా ఉండి లక్ష రుణమాఫీ సాధ్యం కాని అని చెప్పా, రెండున్నర లక్షలు ఎలా చేస్తారన్నారు. పన్నుల రూపంలో వచ్చే ఆదాయం ఎంత? ఎఫ్ఆర్‌బిఎం ద్వారా వచ్చేదిది ఎంత? కేంద్రం ఇచ్చేది ఎంత అనే సంపూర్ణ అవగాహన ఉన్నవాడిని అన్నారు. అణగారిని వర్గాలకు ఏ పథకం అమలు చేయాలో డిజైన్ చేస్తాం, కేంద్రం సమన్వయంతో ఎక్కువ నిధులను తెస్తామన్నారు. నామీద తప్పుడు వార్తలు రాస్తున్నారు. బిజెపికి రాజీనామా చేయాలని కోరుతున్నారన్నారు. పార్టీలు మారడం అంటే బట్టలు మార్చినంత ఈజీ కాదు, కెసిఆర్ వెళ్లగొడితే బయటకు వచ్చానే తప్పా నేను బయటకు రాలేదన్నారు. మంత్రి పదవి కంటే జిహెచ్ఎంసి కార్మికులు ముఖ్యం అనుకున్న, మంత్రి పదవి కంటే ఆర్‌సి ముఖ్యం అన్నారు. బిజెపి ఆంధ్రాలో టిడిపి పొత్తుపెట్టుకోవాలని, నేను బిజెపికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాలని, సొంత ఏజెండాతో పేపర్‌లో వార్తలు రాయొద్దన్నారు.

# సిఎం గారూ.. ఇంకెన్నాళ్లీ మోసాలు

### బిజెపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎంపి బండి సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** సిఎం గారూ...ఇంకెన్నాళ్లీ ఈ మోసాలు అంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. ఈమేరకు పలు ప్రశ్నలను సంధించారు. పాలమూరును దత్తత తీసుకుంటానని ప్రకటించి ఆ జిల్లా ప్రజలను మోసం చేశారన్నారు. కరీంనగర్‌ను డల్లాస్, న్యూయార్క్ మాదిరిగా అభివృద్ధి చేస్తానని మోసం చేశారన్నారు. గజ్వేల్‌ను నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తానని హామీలు ఇచ్చి వాళ్లను కూడా మోసం చేశావని అన్నారు. ఇప్పుడు ఓట్లు దండుకునేందుకు కామారెడ్డి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారంటూ మండిపడ్డారు. కామారెడ్డి అభివృద్ధికి నిధులు కేటాయించాలనుకోవడంలో అభ్యంతరం లేదు కానీ, మిగిలిన నియోజకవర్గాల ప్రజలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నేరుగా ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలన్నారు. ఎములాడ రాజన్నకు యేటా రూ.100కోట్లు చొప్పున రూ.400కోట్లు ఇస్తానని చెప్పి దేవుడికే శఠగోపం పెట్టావన్నారు. రాజన్న ఆలయానికి నయాపైసా ఇవ్వకుండా రాజన్నకు భక్తులు సమర్పించిన కానుకల నుంచి కామారెడ్డి

# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం గొప్పగౌరవం

### మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాలలో ఇంటి స్థలం ఇవ్వాలనే ప్రకటన కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ చేయడం ఉద్యమకారులకు ఇస్తున్న గొప్ప గౌరవంగా మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ అన్నారు. గురువారం విలేఖరులతో గాంధీభవన్‌లో మాట్లాడుతూ సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సంక్షేమ రాజ్యం స్థాపనకు వీలవుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించిన సోనియాగాంధీకి అండగా ఉద్యమకారులు వుండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా ఏర్పాటైనా అసలైన ఆకాంక్ష నెరవేరలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు నిలబడాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమాన్ని కెసిఆర్ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలి.



బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొన్న శ్రీనివాసగౌడ్, పొన్నాల లక్ష్మయ్య, మధుసూదనాచారి

# బిసిలను మోసగించిన ఘనత ప్రధానిదే

### సెప్టెంబర్ 19 బిసిలకు పీడదినం: జాజుల శ్రీనివాస్‌గౌడ్

### బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించకుండా ప్రధాని మోదీ బీసీలను మోసం చేసిన రోజు సెప్టెంబర్ 19 బీసీలకు పీడదినమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ ధ్వజమెత్తారు. గురువారం దోమలగూడలోని బీసీ భవన్‌లో బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున మహిళలతో కలసి ఆయన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తాను బీసీ వర్గానికి చెందిన వాడినని చెప్పుకుంటూ బీసీ లను నమ్మించి మోసం చేసిన ఘనత మోదీకే దక్కిందని విమర్శించారు. పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ బీసీ ప్రధాని అని మోడీని చెప్పుకోవటానికి సిగ్గనిపిస్తోందని హేళన చేశారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాట్లాడుతూ మొదటి స్పీకర్‌గా బీసీలకు రాజకీయ రంగంలో 33శాతం రిజర్వేషన్లు కలినపంచాలని అసెంబ్లీలో తీర్మానం కేంద్రానికి పంపితే కేంద్రం పట్టించుకోకపోవటం దుర్మార్గమని ఆరోపించారు.

# హోంగార్డుపై దాడి కేసులో ఎనిమిది మందికి రెండేళ్ల జైలు

**హైదరాబాద్ (చార్మినార్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఓ హోం గార్డుపై దాడి చేసిన కేసులో పాతబస్తీ పార్థివాడకు చెందిన ఎనిమిది మందికి నాంపల్లి చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు 2 సంవత్సరాల 3 నెలలు జైలు శిక్ష విధించింది. హుస్సేనీఆలం పోలీస్ స్టేసన్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ కథనం ప్రకారం.. 2018 సంవత్సరంలో హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్థివాడలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాస్‌పై కె.ధర్మ,కె.టీన, కె.అనికేత్, కె.రాజు, కె.బిబిచాంద్, సిహెచ్ శారద, బాబీ డియోల్, కె.సుశీల్ కుమార్ అలియాస్ టింకులు కలిసి దాడి చేశారు.అప్పటి ఎస్ఐ రాముునాయుడు దర్యాప్తు చేశారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అయిన మహేందర్ గౌడ్,సీతారాముడు ,శ్రవణ్ కుమార్, నవీన్‌లు బలమైన సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో ఎ.పి.పి. ఎం. సుధాకర్ ఫిర్యాదుదారుని తరుపున ప్రతివాదనాలు విన్న నాంపల్లి కోర్టు చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ డి.దుర్గా ప్రసాద్ ఎనిమిది మంది నింది తులకు రెండేళ్ల మూడు నెలలుజైలుశిక్ష విధించారని ఇన్‌స్పెక్టర్ ఎస్.సురేందర్ తెలిపారు.

# పండితులకు పదోన్నతులు కల్పించాలి

### విద్యాశాఖ మంత్రి సబితకు ఎస్ఎల్‌టిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల పదోన్నతుల సమయంలోనే పండితులకు కూడా పదోన్నతులు కల్పించాలని స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎస్ఎల్‌టీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రెం గౌరీశంకర్‌రావు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పదోన్నతుల షెడ్యూల్ సమయంలోనే కోర్టు తీర్పు వెలువడే విధంగా కృషి చేయాలని మంత్రిని కోరినట్టు వారు తెలిపారు. స్పందించిన మంత్రి అదే విషయం పట్ల నిరంతరం అధికారులతో సంప్రదిస్తున్నామని.. ఒకటి, రెండు రోజుల్లో తీర్పు వెలువడుతుందని పండితుల పదోన్నతులు జరుగుతాయని మంత్రి విశ్వాసంగా చెప్పారని అసోసియేషన్ నేతలు తెలిపారు. తాము ఎంతో కాలంగా పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నామని .. ప్రభుత్వం ఎప్పుడో ఉత్తర్వులను ఇచ్చినప్పటికీ వాటిపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో పండితుల పదోన్నతులు వాయిదా పడ్డాయని.. అప్పటి నుంచి వాయిదా పడుతూనే వస్తున్నాయన్నారు. కనీసం ఈ షెడ్యూల్‌లోనైనా పదోన్నతులు కల్పించాలని వారు మంత్రిని కోరినట్టు తెలిపారు.

# ప్రజాభీష్టం ప్రతిఫలించేలా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

### మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రజాభీష్టం ప్రతిఫలించేలా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక రూపొందిస్తామని మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మేనిఫెస్టో కమిటీ సమావేశంలో మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, చిన్నారెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి పాల్గొన్నారు.
అనంతరం గాంధీభవన్‌లో మీడియా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రిని ఇప్పటికే పలు మార్లు టీచర్ పోస్టులు ఖాళీలు భర్తీ చేయాలని విన్నవించామని అయినా ఆయన ఆదిశగా నిర్ణయం తీసుకోలేదని నిందించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇప్పటి వరకు ఉన్న ఖాళీ లను భర్తీ చేయాలని కనీసం 13500 టీచర్ పోస్టులు భర్తీచేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా వుంటుందని అన్నారు.
త్వరలో జిల్లాలను పర్యటించి స్థానిక సమస్యలు కూడా అద్యయనం చేసి ప్రతి గ్రామం మండలం, నియోజకవర్గం జిల్లా ప్రాతిపదికన సమగ్ర మ్యానిఫెస్టోను తయారించగలమని శ్రీధర్‌బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదు వేల టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేయడం మోసం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల ముంగిట నోటిఫికేషన్ వేస్తే ఎపుడు నియామకాలు చేస్తారని ప్రశ్నించారు.
టిఆర్ఎస్ ప్రజలను మోసం చేసింది అని ఆరోపించారు. మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే నమ్మకం మేము హామి ఇచ్చామంటే అమలు చేసి తీరుతామని అన్నారు. ఇపుడు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసే సత్తా కాంగ్రెస్‌కు ఉంది అని ఆయన అన్నారు. మేం హామి ఇస్తే అమలు పరుచుడే అని ధీమా వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజక్టుల విషయంలో అన్యాయం చేశారు. విద్యుత్ విషయంలో రూ.50కోట్లు భారం పెంచారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చలకురాకుండా ఫామ్‌హౌజ్‌లో పడుకొని మీ నేతలతో మాట్లాడిస్తావా కెసిఆర్ ?ఎందుకు ప్రజల ముందుకు రావు ? ముందు మాట మీద నిలబడటం కెసిఆర్ నేర్చుకో అని పొన్నాల హితవు పలికారు.



గురువారం మేనిఫెస్టో కమిటీ సమావేశంలో పాల్గొన్న కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య,చిన్నారెడ్డి తదితరులు

# కలిసే పోటీ చేస్తాం.. వచ్చే నెల 1న మళ్లీ సమావేశం

### సీట్లపై అప్పడే నిర్ణయం ప్రకటిస్తామన్న సిపిఐ, సిపిఎం నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాబోయే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేస్తాయని ఆయా పార్టీల రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. ఏ యే సీట్లలో పోటీ చేయాలనే సీట్లపై ఇరు పార్టీల నేతలు చర్చించామని..ఎవరు ఏ సీటులో అనేది మరోసారి జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సీపీఐ, సీపీఎం నేతల సమావేశం గురువారం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగింది.
ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, జాన్ వెస్లీ పాల్గొనగా.. సీపీఐ నుంచి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేణి శంకర్, హేమంత్ కుమార్ పాల్గొన్నారు. తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మహిళా బిల్లు వెంటనే అమలులోకి వచ్చేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అమలు చేయడమంటే ఎన్నికల్లో లబ్ధి కోసమే మహిళా బిల్లును తెచ్చినట్టుగా ఉందని విమర్శించారు. మహిళలను ఉద్ధరించే ఉద్దేశం మోడీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మహిళా బిల్లులో ఓబీసీ కోటా ఉండాలన్నారు. బీజేపీకి సహకరించేలా సీఎం కేసీఆర్ ఆలోచన విమర్శించారు.
కేసీఆర్ ఇండియా కూటమిలో గానీ, ఎన్‌డీయే కూటమిలో గానీ లేకుండా పరోక్షంగా బీజేపీకి మద్దతునిలుస్తునానరని తమ్మినేని అన్నారు. బీజేపీని వ్యతిరేకించే పార్టీలు ఐక్యంగా ఉండాలన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు అంశం చర్చకు రాలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్‌తో పొత్తును తాము వద్దనుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ సీట్లు ఇస్తుందంటూ ఊహాగానాలు వద్దని.. కలిసి మాట్లాడినప్పుడు చర్చ వస్తుందన్నారు. ఇప్పటి వరకు అయితే రాబోయే ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం కలిసి పోటీ చేయనున్నట్టు స్పష్టం చేశారు. సీట్ల విషయంలో అక్టోబర్ 1న జరిగే సమావేశంలో చర్చించి ఉమ్మడి అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు.

# జిహెచ్‌ఎంలుగా పదోన్నతుల ఆప్షన్లకు నేడు తుదిగడువు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గెజిటెడ్ హెడ్మాష్టర్లుగా పదోన్నతులు పొందడానికి ఆప్షన్లు ఇవ్వడానికి నేడు(శుక్రవారం) తుది గడువు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఆప్షన్లను గురువారం నుంచే స్వీకరిస్తున్నారు. నేడు తుది గడువుగా అధికారులు ప్రకటించారు. మల్టీజోన్-1లో ఉన్న 19 జిల్లాల్లోని జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలతోపాటు.. మల్టీజోన్-2లో ప్రభుత్వ పాఠశాలల్లోని స్కూల్ అసిస్టెంట్లు(ఎస్ఏ)గా ఉన్న వారిలో అర్హులైన వారు పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మల్టీజోన్-2లో 14 జిల్లాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులకు బ్రేక్ పండింది. అక్టోబర్ 10 వరకు స్టే విధిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడమే ఇందుకు కారణం. ఇతర జిల్లాల నుంచి పలువురు తమ జిల్లాకు రావడంతో జిల్లా కేడర్ సంఖ్య మారిపోయిదని.. దాంతో తమకు పదోన్నతులు, బదలీల్లో అన్యాయం జరిగిందని రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎస్‌జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 19వ తేది వరకు స్టే విధించిన హైకోర్టు బుధవారం మరోసారి విచారణ జరిపి ఆ జిల్లాలోని పదోన్నతులపై అక్టోబర్ 10 వరకు స్టే పొడిగించింది. దీంతో మల్టీజోన్-2లో 14 జిల్లాలైన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి, జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లోని స్థానిక సస్థల(మండల, జిల్లాపరిషత్) పాఠశాలల్లోని వారికి బదలీలు, పదోన్నతుల ప్రక్రియను నిలిపివేయాలని నిర్ణయించినట్టు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. అయితే పదోన్నతి పొందేందుకు ఆసక్తి లేని వారు తప్పకుండా నాట్ విల్లింగ్ ఆప్షన్ ఇచ్చుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.

### గురువారం నుంచే ప్రారంభమైన ఆప్షన్ల ప్రక్రియ

# మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్‌కోటా ఇవ్వాల్సిందే..

### ● జంతర్‌మంతర్ ధర్నాలో ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్



జంతర్‌మంతర్ ధర్నాలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, వైసిపి ఎంపి బీద మస్తాన్‌రావు, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** మహిళా బిల్లులో బిసిమహిళలకు సబ్‌కోటా కేటాయించాల్సిందేనని అప్పుడే సామాజిక న్యాయం లభిస్తుందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బిసిమహిళలకు సబ్‌కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, డాక్టర్ ఎన్.నారేష్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ఎంపిలు, ఆర్.కృష్ణయ్య, బీదమస్తాన్‌రావు, బిఆర్ఎస్ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మహిళాబిల్లుపై గొంతుచించుకుంటున్న పార్టీలు బిసిమహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి కేంద్రాన్నిఎందుకు ప్రశ్నించడం లేదని మండిపడ్డారు. అలాగే మహిళా బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతోపాటు విద్యా -ఉద్యోగాలల్లో కూడా 50శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయ రిజర్వేషన్లు పెడితే 180మంది మహిళలు ఎంపిలు అవుతారని కానీ ఉద్యోగాలల్లో రిజర్వేషన్లు పెడితే దేశంలోని 29రాష్ట్రాల్లో 90లక్షలమంది మహిళలకు ఉద్యోగాలు దక్కుతాయన్నారు. బిఆర్ఎస్ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే కేవలం రెండు సిఫార్సులు మాత్రమే అమలు చేశారన్నారు. మిగతా 36సిఫార్సులు ఇంతవరకు అమలు చేయకపోవడం బాధాకరమని వాటిని కేంద్రం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈధర్నాలో దక్షణాధి రాష్ట్రాల అధ్యక్షులు జబ్బల శ్రీనివాస్, జాతీయ బిసిమహిళా అధ్యక్షురాలు పద్మలత, నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, రాజ్‌కుమార్, వేముల రామకృష్ణ, బెల్లం మాధవి, పితాని ప్రసాద్, మునిబాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ మ్యాచ్ వివరాలు వెల్లడిస్తున్న హెచ్‌సిఎ పర్యవేక్షకుడు దుర్గాప్రసాద్, బిసిసిఐ మేనేజర్ గెర్వాడ్ తదితరులు

# వరల్డ్‌కప్‌కు ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ముస్తాబు

### హెచ్‌సిఎ పర్యవేక్షకుడు దుర్గాప్రసాద్

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త :** వచ్చే వన్డే వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌కు ఉప్పల్ స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్టేడియం పర్యవేక్షకుడు ఐపిఎస్ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో వరల్డ్‌కప్ మ్యాచ్ ట్రోఫీని ప్రదర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్టేడియంలో జరిగే మ్యాచ్‌ల కోసం సర్వంగా సుందరంగా ముస్తాబు చేస్తున్నామని, పది వేల కొత్త చైర్లు వేయిస్తున్నామని తెలిపారు. స్టేడియంలో మొత్తం 39వేల కెపాసిటి ఉందని, కొత్తగా రూప్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్రికెట్ అభిమానులకు ఇబ్బంది లేకుండా చల్లని మంచినీటి సదుపాయం కల్పిస్తున్నామని, పారిశుధ్య నిర్వహణకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని తెలిపారు. ఉప్పల్ స్టేడియంతోపాటు జింఖానాలో కూడా ప్రాక్టీస్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. వరల్డ్‌కప్‌ను చూసేందుకు పలువురు క్రీడాభిమానులు పోటీ పడ్డారు. పోటోలు దిగి సంబరపడిపోయారు. ఉప్పల్‌లో ఈనెల 29న జరిగే పాక్, న్యూజిల్యాండ్ వార్మప్ మ్యాచ్‌కు సంబంధించి రాచకొండ పోలీసులు కీలక సూచనలు చేశారు. ఈనెల 28, 29 తేదిలలో గణేష్ నిమజ్జనంతోపాటు, వచ్చేనెల 1న విలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉండడంతో ప్రేక్షకులు లేకుండా కేవలం ఇరు దేశాల ఆటగాళ్లలోనే సన్నాహక మ్యాచ్‌లు నిర్వహించాలని కోరారు. ఈనెల 28 నుంచి 29 సాయంత్రం వరకు పోలీసులు రహదారులపైనే విధులు నిర్వహించాల్సి ఉంటుందని హెచ్‌సిఏ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈనెల 29న జరిగే సన్నాహక మ్యాచ్‌కు సంబంధించి మైదానంలో భద్రతపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, అందుకే కేవలం ఆటగాళ్లతోనే మ్యాచ్ నిర్వహించాలని సూచించారు.

# ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

### ఓటరు రోల్ అబ్జర్వర్ డా.జ్యోతి బుద్ధప్రకాష్

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల నేపథ్యంలో తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని రోల్ అబ్జర్వల్ డా.జ్యోతి బుద్ధ ప్రకాష్ ఈఆర్‌ఓలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన సికిందరాబాద్, కంటోన్మెంట్, అంబర్‌పేట, గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఓటరు జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా డా.జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో తప్పులు లేకుండా తయారు చేయాలని, నిర్దేశించిన ప్రకారంగా తయారు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్టోబరు 4వ తేదిన తుది ఓటరు జాబితా విడుదల నేపథ్యంలో తప్పులు లేకుండా తయారు చేయుటకు అవకాశం ఉందని తెలిపారు.

# నేడు ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్‌కు దరఖాస్తులు

### 23న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 24 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న ఐసెట్-2023 తుది కౌన్సెలింగ్‌కు నేడు(శుక్రవారం) దరఖాస్తులను స్వీకరించనున్నారు. 23న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపడతారు. ఇక వెబ్ ఆప్షన్లను ఈ నెల 22 నుంచి 24 వరకు ఇవ్వనున్నారు. సీట్ల కేటాయింపును ఈ నెల 28న చేపట్టనున్నట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐసెట్ ఫైనలన ఫేజ్ కౌన్సెలింగ్‌లో 9945 ఎంబీఏ, 83 ఎంబీఏ(టూరిజం మేనేజ్‌మెంట్), 729 ఎంసీఏ, 5 ఎంబీఏ(టెక్నాలజీ మేనేజ్‌మెంట్) సీట్లు కలిపి మొత్తం 10,762 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



బాపూజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కృష్ణమోహనరావు, రుద్ర శంకర్, దాసు సురేష్, విమలక్క

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**హైదరాబాద్(సైఫాబాద్), సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ 11వ వర్ధంతి గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల జలదృశ్యంలోని ఆయన విగ్రహం ఎదుట ఘనంగా జరిగింది. బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ వి.కృష్ణమోహన్ రావు, సభ్యుడు కిషోర్‌గౌడ్, గల్ఫ్ తెలంగాణ ప్రవాస భారతీయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రుద్ర శంకర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు విమలక్క, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం బాపూజీ సేవలను గుర్తించి ప్రతి యేడాది జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారపూర్వకంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. విమలక్క, పాశం యాదగిరి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొరుకున్న సామాజిక తెలంగాణ కోసం కృషి చేద్దామన్నారు.

# వాణిజ్యం

## ఇఎంఎస్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబరు 21:** ఇఎంఎస్ లిమిటెడ్ గురువారం మార్కెట్లోకి అడుగుపెట్టింది. దాదాపు 33శాతం ప్రీమియం ధరకు దూకుడు లిస్టింగ్ నమోదైంది. ఇన్వెస్టరులన తొలిరోజు మంచి సంపదను పొందారు. ఎన్ఎస్ఇలో కంపెనీ షేర్లు రూ.282.05 ధరకు లిస్ట్ అయ్యాయి. కంపెనీ ఐపిఒలో షేర్లను రూ.211 రేటుకు కేటాయించింది. 33.7శాతం ప్రీమియంధరకు లిస్టింగ్ కావడంతో ఇన్వెస్టర్లు ఒక్కో షేరుపై రూ.71.05 భారీ లాభాన్ని పొందారు. కంపెనీ నీటి సరఫరా, వ్యర్థ జలాల సేకరణ, శుద్ధి వ్యాపారంలో నిమగ్నమై ఉంది. ఇఎంఎస్ ఐపిఒ సెప్టెంబరు 8-12 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉంది. ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన రావడంతో ఐపిఒ 76.21 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒ రిటైల్ కోటా 30.55 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 149.98 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 84.39 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. ఇఎంఎస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం రూ.321.24 కోట్లుగా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇఎంఎస్ లిమిటెడ్ ఐపిఒలో కనీసం ఒకలాట్, గరిష్టంగా 13 లాట్‌ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో లాట్‌లో కంపెనీ 70 షేర్లను విక్రయించింది. అంటే ఎవరైనా కంపెనీ ఐపిఒలో పాల్గొనాలంటే కనీసం రూ.14,770 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. 33.43శాతం లాభం లెక్కన చూస్తే ఈ పెట్టుబడి రూ.19,708కి చేరింది. దీంతో ఒక్కో లాట్‌పై తొలి ట్రేడింగ్‌లోనే రూ.4,938 లాభాన్ని ఆర్జించారు. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను నిర్వహణ మూలధనం సహా సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు ఇఎంఎస్ లిమిటెడ్ వెల్లడించింది. మురుగు, నీటి శుద్ధి ప్లాంట్‌ల నెట్‌వర్క్‌ను నిర్మించడం సహా ఇతర సంబంధిత ప్రాజెక్టులను ఈ కంపెనీ చేపడుతుంటుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఈ కంపెనీ ప్రాజెక్టులుచేపట్టింది. గత 13యేళ్లలో ఈ కంపెనీ 67 ప్రాజెక్టులను పూర్తిచేసింది. ప్రస్తుతం 18 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటి విలువ రూ.1,775 కోట్లు, మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆస్తుల విలువ రూ.638 కోట్లు, ఆదాయం రూ.543 కోట్లు, పన్నుల తర్వాత లాభం రూ.108 కోట్లుగా నమోదైంది.

## సెన్సెక్స్, నిఫ్టీలకు కెనడా ఎఫెక్ట్

**ముంబై, సెప్టెంబరు 21:** వరుసగా దేశీయ స్టాక్ మార్కెట్లు మూడో సెషన్ అయిన గురువారం కూడా భారీ నష్టాలను చవిచూశాయి. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.68వేల కోట్లు కరిగిపోయింది. మార్కెట్లు ముగిసే సమయంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 571 పాయింట్లు క్షీణించి 66,230 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 159 పాయింట్లు నష్టపోయి 19,742.35 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో అత్యధికంగా నిఫ్టీ బ్యాంకు సూచి 761 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 359 పాయింట్లను కోల్పోయాయి. ప్రస్తుతం రేట్లు పెంచనప్పటికీ, యేడాది చివరి నాటికి పెంపులు ఉంటాయని ఫెడ్ పంపిన సంకేతాలు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అతలాకుతలం చేశాయి. ఆ ప్రభావం దేశీయ మార్కెట్లలోనూ కనిపించింది. ఎన్ఎస్ఇలో అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్, ఎయిర్‌టెల్, బిపిసిఎల్, ఇన్ఫోసిస్, బ్రిటానియా, యుపిఎల్, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఎల్అండ్‌టి, అపోలో హాస్పిటల్స్, హిండాల్కో, టైటాన్ కంపెనీ, టాటా కన్స్యూమర్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఆటో, బ్యాంకింగ్, ఫార్మా రంగాల సూచీలు 1-2శాతం మేర నష్టాలను నమోదు చేశాయి. ఈ క్రమంలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, సిప్లా, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హీరో మోటో కార్ప్, కోటక్ మహీంద్రా, బజాజ్ ఆటో, గ్రాసిమ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్, టాటా మోటార్స్, కోల్ ఇండియా, ఎల్‌టిఐఎం, యాక్సిస్ బ్యాంకు, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎన్‌టిపిసి వంటి కంపెనీల షేర్లు నష్టాలను చవి చూశాయి. కెనడాలో భారత్ వీసా సర్వీసులను నిలిపివేసింది. దీంతో కెనడాలో ఈ సేవలను అందిస్తున్న బిఎల్ఎస్ ఇంటర్నేషనల్ తాత్కాలికంగా తమ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఫలితంగా కంపెనీ షేర్లు గురువారం 2.43 శాతం క్షీణించి రూ.263.40 వద్ద నిలిచింది. ఎల్‌టిఐమైండ్‌ట్రీకి చెందిన అమెరికా అనుబంధ సంస్థ క్యాలాజిక్ టెక్ తమ కార్యకలాపాలను నిలిపివేసింది. దీంతో కంపెనీ షేరు 1.43 శాతం క్షీణించి రూ.5,395 వద్ద నిలిచింది. భవిష్యత్‌లో బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో కెఎస్‌బి లిమిటెడ్ షేరు 13.45 శాతం పెరిగి రూ.3,120 వద్ద నిలిచింది.



## గూగుల్‌పై కోర్టుకెక్కిన మహిళ..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** టెక్ దిగ్గజం గూగుల్‌కు ఈ యేడాది అంతగా బాగున్నట్లు లేదు. ఎన్నో రకాల కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇప్పటి వరకు ప్రభుత్వాలు, ప్రత్యర్థి కంపెనీలు గూగుల్‌పై దావాలు వేశాయి. కాగా ఇప్పుడు ఓ వ్యక్తి మరణానికి ఆ సంస్థే కారణమంటూ మృతుడి కుటుంబం కోర్టు మెట్లెక్కింది. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా నావిగేషన్ సేవల కోసం గూగుల్ మ్యాప్స్ వినియోగిస్తూ ఉంటాం. ఒక్కోసారి గూగుల్ చూపించే దారులు చూసి పిచ్చెక్కుతుంది. అయితే అమెరికాలోని నార్త్ కరోలినాకు చెందిన ఓ వ్యక్తి, గూగుల్ మ్యాప్స్ ఫాలో అవుతూ కారు నడిపాడు. అదికాస్తా కూడిపోయిన వంతెనపైకి తీసుకెళ్లడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆధారంగా మృతుడి కుటుంబం గూగుల్‌పై వేక్ కౌంటీ సుపీరియర్ కోర్టులో దావా వేసింది. సాంకేతిక దిగ్గజం నిర్లక్ష్యం కారణంగానే ఈ మరణం సంభవించిందని వాదిస్తోంది. వంతెన కూడిపోవడం గురించి గూగుల్‌కు సమాచారం అందినా, తన నావిగేషన్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేయడంలో విఫలమైందని ఆరోపించింది. తొమ్మిదేళ్ల క్రితం కుప్పకూలి, మరమ్మతుకు నోచుకోని వంతెనను దాటమని గూగుల్ మ్యాప్స్ సూచించడంపై మృతుడి భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ రూట్‌కు సవరణ చేయాల్సిందిగా 2020లో మరో యూజర్ ఇ-మెయిల్ సైతం పంపించినట్లు దావాలో పేర్కొంది. దానిని స్వీకరించి, సమీక్షిస్తున్నట్లు గూగుల్ రిప్లై కూడా ఇచ్చినట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఈ వ్యాజ్యాన్ని రివ్యూ చేస్తున్నట్లు గూగుల్ ప్రతినిధి తెలిపారు.

## ఇన్ఫోసిస్‌లో కొత్త వింగ్ టెక్ ఆర్మీ..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ఇప్పటి వరకు లేఆఫ్స్ తో ఉద్యోగులను హడలెత్తించిన టెక్ కంపెనీలు, ఇప్పుడు సిబ్బంది స్కిల్ అప్‌గ్రేడేషన్‌పై దృష్టిసారించాయి. దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు గుడ్ న్యూస్ అందించింది. లేటెస్ట్ టెక్నాలజీపై ట్రైనింగ్ ఇచ్చేందుకు రెడీ అయింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజ్యమేలుతోంది. వివిధ కంపెనీలు ఏఐ వైపు అడుగులేస్తున్న తరుణంలో, ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం తీసుకుంది. తన 50వేల మంది సిబ్బందికి ఏఐ సాంకేతికతపై శిక్షణతో పాటు సర్టిఫికేషన్ ఇవ్వనుంది. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్ల అవసరాలకు తగిన విధంగా ఇన్ఫోసిస్ రూపాంతరం చెందుతోంది. సంక్లిష్టమైన ఏఐ యూజ్ కేసెస్ ద్వారా వారి వ్యాపార విలువను పెంచేందుకు ఉత్పాదక ఏఐ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం' అని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని తెలిపారు. ఇందుకోసం ఎన్‌విఐడిఐఎ ఉత్పాదక ఏఐపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్‌విఐడిఐఎకు చెందిన ఏఐ సాంకేతికతతో మా టెక్నాలజీని కలపడం ద్వారా 50వేల మంది ఎండ్ టు ఎండ్ ఇండస్ట్రీ లీడింగ్ ఏఐ ఆర్మీని రూపొందించాలని భావిస్తున్నట్లు ఇన్ఫోసిస్ చైర్మన్ చెప్పారు. ఇది కాస్తా భవిష్యత్తులో ఇన్ఫోసిస్ లాభాలను పెంచడంతో పాటు తమ ఎంటర్‌ప్రైజెస్ వేగమైన అభివృద్ధికి తోడ్పడుతుందని ఎన్‌విఐడిఐఎ వ్యవస్థాపకులు జెన్సన్ హౌవాంగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.




## అమెరికాతో ఇండియా భారీ ఆటోమోటివ్ డీల్..

**వాషింగ్టన్, సెప్టెంబరు 21:** సంప్రదాయ పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం నుంచి ఎలక్ట్రిక్, హైడ్రోజన్ ఆధారిత వెహికల్స్ వైపుభారత్ శరవేగంగా దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా అగ్ర రాజ్యం అమెరికాలో ఓ భారీ ఒప్పందం చేసుకుంది. ఇండియన్ ఆటోమోటివ్ ఇండస్ట్రీలో ఇదో పెద్ద ముందుడగుగా నిపుణులు భావిస్తున్నారు. మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రిక్ బస్సులు, భారతీయ రోడ్లపై త్వరలోనే విరివిగా చక్కర్లు కొట్టనున్నాయి. ఆటోమోటివ్ పరిశ్రమకు ఊతమివ్వడంలో భాగంగా తమతో కలిసి 10వేల ఇ-బస్సులను తయారు చేయనున్నట్లు యుఎస్ ఎంబసీ ఓ ప్రకటనలో తెలిపింది. తద్వారా ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో పాటు కర్బన్ ఉద్గారాలు, పలురకాల కాలుష్యాలకూ చెక్‌పెట్టవచ్చని పేర్కొంది. గత నెలలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ ఎలక్ట్రిక్ బస్సుల గురించి చర్చ జరిగింది. 'పిఎం-ఇబస్' పేరిట పబ్లిక్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో 10వేలఇ-బస్సులను సిటీల్లో తిప్పేందుకు నిర్ణయించారు. ఈ పథకం వ్యయం 57,613 కోట్లు కాగా, అందులో 20వేల కోట్లను కేంద్రం అందించనుంది. 10యేళ్ల పాటు ఈ సర్వీసులకు మద్దతు ఇవ్వడానికి కూడా మోడీ సర్కారు అంగీకరించింది. 3లక్షలు అంతకంటే ఎక్కువజనాభా ఉన్న నగరాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు ఈశాన్య, కొండ ప్రాంత రాష్ట్రాల్లోని రాజధాని నగరాలను ఈ పథకం కవర్ చేస్తుంది. ఇందులో వ్యవస్థీకృత బస్సుసేవలులేని నగరాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇక దీని ద్వారా సుమారు 55వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.



## ఎయిరిండియా సెక్యూరిటీ చీఫ్‌పై వేటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రయాణికుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని తేల్చి చెబుతూ, ఎయిరిండియాకు డిజిసిఎ కఠిన సందేశం పంపింది. ఈ విషయంలో కొన్ని లోపాలను గుర్తించి ఎయిరిండియా భద్రతా విభాగాధిపతిపై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసింది. జులై 25-26 మధ్య ఎయిరిండియాలో తనిఖీలు నిర్వహించినట్లు డిజిసిఎ తెలిపింది. అంతర్గత ఆడిట్, ప్రమాద నివారణ, తగినంత మంది సాంకేతిక నిపుణులు వంటి అంశాల్లో ఎయిరిండియా ఏ మేరకు నిబంధనలు పాటిస్తుందో పరిశీలించినట్లు పేర్కొంది. ప్రమాదాల నివారణ విషయంలో కొన్ని లోపాలను గుర్తించింది. అలాగే సాంకేతిక నిపుణుల సంఖ్య కూడా నిబంధనలకు అనుగుణంగా లేదని వెల్లడించింది. మరోవైపు అంతర్గతంగా కంపెనీ చేపట్టాల్సిన కొన్ని తనిఖీల్లో కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినట్లు గమనించింది. దీనిపై కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపింది. నోటీసులపై ఎయిరిండియాలోని ఆయా విభాగాధిపతులు స్పందించి నట్లు డిజిసిఎ వెల్లడించింది. వాటిని సమీక్షించిన తర్వాత ఎయిరిండియా సేఫ్టీ చీఫ్‌పై నెలరోజుల పాటు సస్పెన్షన్ వేటు వేసినట్లు పేర్కొంది. ప్రయాణికుల భద్రతకు డిజిసిఎ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా గత యేడాది ఈ సందర్భంలో తెలిపారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.



## కియా సెల్టోస్, కారెన్స్ ధరల పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:** ప్రముఖ వాహన తయారీ సంస్థ కియా ఇండియా కొన్ని కార్ల మోడళ్ల ధరలను పెంచనుంది. కొత్త ధరలు అక్టోబరు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సెల్టోస్, కారెన్స్ ధరలను రెండుశాతం మేర పెంచుతున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఎంట్రీ లెవెల్ మోడల్ అయిన సోనెట్ ధరను మాత్రం సవరించలేదు. కియా ఇండియా చివరిసారి ఈ యేడాది ఏప్రిల్‌లో ధరలను పెంచింది. కొత్త కర్బన ఉద్గారాలకు అనుగుణంగా కార్లను అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో అప్పుడు ధరలను సవరించింది. ముడి సరుకుల ధరలు పెరగడంతో పాటు కొత్త సెల్టోస్‌లో అదనపు



ఫీచర్ల కారణంగానే తాజాగా ధరలను పెంచాల్సి వస్తోందని కియా ఇండియా సేల్స్, మార్కెటింగ్ విభాగాధిపతి హర్దీప్ ఎస్ బ్రార్ తెలిపారు.

## భారీగా పెరిగిన కందిపప్పు ధరలు..



**ముంబై, సెప్టెంబరు 21:** పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సామాన్య ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మొన్నటి వరకు టమాట ధరలు పెరిగి చుక్కలు చూపించగా, తాజాగా కందిపప్పు ధరలు అమాంతం ఆకాశానికి పెరిగాయి. కేజీ కందిపప్పు 150 రూపాయలుగా ఉండగా, ఇప్పుడు ఏకంగా రూ.50 పెరిగి 200 రూపాయలకు చేరింది. దీంతో సామాన్య, పేద ప్రజలకు కందిపప్పు అందని ద్రాక్షలా మారిపోయింది. ఇప్పటికే కరెంట్ ఛార్జీలు, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు కందిపప్పు ధర పెరిగి షాక్ ఇచ్చిందనే చెప్పుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పెరుగుదలను ఎలా నియంత్రిస్తాయో వేచిచూడాలి.

## హైదరాబాద్ చేరిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ

**హైదరాబాద్:** ప్రపంచదేశాలను చుట్టివచ్చిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ హైదరాబాద్‌కు చేరుకుంది. కొన్ని రోజులక్రితమే భారత్‌లోకి వచ్చిన ట్రోఫీ ముందుగాచెన్నై వెళ్లింది. అక్కడ ట్రోఫీని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆవిష్కరించారు. అక్కడినుంచి ఈట్రోఫీ హైదరాబాద్ వచ్చింది. ఇక్కడిప్రముఖ కట్టడం చార్మినార్‌ద్ద ట్రోఫీని ప్రదర్శించారు. చార్మినార్‌ముందుట్రోఫీ ఉన్న ఫోటోలు సోషల్‌మీడియాలో మరింత వైరల్ అయ్యాయి. పూర్తి భారత్ వేదికగా ఈ మెగా టోర్నీ జరుగుతోంది.

ఈ టోర్నీపై ఫ్యాన్స్‌కూడా భారీ అంచనాలుపెట్టుకున్నారు. భారత్‌లో జరుగుతున్న ప్రపంచకప్‌లో టీమిండియా చెలరేగాలని, ట్రోఫీముద్దాడాలని ముచ్చటపడుతున్నారు. ఈక్రమంలోనే వరల్డ్‌కప్‌కోసం టీమిండియా కొత్తజెర్సీని కూడా తాజాగా ఆవిష్కరించారు. ఇక ట్రోఫీపరంగా హైదరాబాద్ వచ్చిన ట్రోఫీని వరల్డ్‌కప్ మ్యాచ్‌లుజరిగే వేదికలన్నింటిలోను తిప్పుతున్నారు. మొత్తం పదినగరాల్లో ప్రపంచకప్ మ్యాచ్‌లు జరుగుతున్న సంగతి తెలిసిందే. వచ్చేనెల ఐదునుంచి ప్రపంచకప్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. తొలిమ్యాచ్‌లో గత కప్ ఫైనలిస్టులు న్యూజిలాండ్, ఇంగ్లండ్‌జట్లు తలపడతాయి. ఆస్ట్రేలియాతో చెన్నై వేదికగాజరిగే మ్యాచ్‌తోభారత్‌జట్టు తమ ప్రపంచకప్ జర్నీ ప్రారంభిస్తుంది. 14వతేదీ పాకిస్థాన్‌తో భారత్ తలపడుతుంది.






## మూడు వన్డేల సిరీస్‌కు ఈ ఇద్దరు ఆసీస్ బ్యాటర్లు దూరం

**మొహాలి:** మూడు వన్డేల సిరీస్‌లోభాగంగా భారత్‌తో జరగనున్న తొలి వన్డేకు ముందు ఆస్ట్రేలియాకు బిగ్‌షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్,మిచెల్‌స్టార్క్ తొలివన్డేకు దూరం అయ్యారు. ఈ విషయాన్ని జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ స్వయంగా వెల్లడించాడు. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో ఇద్దరూ తొలివన్డేకు రావడంలేదని కమిన్స్ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌కుముందు మూడు వన్డేల సిరీస్ రెండుజట్లకు సన్నాహకంగా ఉపకరిస్తోంది. ఈసిరీస్‌లోభాగంగా తొలిమ్యాచ్ మొహాలి వేదికగా శుక్రవారం జరుగుతుంది. ఈ ఏడాదిజులైలో ఇంగ్లండ్‌తోజరిగిన యాషెస్ సిరీస్ సందర్భంగా మిచెల్ స్టార్క్ భుజానికి గాయం అయింది. 23 వికెట్లతో ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ అవార్డు అందుకున్న ఆతను భుజగాయంతో జట్టుకు దూరం అయ్యాడు. దక్షిణాఫ్రికా పర్యటనకు కూడా దూరంగానే ఉన్నాడు. ప్రపంచకప్ నేపథ్యంలో భారత్‌తో సిరీస్‌కు ఆతడిని ఎంపికచేయగా తొలి మ్యాచ్ ఆడటంలేదని ప్యాట్‌కమిన్స్ స్పష్టంచేసాడు. తొలతి వన్డేనేపథ్యంలో మాట్లాడిన కమిన్స్ ముందస్తు చర్యల్లోభాగంగానే స్టార్క్, మ్యాక్స్‌వెల్‌లను ఆడించడంలేదన్నాడు. తర్వాత మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడించాలనుకుంటున్నట్లు చెప్పాడు. మ్యాచ్‌వెల్‌ది కూడా ఇదేపరిస్థితి అన్నాడు. ఇక స్టార్క్ నెట్‌లో కూడా బౌలింగ్‌చేస్తున్నాడని తెలిపాడు. భారత్ వేదికగాజరిగిన వన్డేసిరీస్‌లో స్టార్క్ అత్యంత ఎక్కువ వికెట్లుతీసిన కీపర్‌గా నిలిచాడు.

## డచ్‌జట్టు నెట్‌బౌలర్‌గా స్విగ్గీ డెలివరీబాయ్




**బెంగళూరు:** క్రికెటర్‌గా సత్తా చాటుకోవాలన్న కల సాకారంచేసుకునేందుకు స్విగ్గీడలో ఫుడ్ డెలివరీ ఏజెంట్‌గా పనిచేస్తున్న యువకుడి కల సాకారమైంది. 29 ఏళ్ల లోకేష్‌కుమార్ భారత గడ్డపై వరల్డ్‌కప్ ఆడనున్న నెదర్లాండ్స్ జట్టుకునెట్‌బౌలర్‌గా ఎంపికయ్యాడు. బెంగళూరు శివార్లలోని ఆలూరులో ప్రపంచకప్‌కోసం సన్నద్ధం అవుతున్న డచ్ జట్టుకు లోకేశ్ తనవంతు సాయం చేస్తున్నాడు. ప్రపంచకప్‌కోసం ప్రాక్టీస్ చేసేందుకు తమకు నెట్‌బౌలర్లు కావాలని డచ్‌జట్టుప్రకటన ఇచ్చింద.ఇ గంటకు 120 కిలోమీటర్లకుపైగా వేగంతో బంతులేసే పేసర్లు, మిస్టరీ స్పిన్నర్లు కావాలని నెదర్లాండ్స్ బోర్డు ఇచ్చినన రపకటనకుమంచి స్పందన వచ్చింది. భారత్‌నుంచి పదివేలమంది తమ బౌలింగ్ వీడియోలను డచ్‌టీమ్‌కోరినట్లుగా దరఖాస్తులతోపాటు పంపించారు. నెదర్లాండ్స్ మేనేజ్‌మెంట్ వాటన్నింటినీపరిశీలించి నలుగురిని నెట్‌బౌలర్లుగా ఎంపికచేసింది.చ వారిలో హేమంత్‌కుమార్, రాజమణిప్రసాద్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్లు కాగా హర్షశర్మ లెఫ్ట్ ఆర్మ్‌ఆర్థోడాక్స్ బౌలర్. చెన్నైకి చెందిన లోకేష్ కుమార్ మిస్టరీ స్పిన్నర్. ఎనిమిదేళ్లక్రితం పేసర్‌గా కెరీర్‌ప్రారంభించిన లోకేష్ అనంతరం మిస్టరీ స్పిన్నర్‌గా మారాడు. ఐపిఎల్‌లో ఆడాలనే పట్టుదలతో తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ తరపున నాలుగేళ్లుగా ఐదో డివిజన్‌కు ఆడుతున్నాడు. ఫోర్త్ డివిజన్‌లో ఆడేందుకు ఇటీవలే రిజిస్టరుచేసుకున్నాడు. నెదర్లాండ్స్ బోర్డు తనను నెట్‌బౌలర్‌గా ఎంపికచేయడంపై లోకేష్ సంతోషం వ్యక్తంచేసాడు. తన ప్రతిభకు గుర్తింపు లభించిందని, డచ్‌జట్టులోచేరిన తనను నెదర్లాండ్స్ సభ్యులు సాదరంగా ఆహ్వానించారన్నాడు. నెట్స్‌లో బౌలింగ్ సెషన్ ప్రారంభానికి ముందు ఇండక్షన్ సెషన్ జరిగిందన్నాఆడు. ఇది నీజట్టు స్వేచ్ఛగా ఉండమని డచ్‌క్రికెటర్లు తనకు సూచించారన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14